

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 24, మార్చి 2026 | 16 పేజీలు

## పర్యాటక ప్రాంతాల ప్రాచుర్యానికి యూకే ట్రావెల్ రైటర్ రామప్ప సందర్శన



2లో

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : తెలంగాణ పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో యూకేకు చెందిన అంతర్జాతీయ ట్రావెల్ రైటర్ రాబర్ట్ పార్కర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ ఆహ్వానించింది. తెలంగాణలోని పర్యాటక, సాంస్కృతిక విశేషాలు, స్థానిక వంటకాల ప్రాముఖ్యతపై అంతర్జాతీయ మ్యాగజిన్లలో వ్యాసాలు రాయడానికి ఆయన రాష్ట్రానికి విచ్చేశారు.







అభిమానులపై అక్రమ కేసులు అవుతున్నా ఏం చూస్తున్నట్లు...

# కొండా ఎవరికి అండా

వర్గం వీడి పోతున్నా చూస్తూ ఎందుకు మౌనం వీడడం లేదు..

సీనియర్లు దూరం అవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు..

కంటికి రెప్పలా కాపాడుకుంటామనడం ఉత్త మాటలేనా..

తూర్పు నియోజకవర్గంను వదిలేస్తున్న ప్రచారం నిజమేనా..

2లో

అనుచరులపై దాడులు జరుగుతున్నా ఏం చేస్తున్నట్లు..

వరంగల్ బ్యూరో ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయ ధర్మాధాయ అటవీ శాఖ మంత్రి శ్రీమతి మంత్రి కొండా సురేఖ మురలీధర్ రావు దంపతుల తీరు సొంత నియోజక వర్గంలోనే భయానక వాతావరణం సృష్టిస్తోంది. తమ గెలుపుకోసం కష్టాల పాలైన అభిమానులను కార్యకర్తలను నాయకు లను అణచివేత ధోరణి అవలంబి స్తోంది. స్వపక్షం విపక్షం తేడా లేకుండా అహంకారంతో చిత్ర హింసలకు గురి చేస్తోంది. చెప్పినట్టు వినకపోయినా ఎదురు మాట్లాడినా అక్రమ కేసులు పెట్టించి అధికార దుర్వినియోగన్ని ప్రదర్శిస్తోంది. పార్టీలో ఏ హోదాలేని అనామకునికి అధికారమిచ్చి కక్ష సాధింపులకు గురిచేస్తోంది. సీనియర్ల ను అభిమానులను పక్కనపెట్టి భజన పరులకు పెద్ద పీఠం వేస్తోంది. స్వంత పార్టీ కార్పొరేటర్లకే సమయం ఇవ్వకుం డా తీరికలేని వాతావారణాన్ని సృష్టిస్తోంది.

# నకిలీ పత్రాల మాయాజాలం

2లో



ములుగులో వెలుగు చూసిన భారీ కుంభకోణం...

అధికారుల అండతోనే అక్రమాలని ఆరోపణలు

ఒకే ఆస్తికి మూడు పేర్లపై అక్రమంగా రికార్డుల తారుమారు

రూ.15 లక్షల లోన్ మంజూరులో భారీ అనుమానాలు

నకిలీ ధృవీకరణ బట్టబయలు అయినా అధికారుల చర్యలు శూన్యం..?

ఆర్‌టీఐకి రికార్డుల్లేవు అని అధికారుల నిర్లక్ష్యపు సమాధానం

మరి సమాచారం అందించవలసిన బాధ్యత ఎవరిదని ప్రజల ప్రశ్న...?

అక్రమాలపై విచారణ జరపాలని తోటకూరి శ్రీకాంత్ డిమాండ్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త తప్పుడు ధ్రుపత్రాలు సృష్టించి ఒకే ఆస్తిని ముగ్గురు వ్యక్తులపై రిజిస్ట్రేషన్ చేసి 15 లక్షల రూపాయల బ్యాంకు లోన్ పొందిన వైనం ములుగు జిల్లా కేంద్రంలో సంచలనం రేపుతుంది. ఆర్‌టీఐ కార్యకర్త తోటకూరి శ్రీకాంత్ సోమవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ ఘటనపై సంచలన విషయాలు వెలుగు చూపి అధికారులు తీరుపై ఘాటైన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో జిల్లాలో నకిలీ పత్రాల వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది.

# కొండా ఎవరికి అండా

అనుచరులపై దాడులు జరుగుతున్నా ఏం చేస్తున్నట్లు..

అభిమానులపై అక్రమ కేసులు అవుతున్నా ఏం చూస్తున్నట్లు.

వర్గం వీడి పోతున్నా చూస్తూ ఎందుకు మోనం వీడడం లేదు..

సీనియర్లు దూరం అవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు..

కంటికి రెప్పలా కాపాడు కుంటామనడం ఉత్త మాటలేనా..

తూర్పు నియోజకవర్గంను వదిలేస్తున్న ప్రచారం నిజమేనా..

**వరంగల్ బ్యూరో మార్చి 23 ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ ధర్మాధాయ అటవీ శాఖ మంత్రి శ్రీమతి మంత్రి కొండా సురేఖ మురలీధర్ రావు దంపతుల తీరు సొంత నియోజకవర్గంలోనే భయానక వాతావరణం సృష్టిస్తోంది. తమ గెలుపుకోసం కష్టాల పాలైన అభిమానులను కార్యకర్తలను నాయకులను అణచివేత ధోరణి అవలంబిస్తోంది. స్వపక్షం విపక్షం తేడా లేకుండా అహంకారంతో చిత్ర హింసలకు గురి చేస్తోంది. చెప్పినట్టు వినకపోయినా ఎదురు మాట్లాడినా అక్రమ కేసులు పెట్టించి అధికార దుర్వినియోగన్ని ప్రదర్శిస్తోంది. పార్టీలో ఏ హోదాలేని అనామకునికి అధికారమిచ్చి కక్ష సాధింపులకు గురిచేస్తోంది. సీనియర్లను అభిమానులను పక్కనపెట్టి భజన పరులకు పెద్ద పీఠం వేస్తోంది. స్వంత పార్టీ కార్పొరేటర్లకే సమయం ఇవ్వకుండా తీరికలేని వాతావారణాన్ని సృష్టిస్తోంది. పోలీస్ శాఖను పాలేరుల్లా వాడుకుని పరేషాన్ పయిస్థితులను కల్పిస్తోంది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతులు రెండవ సారి అధికారంలోకి వచ్చాక రాజకీయం కొత్త పుంతలు తొక్కస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఏ నాయకుడు చేయని రాజకీయం



చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతలపై కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టిన సందర్భాలు ఎన్నో చూసాం కానీ సొంత పార్టీ కార్యకర్తలపై అభిమానులపై కేసులు పెట్టిన ఘనత కొండ దంపతులకు దక్కుతుందని పార్టీ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. కంటికి రెప్పలా చూసుకుంటామని వేదికల మీద చెప్పి కన్న పిల్లల లాంటి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని వాపోతున్నారు. పోలీసులను పావుగా వాడుకొని పార్టీ సీనియర్లను అభిమానులను కొట్టించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కనీసం పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తికి అధికారం అప్పచెప్పి చోద్యం చూస్తున్నారని ఆగ్రహంగా ఉన్నారు. గతంలో ఓ డివిజన్ అధ్యక్షుణ్ణి అక్రమంగా కేసు పెట్టించి కొట్టించిన ఘటన మరువక ముందే తాజాగా చిన్నప్పటి నుండి కొండా నా అండ అంటూ భాహిరంగగంగా తిరిగే అభిమానినికి కొట్టించడం నగరంలో చర్చనీయంసంగా మారింది. రీలీ అని నెత్తిలో కొట్టించుకుని తిరిగిన అభిమానిని పోలీసులతో కొట్టించడం పార్టీ శ్రేణుల్లో భయబ్రాంతులకు గురించేసిందని వాపోతున్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా వీలైనంత త్వరలో రాష్ట్ర అధిష్టానం చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని పార్టీ అభిమానులు, సీనియర్లు రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

# నకిలీ పత్రాల మాయాజాలం

ములుగులో వెలుగు చూసిన భారీ కుంభకోణం...

అధికారుల అండతోనే అక్రమాలని ఆరోపణలు

ఒకే ఆస్తికి మూడు పేర్లపై అక్రమంగా రికార్డుల తారుమారు

రూ.15 లక్షల లోన్ మంజూరులో భారీ అనుమానాలు

నకిలీ ధృవీకరణ బట్టబయలు అయినా అధికారుల చర్యలు శూన్యం..?

ఆర్‌టీఐకి రికార్డుల్లేవు అని అధికారుల నిర్లక్ష్యపు సమాధానం

మరి సమాచారం అందించవలసిన బాధ్యత ఎవరిదని ప్రజల ప్రశ్న...?

అక్రమాలపై విచారణ జరపాలని తోటకూరి శ్రీకాంత్ డిమాండ్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త** తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఒకే ఆస్తిని ముగ్గురు వ్యక్తులపై రిజిస్ట్రేషన్ చేసి 15 లక్షల రూపాయల బ్యాంకు లోన్ పొందిన వైనం ములుగు జిల్లా కేంద్రంలో సంచలనం రేపుతుంది. ఆర్‌టీఐ కార్యకర్త తోటకూరి శ్రీకాంత్ సోమవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ ఘటనపై సంచలన విషయాలు వెలుగు చూపి అధికారులు తీరుపై ఘాటైన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో జిల్లాలో నకిలీ పత్రాల వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది.

### మూడు పేర్ల మాయజాలం..

పట్టణంలోని ఒక ఇంటి నెంబర్ కు సంబంధించిన తప్పుడు రికార్డులు సృష్టించి, బ్యాంకు లోన్ పొందడంలో అధికారుల పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే ఆస్తి రికార్డులు ముగ్గురు పేర్లపై తిరగడం వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని శ్రీకాంత్ ఆరోపించారు. యాజమాన్య మార్పులు చట్ట విరుద్ధంగా జరిగి కూడా అధికారులు కనీసం స్పందించకపోవడంతో అధికారుల హస్తం ఈ అక్రమాలలో ఉందనే అనుమానాలకు తావిస్తోందన్నారు.

### నకిలీ పత్రాలతో లోన్ మంజూరు

గిఫ్ట్ డీడ్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసి, అదే పత్రాలతో రూ.15 లక్షల హౌస్ లోన్ పొందడం సాధారణం కాదని, బ్యాంకు నుంచి లోన్ మంజూరులోనూ లోపలి చేతులు పనిచేశాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### మైనర్ పేరుతో పొజెషన్... ఎవరి నిర్లక్ష్యం

2008లో మైనర్‌గా ఉన్న వ్యక్తి పేరుతో ఆస్తి పొజెషన్ చూపించడం ఎలా



సాధ్యమైందని శ్రీకాంత్ ప్రశ్నించారు. అప్పుడు అధికారులు కళ్లుమూసు కున్నారా? లేక ఉద్దేశపూర్వకంగా రికార్డులు మార్చారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

### మృతురాలి పేరుతో మ్యూటేషన్ భారీ ఫోర్జరీ..?

2006లో మరణించిన మహిళ పేరుతో 2008లో మ్యూటేషన్ జరగడం, ఫోర్జరీ సంతకాలతో పత్రాలు తయారు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. నకిలీ ధృవీకరణ బయటపడినా అధికారులు చర్యలు లేవు. కలెక్టర్ ఆదేశాలపై మున్సిపల్ కమిషనర్ విచారణలో ధృవీకరణ పత్రం నకిలీ అని తేలినా, ఇప్పటివరకు ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోకపోవడం అధికారులపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

### రికార్డుల్లేవు అంటూ తప్పించుకునే ప్రయత్నం..?

సమాచార హక్కు చట్టం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న ప్రభుత్వ ఆశయాలకు అధికారులు నిప్పు పెడుతున్నారు. ఆర్‌టీఐ ప్రశ్నలకు రికార్డులు లేవ్వు అని చెప్పడం ద్వారా అసలు నిజాలను అధికారులు దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని శ్రీకాంత్ ఆరోపించారు. ఇది అధికార యంత్రాంగం వైఫల్యమా...? లేక కావాలనే కప్పిపుచ్చడమనే ప్రశ్నలు ప్రజల నుండి వినబడుతున్నాయన్నారు.

### బాధ్యులపై కఠిన చర్యలు అవసరం.

నకిలీ పత్రాలు, రికార్డు మార్పులు, ఆర్థిక మోసంఅన్ని కలిసి పెద్ద ఎత్తున అక్రమాలుగా మారిన ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత అధికారులు సహా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## కొండగట్టు జయంతి ఉత్సవాలకు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కలిసి వివిధ శాఖల అధికారులతో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 3వ తేదీ వరకు కొండగట్టులో నిర్వహించనున్న ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

### తాగునీరు, చలివేంద్రాలకు ప్రాధాన్యత

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తులు ప్రయాణించే మార్గాల వెంట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం 7 వాహన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తూ, నీడ, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో సరిపడ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### దీక్ష భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు

కాలి నడకన వచ్చే దీక్ష భక్తులకు ఉపశమనం కలిగించే ఏర్పాట్లు చేయాలని, మాల ధారణ తీసివేత, కేశ ఖండన, కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

## పర్యాటక ప్రాంతాల ప్రాచుర్యానికి యూకే ట్రావెల్ రైటర్ రామప్ప సందర్శన

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** తెలంగాణ పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో యూకేకు చెందిన అంతర్జాతీయ ట్రావెల్ రైటర్ రాబర్ట్ పార్కర్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ ఆహ్వానించింది. తెలంగాణలోని పర్యాటక, సాంస్కృతిక విశేషాలు, స్థానిక వంటకాల ప్రాముఖ్యతపై అంతర్జాతీయ మ్యాగజిన్లలో వ్యాసాలు రాయడానికి ఆయన రాష్ట్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా సోమవారం ములుగు జిల్లాలోని పాలంపేట గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు పొందిన రుద్రేశ్వర ( రామప్ప ) ఆలయాన్ని సందర్శించారు.పర్యటన సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, కాకతీయుల కళా సంపద, శిల్పకళా వైభవం, ప్రపంచ వారసత్వ గుర్తింపు రామప్ప దేవాలయానికి ఏ విధంగా వచ్చింది, దేవాలయ ప్రాముఖ్యత, ఫ్లోటింగ్ బ్రిక్స్ సాండ్ బాక్స్ టెక్నాలజీ, ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్, తదితర అంశాల గురించి పేరిణి శివతాండవం, పర్యాటక ప్రాముఖ్యతపై రాబర్ట్ పార్కర్‌కు వివరించారు. తెలంగాణను ఎందుకు సందర్శించాలనే అంశంపై పర్యాటక అవకాశాలు, సాంస్కృతిక సంపద, వివిధ రకాల స్థానిక వంటకాల ప్రత్యేకతలను ఆయనకు అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో కళ్యాణ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రతి నిధి, టూరిజం గైడ్ విజయ్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, కేంద్ర పురావస్తు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రాబర్ట్ పార్కర్ తన అనుభవాలను అంతర్జాతీయ వేదికల్లో పంచుకోవడం ద్వారా తెలంగాణ పర్యాటక రంగానికి మరింత గుర్తింపు వచ్చే అవకాశం ఉందని రాబర్ట్ పార్కర్ ఆర్టికల్స్ ద్వారా ఎక్కువ యూరప్ మరియు లండన్ దేశస్థులు తెలంగాణను సందర్శిస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్యాత్ ల్యాబ్‌కు మరో ముందడుగు

సింగరేణిలో వైద్య సేవలకు నూతన దిశ

చకచకా ఏర్పాట్లు – త్వరలో ప్రారంభానికి సిద్ధం

**గోదావరిఖని, ప్రభాత వార్త:** సింగరేణి కార్మికుల ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపర్చే దిశగా కీలక చర్యలు వేగవంతమవుతున్నాయి. గోదావరిఖని– రామగుండం ప్రాంత ప్రజలకు అధునాతన గుండె వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న క్యాత్ ల్యాబ్ ప్రారంభానికి మరో ముందడుగు పడింది. ఒకవైపు ప్రభుత్వం శాసనసభ వేదికగా కీలక ప్రకటనలు చేస్తుండగా, మరోవైపు స్థానిక స్థాయిలో అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేయడం విశేషం. సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కగతం లో స్పష్టం చేశారు. అప్పుడు శాసనసభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, సింగరేణి ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను మార్చి నెలాఖరులోగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 32 మంది వైద్యుల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు, అలాగే 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు వివరించారు. ఇక గోదావరిఖని ప్రాంతానికి ఎంతో కీలకమైన క్యాత్ ల్యాబ్ ఏర్పాటు పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. రామగుండం ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వం–ప్రైవేట్ భాగస్వామ్యం మోడల్‌లో నిర్మిస్తున్న ఈ ల్యాబ్‌ను 75 రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. గుండె సంబంధిత అత్యవసర చికిత్సలు స్థానికంగానే అందేలా ఈ సదుపాయం ఉపయోగపడనుంది. ఇదే క్రమంలో సింగరేణి మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ కుమార్ సోమవారం రామగుండం ఏరియా ఆసుపత్రిని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. క్యాత్ ల్యాబ్ ప్రారంభానికి సంబంధించిన మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వేదికగా రెనే హాస్పిటల్ ప్రతినిధులు, వెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ల్యాబ్ ప్రారంభానికి అవసరమైన సాంకేతిక, పరికరాల ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. డా. కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాల కల్పన ద్వారా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న సింగరేణి కార్మికులు, స్థానిక ప్రజలకు మెరుగైన చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే నిపుణుల సేవలు అందుబాటులోకి రావడం ఈ క్యాత్ ల్యాబ్ ప్రత్యేకతగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు బాలకోటయ్య, అంబికా, రాజేశ్వర్ రావు, రమేష్ తదితరులతో పాటు రెనే హాస్పిటల్ చైర్మన్ డా. బంగారి స్వామి పాల్గొన్నారు. మొత్తం మీద సింగరేణి ప్రాంతంలో వైద్య రంగానికి కొత్త ఊపిరి పోసేలా క్యాత్ ల్యాబ్ ఏర్పాటు జరుగుతోంది.

# అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు

**నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త**

అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని అలాగే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నాన్ని చేస్తున్న బీజేపీ నాయకులను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం దివాలా కోరు ప్రభుత్వానికి నిదర్శనమని బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు పిలుపుమేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బిజెపి నాయకులను అడ్డుకొని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను తొక్కిపట్టేందుకు ముందస్తు అరెస్టు చేయడాన్ని బిజెపి మండల శాఖ తీవ్రంగా ఖండించారు. గత



రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో వంచన దగా నమ్మకద్రోహం లాంటి కార్యక్రమాలు చేసింది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. రైతులను నమ్మించి గొంతు కోశారని మహిళలను అబద్ధాలతో మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాధ్యం కానీ హామీలను ఎన్నికలకు ముందు ప్రజలకు చెప్పి యువత భవిష్యత్తును అగమ్య గోచరంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. రిటైర్డ్ పెన్షనర్ల ఆశలపై నీళ్లు చల్లారని ఆరు గ్యారెంటీలు 13 డిక్లరేషన్లు 420 వాగ్దానాలలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా తెలంగాణ సమాజంలోని ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ నిలువుగా వంచిందని ఆయన గుర్తు చేశారు. వంద రోజుల్లో స్వర్గం చూపిస్తాం అన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు నేడు అవినీతి అరాచకం కమిషన్ల రాజ్యాంగ ప్రజా కంటక పాలనగా కొనసాగిస్తున్న ఈ దివానాకూర ప్రభుత్వంపై పోరాడేందుకు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ సన్నిద్ధమైందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ అవినీతి సర్కారును కనువిప్పు కలిగించేలా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ప్రజల పక్షాన బిజెపి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపిన చందాగా ఉందన్నారు. అరెస్ట్ అయిన వారిలో రంగాపురం సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, రుద్రగూడెం ఉపసర్పంచ్ నాగరాజు, మండల నాయకులు పల్లె పర్వతాలు, మురికి మనోహర్రావు, పెరుమాండ్ల కోటి, తిమ్మాపురం శివ, కొండల రమేష్, రాపర్తి అనిల్, ముల్క రాజేష్, మార్త నరేందర్ తదితరులు ఉన్నారు.

# తాజా బడ్జెట్ మహిళా వ్యతిరేక బడ్జెట్

**నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ మహిళా సంక్షేమానికి తీవ్ర అన్యాయం చేసిందని ఈ బడ్జెట్ పూర్తిగా మహిళా వ్యతిరేక బడ్జెట్ అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్గసుధ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ మహిళల కోసం కేటాయించాల్సిన నిధులు గణనీయంగా తగ్గించబడ్డాయని మహిళా సంక్షేమ పథకాలకు సరిపడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆమె దుయ్యబట్టారు. మహిళల ఉపాధి ఆరోగ్య భద్రత విద్య లాంటి కీలక రంగాలలో స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం ఈ బడ్జెట్ ను చూస్తే తెలుస్తుంది అన్నారు. హామీలు గాలిలో కేటాయింపులు కాగితాల మీదే తప్ప మహిళా సాధికారత మాటల్లో కనిపించినట్లు బడ్జెట్లో కనిపించలేదని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం బడ్జెట్లో మహిళలకు కేటాయించిన బడ్జెట్ కేవలం 8 నుండి 10 మాత్రమేనని ఇది జనాభాలో



మహిళలకు దాదాపు 50 శాతం ఉన్న నేపథ్యంలో చాలా తక్కువ అని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై పునరాలోచించి మహిళలకు గతంలో కంటే బడ్జెట్ మరింత కేటాయించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమున, యామిని, కోమల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలి

**నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త**

స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ రాజ్గుర్ సుఖదేవు లాంటి అమరుల ఆశయాలను సాధించడానికి నేటి యువత ముందుకు రావాలని సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ప్రత్యక్ష సామ్రాజ్యవాదం లేకున్నా పరోక్ష సామ్రాజ్యవాదం ప్రపంచంలో విలయతాండవం చేస్తుందని అందుకు నిదర్శనమే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు వెనిజులా ఇరాక్ లిబియా పాలిస్తీనా ఇరాన్ దేశాలపై దాడులు చేస్తుందని ఆయన గుర్తు




చేశారు. ఆయా దేశాల పాలకులను అత్తిరపరచడానికి కుట్ర చేస్తూ వారి వనరులను కొల్లగొట్టడానికి నేడు సామ్రాజ్యవాదం పడగవిప్పి ప్రపంచ దేశాల ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం జరగడానికి రెండు రోజుల ముందు ఇజ్రాయిల్ వెళ్లిన భారత ప్రధానమంత్రి మోడీ యుద్ధం యొక్క పరిస్థితులు గమనించలేదనడం వాస్తవం కాదా అన్నారు. యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న తరుణంలో గ్యాస్ చమురు నిల్వలను కాపాడుకునేది పోయి కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా గ్యాస్ ధర పెంచి సామాన్య మానవుల నడ్డి విరవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయడానికి నిదర్శనం అన్నారు. అందుకే నేటి యువత మహనీయులైన అమరుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని వారి ఆశయ సాధన కోసం ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నప్పుడే అమరుల ఆశయాలు సాధించడానికి దోహదపడతాయని సఫలీకృతం అవుతాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కడియాల క్రాంతి, నాయకులు మామిండ్ల చిన్నాయు లయ, మణికొండ ప్రసాద్, బత్తిని మల్లయ్య, కనకం సాల్మన్, పొడేటి సాల్మన్, కోడూరు శ్రీనివాస్, కోడూరి సిద్దు, కొండి సదయ్య, పరికి ఆనందం, పల్లె రాజు, భాషబోయిన సమ్మయ్య, మర్రి రవి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని మండల పంచాయతీ అధికారి పి రవి పేర్కొన్నారు. సోమవారం కొండాయలుపల్లి గ్రామంలో సర్పంచ్ ఎరుకల స్వప్న నరేష్ అధ్యక్షతన తడి పొడి చెత్త నిర్వహణపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారుజ ా ఘన వ్యర్థాల వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పంచాయతీ అధికారి రవి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి పొడి చెత్తగా వేరు వేరు చేసి గ్రామపంచాయతీ చిత్త సేకరించే వాహనంలో వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం తమ దయనందిన జీవితంలో అనుసరిస్తూ ముందుకెళ్లాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రకృతి సమతుల్యత కాపాడడం ప్రతి మానవుని కనీస ధర్మం అని ఆయన గుర్తు చేశారు. తడి పొడి చెత్తను వేరుచేసి కంపోస్ట్ ఎరువును తయారు చేసే విధానాన్ని టిఎన్జిసి కోఆర్డినేటర్ సూర్య కిరణ్తో పాటు ఎఫ్పిఎం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఎకో క్లబ్ కోఆర్డినేటర్



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వివరించారు. అనంతరం గ్రామాన్ని సందర్శించడంతోపాటు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతి ఇంటికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రజిత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ స్వేత క్రిష్ణ చైతన్య అన్నారు. బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని పంపిణీ చేసే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పేదలకు అండగా ఉండాలని దేశంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కలను చెన్నారావుపేట మండల కేంద్రంలో దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ దొంతి శ్రీను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేసారు. మండల కేంద్రానికి చెందిన కోరె కార్తీక్ కి రూ.1 లక్ష తాల్లపెళ్ళి నర్సయ్య గౌడ్ రూ.16 వేలు ముదురుకోళ్ల రజిత రూ.23 వేలు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కుండే కుమార స్వామి, మెంతుల రమేష్, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు, మాచర్ల ఎల్లా గౌడ్, ఈసంపెల్లి ఐలయ్య, కొమ్ముల పూలమ్మ, ఎడ్ల రాజీ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తండాల అభివృద్ధి



**చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త**

తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కాంగ్రెస్ మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు భూక్య నర్సు నాయక్లు అన్నారు. చెన్నరావుపేట మండలం బోడా మాణిక్యం తండాలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈ జిఎస్ నిధులు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకే కట్టుబడి పని చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు భూక్య ఉమ, మైబు సింగ్రాథోడ్, హనుమ, జీనుకల కనకమల్లు, ఉప సర్పంచ్ సునీత వీరన్న, నాయకులు గ్రామం ఉపాధ్యక్షులు భూక్య సుమన్నాయక్, చెన్నారావుపేట మండల నాయకులు సిహెచ్ నరసింహనాయక్, వార్డ్ సభ్యులు సిహెచ్ రాజు, బోడ మంగసుమన్, మాజీ వార్డు నెంబర్ సుగుణ మోహన్ నాయక్, కందిగట్ల అనిల్, కన్నం సంజీవ, స తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంపీలను కలిసిన చెన్నారావుపేట సర్పంచ్

**చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ,ఎంపీ బలరాం నాయక్ ని చెన్నారావుపేట మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి సోమవారం కలిశారు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లగా గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలపై చర్చించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే ఎంపీలు సానుకూలంగా స్పందించి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే ఎంపీలను కలిసిన వారిలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, అమీనాబాద్ గ్రామ సర్పంచ్ దారా రంజిత్, ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ తదితరులు ఉన్నారు




# మంత్రి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే అసత్యపు ఆరోపణలు

**-పుట్ట మధు తీరు మార్చుకొని పద్ధతిగా ఉండాలి...**

**-స్వార్ధపూరిత రాజకీయాలతో యువతను తప్పుదోవ పట్టించడం సరికాదు..**

**-రేగులగూడెంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ధ్వజం**

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. సోమవారం కాటారం మండలంలోని రేగులగూడెంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మల్హర్‌రావు మండలం కొండపేట పరిధిలో ఆటల ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర



వెంకటరమణా రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీధర్‌బాబు కుటుంబంపైన అనుచిత వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్ట మధుకు మతిభ్రమించి మంత్రి శ్రీధర్‌బాబు, వారి కుటుంబంపై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. స్వార్థపూరిత రాజకీయాలతో యువతను తప్పుదోవ పట్టిస్తూ సమాజంలో అశాంతి కలిగించే విధంగా రెచ్చగొడుతున్నారని అన్నారు. కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడమే శ్రీధర్ బాబు లక్ష్యమని తెలిపినారు. ల్యాండ్, సాండ్, మైనింగ్, బూడిద తదితర రంగాలలో దోపిడీ చేశారని పుట్ట మధును తీవ్రంగా విమర్శించారు. యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండి శరీర దారుఢ్యాన్ని పెంచుకొని వివిధ పోటీలలో విజయాన్ని సాధించే దిశగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అందుకొరకు మంత్రి శ్రీధర్ బాబు అహర్నిశలు పనిచేస్తున్నారని, వారు చేసినటువంటి మంచి పనులను చూసి ఓర్వలేక ఇలాంటి నీతిమాలిన ఆరోపణలు చేస్తున్నారని, వీటిని ప్రజలు ఎవరు నమ్మరని మరో 30 సంవత్సరాల కాలం పాటు ప్రజలంతా ఈ ప్రాంతమంతా దుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటే ఉంటుందని వారు తెలిపారు. సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్, రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-సురేష్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, ప్రచార కమిటీ ఛైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, కుంభం స్వప్న రెడ్డి, మాజీ సర్పంచ్ నవీన్ రావు, భూపెల్లి రాజు, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మతో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**-ఇది ప్రజాపాలన కాదు నిర్బంధ పాలన అని విమర్శ**

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం కాటారంలో ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు అప్రమత్తమై, ఛలో అసెంబ్లీకి వెళ్లకుండా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను వంచిస్తోందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఈ వైఫల్యాలను ఎండగట్టేందుకు శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ధ్వజమెత్తారు. అరెస్ట్ అయిన వారిలో..పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగే రంజిత్, దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకుడు మొహమ్మద్ రఫి, మండల ప్రధాన కార్యదర్శులు గోగుల రాజేష్, బొంతల రవీందర్, జిల్లాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

-అరెస్టుల అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని చెబుతున్న ప్రభుత్వం, ప్రతిపక్షాల గొంతు నొక్కడం ఏ రకమైన పాలన అని ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తే పోలీసులతో నిర్బంధించడం కాంగ్రెస్ అప్రజాస్వామ్య ధోరణికి నిదర్శనమని ఆరోపించారు. ఎన్ని ఆంక్షలు విధించినా, అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

మహముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త

మహాముత్తారం మండలం పోలారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన కాల్వపల్లి పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆమె దినకర్మ (దశదిన కర్మ) కార్యక్రమం నిర్వహించగా, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు బాధిత కుటుంబానికి బాసటగా నిలుస్తూ 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు. ఏ కష్టం వచ్చినా పార్టీ తరపున అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఏనుగు మౌనిక రాజేందర్, వేల్పుల రాజేశ్వరి సంతోష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గాదె రవీందర్, గ్రామ యూత్ అధ్యక్షుడు పిట్టల బాపుతో పాటు కాంగ్రెస్ నాయకులు బొడ్డు మహేష్, బోడ సదయ్య, కాల్వపల్లి లింగయ్య, బీసుల ఎర్రయ్య, బోధ మదనయ్య, కాల్వపల్లి రజనీకాంత్, వేల్పుల శంకర్, పిట్టల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పెగడపల్లిలో రేపు పోలీస్ మెగా మెడికల్ క్యాంప్

**-5000 మంది మారుమూల ప్రజలకు వైద్య సేవలు**

**-సర్పంచులు మాజీ ఎంపీటీసీ జెడ్పిటిసిలు సహకరించాలి**

మహదేవపూర్/మహముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, పోలీసు వారి ఆధ్వర్యంలో ఈనెల 25న భూపాలపల్లి జిల్లా అడవి ముత్తారం మండలం పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో సుమారు 5000 మంది మారుమూల ప్రజలకు వైద్య సేవలు అందించాలనే తపనతో పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని మహాదేవపూర్ సీఐ ఎన్ వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్, అడవిముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ ప్రకటనలో తెలిపారు. ఈ మెగా మెడికల్ క్యాంపుకు హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం, భూపాలపల్లి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, భూపాలపల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున 30 మంది హాజరవుతారని వారు తెలిపారు. అదేవిధంగా పలిమెల,మహాదేవపూర్ మండలాల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు పారా మెడికల్ సిబ్బంది ఈ పోలీస్ మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలను అందించనున్నారు. పలిమెల, మహాదేవపూర్ రెండు మండలాలకు చెందిన సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, గ్రామస్తులు ఆర్ఎంపీ డాక్టర్లు సహకరించి ఆయా గ్రామాలనుండి, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలను వైద్య శిబిరంకు తరలించి,మెరుగైన వైద్య సేవలు పొందాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, గుండె జబ్బుల నిపుణులు, మూత్రపిండాల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, స్త్రీ వైద్య నిపుణులు, కంటి పరీక్ష నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, చెవి ముక్కు, గొంతు వైద్య నిపుణులు, ఎముకలు కీళ్ల నొప్పుల నిపుణులు,రేడియాలజిస్టులతోపాటు రక్త పరీక్ష, టుడి ఈసిఎచ్ఓ, ఈసిజి మొదలైన పరీక్షలు ఉచితంగా నిర్వహించడానికి టెక్నికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ శిబిరంలో దాదాపు 5 లక్షల మందులను ఉచితంగా రోగులకు పంపిణీ చేయటం జరుగుతుంది తెలిపారు. మెగా మెడికల్ క్యాంపు నిర్వహణకు ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పోలీసు అధికారులకు తమ సంపూర్ణ సహకారాలు అందించి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

పలిమెల, మార్చి 23, ప్రభాతవార్త



పలిమెల మండల పరిధిలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి అనుభవజ్ఞులైన ప్రభుత్వ ప్రత్యేక వైద్య నిపుణులు హాజరై ప్రజలకు సేవలు అందించారు. మహిళల వైద్యులు, ఎముకల వైద్యులు, పిల్లల వైద్యులు, సాధారణ వైద్యులు, కంటి వైద్యులు, పంటి వైద్యులు ఇలా ఆరు రకాల ప్రత్యేక నిపుణులు పాల్గొని గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు చికిత్స అందించారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన మొత్తం 93 మంది రోగులకు ప్రత్యక్ష వైద్య సేవలు అందించగా, అందులో 52 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల ఫలితాలను రోగులకు వివరించి, వారి ఆరోగ్య పరిస్థితిని అర్థమయ్యే విధంగా చెప్పడంతో పాటు అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేసి, వాటిని వాడే విధానం మరియు మోతాదులపై సూచనలు ఇచ్చారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి వద్దకే అందించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని వైద్యులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో డాక్టర్ రఘురాం, డాక్టర్ విజయ్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి సోనాజీ, ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి, ఆరోగ్య సహాయకుడు సత్యనారాయణ, సిబ్బంది స్వప్న, మరియా, ఔషధ విభాగ అధికారి లక్ష్మి, డేటా నిర్వహణ సిబ్బంది సౌమ్య, అనుమతి నర్సులు సుజాత, బ్యూల, పద్మదేవి, లావణ్య, శ్రీలత, స్వరూపరాణి, ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, సారక్క, సుజాత, స్వప్న, శారద, సమ్మక్క, పద్మ, సరస్వతి, నాగలక్ష్మి ్మ, శ్రీలత సేవలు అందించగా, ఇతర సహాయక సిబ్బంది మల్లీశ్వరి, కిషోర్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుర్సం సత్యసాగర్ కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మహదేవపూర్, మార్చి 23, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం పెద్దంపేట మాజీ సర్పంచ్ కుర్సం సత్యసాగర్ తల్లి కుర్సం మల్లక్క ఇటీవల మరణించారు. మంథని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పెద్దంపేట గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆధైర్య పడవద్దు అండగా ఉంటానని కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాస్, కేదారి గీత బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నర్సంపేటలో ప్రైవేటు వైద్యునికి దేహశుద్ధి

**-బాలిక గర్భిణీ అంటూ నిర్ధారణ పరీక్షలు**
**-కుటుంబ సభ్యుల నిలదీత**
**-వైద్యుడిని సమర్ధించిన మరో వైద్యుడు**
**-వరంగల్ రోడ్డులో ఓ స్కానింగ్ సెంటర్ నిర్వాకం**

నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త

పట్టణంలోని ఓ ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లో బాలికను గర్భిణీగా నిర్ధారించి తప్పుడు రిపోర్టు ఇచ్చిన వైద్యుడిపై కుటుంబ సభ్యులు ఆ వైద్యుడికి దేహశుద్ధి చేసిన సంఘటన వెలుగుచూసింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు బాలిక కుటుంబ సభ్యులు వెల్లడించారు. వారి కథనం ప్రకారం గత నెల 19న ఓ బాలిక కడుపు నొప్పితో బాదపడుతుండగా ఆమె తల్లిదండ్రులు పట్టణంలోని డా.ములుగుసతీష్ అనే జనరల్ ఫిజీషియన్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పలు రకాల వైద్య పరీక్షలు చేయగా యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్టు కూడా చేశారు. గర్భిణీగా అనుమానించి నిర్ధారణ కోసం ఆ బాలికను ఆ డాక్టర్ పలు కుషల ప్రశ్నలు వేశారు. దీంతో బాలిక తల్లిదండ్రులు ఒక్కసారిగా నివ్వెరపోయి అలాంటిదేమి లేదని చెప్పారు. ఆ డాక్టర్ సెకండ్ ఓపీనియన్ కోసం మరోసారి నిర్ధారణ చేసుకోవాలని అందుకు అల్ట్రాసౌండ్ స్కాన్ పరీక్షకు ప్రిఫర్ చేశారు. ఆ బాలిక తల్లిదండ్రులు పట్టణంలోని వరంగల్ రోడ్డులోని స్కానింగ్ సెంటర్‌కు తీసుకుపోగా అక్కడ రేడియాలజిస్టు స్కానింగ్ చేశారు. అక్కడ కూడా యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్టు చేసి బాలికను గర్భిణీగా నిర్ధారించి రిపోర్టు ఇచ్చారు. తిరిగి ఈ రిపోర్టును పట్టుకొని జనరల్ పిజీషియన్ పోయి చూపించారు. ఆయన మరోసారి నిర్ధారణ కోసం వరంగల్‌లోని ప్రత్యేక వైద్య నిపుణులను సంప్రదించాలంటూ రిఫర్ చేశారు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే వరంగల్‌లోని ఓ వైద్యుని వద్దకు తీసుకుపోయి టెస్టులు చేయగా బాలిక గర్భిణీ కాదంటూ తెల్చి చెప్పారు. గర్భాషయంలో చిన్నపాటి టిష్యూ ఉందని నిర్ధారించి ఇందుకు ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని చెప్పడంతో తల్లిదండ్రులు వెంటనే బాలికకు ఆపరేషన్ చేయించారు. ప్రస్తుతం ఆ బాలిక ఆరోగ్యం కుదటపడిందని తల్లిదండ్రులు చెప్పారు. తప్పుడు రిపోర్టు ఇచ్చి తమ కూతురును మానసిక క్షభకు గురిచేయడంతో బాలిక తల్లిదండ్రులు నర్సంపేటలోని స్కానింగ్ సెంటర్ రేడియాలజిస్టు వైద్యుడిని నిలదీశారు. దీంతో ఆయన చేసిన తప్పును సమర్ధించుకునే ప్రయత్నం చేశారు. కనీసం పొరపాటు జరిగిందని ఒప్పుకోకుండా వారిపైన ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారు చితకబాదారు. ఓ మాజీ సర్పంచ్ బాలిక తల్లిదండ్రులకు అండగా ఉండి వైద్యున్ని నిలదీశారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో ఇరు వర్గాలు పోలిస్టేషన్‌కు వెళ్లి ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో ప్రైవేటు వైద్యులు చేస్తున్న నిర్వాకం పలువురిని ఆందోళనకు గురిచేస్తుంది. రోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్న వైద్యులపై జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తప్పు చేసిన వైద్యున్ని స్థానిక వైద్యులు సైతం సమర్ధించడం సరికాదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆగాపేటలో మెగా వైద్యశిబిరం



నర్మెట, మార్చి 23 ప్రభాతవార్త :

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా నర్మెట మండలంలోని ఆగాపేటలో సర్పంచ్ డాక్టర్ పగిడిపాటిరాజు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రి వారు ఏర్పాటుచేసిన ఉచిత మెగావైద్య శిబిరాన్ని సిఐ ముస్కు అబ్బయ్య ప్రారంభించి మాట్లాడారు. ప్రజల్లో క్షయవ్యాధి నివారణపై చైతన్యం కల్పించడం ఆరోగ్యంపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్య ఉద్దేశంగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా వైద్యులు 300మందికి పైగా బీపీ, షుగర్, శ్వాసకోశ, కీళ్లకు సంబంధించిన వాటికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు డాక్టర్ అభిజన్, డాక్టర్ ఆగస్త్య, డాక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రారంభంలో క్షయవ్యాధిని గుర్తిస్తే నివారణ సులభతరమని, డాక్టర్ల సలహాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకట మల్లికార్జున్ ఉప సర్పంచ్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పూల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రెండవ విడత వార్డు సభ్యులకు శిక్షణ



చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త

చెన్నరావుపేట మండలంలో వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని అమీనాబాద్, బాపునగర్, మాణిక్యంతండా, జల్లి, కందిగడ్డతండా, లింగగిరి, శంకరంతండా, తోపనగడ్డతండా, ఎల్లాయిగూడెం గ్రామాలకు సంబంధించిన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇంచార్జి ఎంపిడివో ఆయేషా పర్వీన్ చెన్నారావుపేట రైతు వేదిక నందు ఏర్పాటు చేశారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులుగా విధులను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి 2018 పంచాయతీరాజ్ చట్టం పైన శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. దీని ద్వారా గ్రామాభివృద్ధిలో పాలకవర్గ సభ్యుల సంపూర్ణ భాగస్వామ్యం సాధ్యమవుతుందని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లుగా గోడిశాల వికాస్ గౌడ్, బాదావత్ నిట్టు, ఎండీ హుస్సేన్, సుధాకర్‌లు శిక్షణ ఇవ్వనున్నారు.

## మొక్కజొన్న పంట అధికారుల పరిశీలన



నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త

ఎదుగుదలలేని మొక్కజొన్న పంటను బాధిత రైతు ఫిర్యాదు మేరకు సంబంధిత వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త సోమవారం ఆ పంటను సందర్శించారు. మండలంలోని ముచ్చింపుల గ్రామ శివారులో అడ్డరాజు అనే రైతు మక్కజొన్న పంటను సాగు చేశాడు. ఈ నేపథ్యంలో ఆ మొక్కజొన్న పంట ఎదుగుదల లేకపోవడంతో సంబంధిత వ్యవసాయ శాఖకు బాధిత రైతు ఇటీవల ఫిర్యాదు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బన్న రజిత పేర్కొన్నారు. దీనిపై స్పందించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త విజయభాస్కర్ తోపాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు ఓం ప్రకాష్, ప్రశాంత్ లుపంటను సందర్శించి రైతును వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగులో పాటించిన యాజమాన్య పద్ధతులు బాధిత రైతు ద్వారా తెలుసుకోవడంతో పాటు పూర్తి విచారణ నివేదికను తయారుచేసి ఉన్నతాధికారుల ద్వారా తెలియజేస్తామని వారు తెలిపారు. వీరి వెంట సాంకేతిక వ్యవసాయ అధికారి చిలువేరు దయాకర్ ఏఈవోలు శివకుమార్ శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, మార్చి 23, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ కర్తపూత పరీక్షలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం మందులు అందిస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిసానతరన్నారు. ప్రైవేటు ఆసుప్రతులకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేసవిలో ప్రజలు కాచి చల్లర్చిన నీటిని త్రాఆగాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, హెచ్‌వీ సంధ్యారాణి, ఏఎన్‌ఎంలు సరిత, సునిత, ప్రభావతి, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సక్కుబాయి



దుగ్గొండి, మార్చి 23, ప్రభాతవార్త

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు దుగ్గొండి మండల బ్లాక్ కాంగ్రెస్ (మహిళ )అధ్యక్షురాలిగా వెండి సక్కుబాయి దుగ్గొండి మండల అధ్యక్షురాలిగా బుర్రి సునీతలకు నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిస్ట్రిక్ట్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండలం అధ్యక్షులు చుక్క రమేష్, బొమ్మినేని భరత్ రెడ్డి.చందు డిస్టిక్ ఆర్గనైజర్ సెక్రెటరీ మమతా శ్రీనివాస్, నర్సంపేట మహిళా టౌన్ అధ్యక్షురాలు ధోని కీర్తన, దుగ్గొండి మండలం ఉపాధ్యక్షురాలు సుజాత, ఎండి హసీన, కుంకిసా అరుణలు పాల్గొన్నారు.

## రైతులకు నూతన మార్గాన్ని ఏర్పాటు చేయాలి

నెక్కొండ, మార్చి 23, ప్రభాతవార్త

రైతులకు పొలాల వద్దకు వెళ్లటకు నూతన మార్గాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ రైల్వే డిప్యూటి మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. గేటుపల్లి దగ్గర ప్రస్తుతం ఉన్న గెట్ ప్రాంతంలో అండర్ బ్రిడ్జ్ పనులు నడుస్తున్న సందర్బంగా గేటుపల్లి, గొల్లపల్లి, చంద్రుగొండ రైతులు పొలాల వద్దకు,చెరువులు, బావుల వద్దకు వెళ్ళుటకు మార్గం లేనందున రైతులు ఇబ్బందులకు గురివుతున్న కారణంగా నూతన మార్గం ఏర్పాటు చేయాలనీ రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగాపాణి, గొల్లపల్లి సర్పంచ్ మైల కుమారస్వామి,ఉప సర్పంచ్ కత్తుల సదానందం, మూడు అఖిల్, భూక్యా జవహర్ లాల్ పాల్గొన్నారు

## ప్రారంభమైన హనుమాన్ ఆలయ నిర్మాణ పనులు



తరిగొప్పుల, మార్చి 23 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలంలోని జాలుబాయ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని అమర్‌ఘడ్ పుణ్యక్షేత్రం, శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ శ్రీ జగదంబ అమ్మవారి ఆలయమునందు అభయాంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణ పనులు గ్రామసర్పంచ్ సభవత్ అల్పతి నాయక్, ఆలయ చైర్మన్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. గ్రామస్థుల పూర్తి సహకారంతో గుడినిర్మాణ పనులు మొదలుపెట్టడం జరిగిందని, నిర్మాణ నిమిత్తం ఇరవైవేల రూపాయలు విరాళం అందించిన గ్రామ 3వ వార్డ్ మెంబర్ రాందాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.హరిలాల్, ఎస్.బిక్షపతి, ఎన్.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 26న సిద్దేశ్వరస్వామి దేవస్థానం మహాగిరిప్రదక్షిణ



బచ్చున్నపేట, మార్చి 23 ప్రభాతవార్త :

ఈనెల 26న సిద్దేశ్వరస్వామి దేవస్థానం మహాగిరి ప్రదక్షిణ ప్రారంభిస్తున్నట్లు సిద్దేశ్వరస్వామి దేవస్థానం ఈవో చిందంవంశీ, కొడవటూరు సర్పంచ్ నీలకవిత మురిళి తెలిపారు. సిద్దేశ్వరస్వామి దేవాలయం నందు మొదటిసారిగా మహా గిరిప్రదక్షిణ చేయడం జరుగుతుందని, గ్రామస్తులు, శివభక్తులు అందరూ వచ్చి గిరిప్రదక్షిణ చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, మాజీ ధర్మకర్త నిమ్మకరుణకర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాల మాయాజాలం

ములుగులో వెలుగు చూసిన భారీ కుంభకోణం...
అధికారుల అండతోనే అక్రమాలని ఆరోపణలు.
ఒకే ఆస్తికి మూడు పేర్లపై అక్రమంగా రికార్డుల తారుమారు.
రూ.15 లక్షల లోన్ మంజూరులో భారీ అనుమానాలు.
నకిలీ ధృవీకరణ బట్టబయలు అయినా అధికారుల చర్యలు శూన్యం..?
ఆర్‌టీఐకి రికార్డుల్లేవు అని అధికారుల నిర్లక్ష్యపు సమాధానం.
మరి సమాచారం అందించవలసిన బాధ్యత ఎవరిదని ప్రజల ప్రశ్న...?
అక్రమాలపై విచారణ జరపాలని తోటకూరి శ్రీకాంత్ డిమాండ్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఒకే ఆస్తిని ముగ్గురు వ్యక్తులపై రిజిస్ట్రేషన్ చేసి 15 లక్షల రూపాయల బ్యాంకు లోన్ పొందిన వైనం ములుగు జిల్లా కేంద్రంలో సంచలనం రేపుతుంది. ఆర్‌టీఐ కార్యకర్త తోటకూరి శ్రీకాంత్ సోమవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ ఘటనపై సంచలన విషయాలు వెలుగు చూపి అధికారుల తీరుపై ఘాటైన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో జిల్లాలో నకిలీ పత్రాల వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది.



### మూడు పేర్ల మాయజాలం..

పట్టణంలోని ఒక ఇంటి నెంబర్ కు సంబంధించిన తప్పుడు రికార్డులు సృష్టించి, బ్యాంకు లోన్ పొందడంలో అధికారుల పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకే ఆస్తి రికార్డులు ముగ్గురు పేర్లపై తిరగడం వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని శ్రీకాంత్ ఆరోపించారు. యాజమాన్య మార్పులు చట్ట విరుద్ధంగా జరిగి కూడా అధికారులు కనీసం స్పందించకపోవడంతో అధికారుల హస్తం ఈ అక్రమాలలో ఉందనే అనుమానాలకు తావిస్తోందన్నారు.

### నకిలీ పత్రాలతో లోన్ మంజూరు.

గిఫ్ట్ డీడ్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసి, అదే పత్రాలతో రూ.15 లక్షల హౌస్ లోన్ పొందడం సాధారణం కాదని, బ్యాంకు నుంచి లోన్ మంజూరులోనూ లోపలి చేతులు పనిచేశాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### మైనర్ పేరుతో పొజెషన్... ఎవరి నిర్లక్ష్యం..?

2008లో మైనర్‌గా ఉన్న వ్యక్తి పేరుతో ఆస్తి పొజెషన్ చూపించడం ఎలా సాధ్యమైందని శ్రీకాంత్ ప్రశ్నించారు. అప్పుడు అధికారులు కళ్లుమూసుకున్నారా? లేక ఉద్దేశ పూర్వకంగా రికార్డులు మార్చారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

### మృతురాలి పేరుతో మ్యూటేషన్ భారీ ఫోర్జరీ..?

2006లో మరణించిన మహిళ పేరుతో 2008లో మ్యూటేషన్ జరగడం, ఫోర్జరీ సంతకాలతో పత్రాలు తయారు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు.

### నకిలీ ధృవీకరణ బయటపడినా అధికారులు చర్యలు లేవు.

కలెక్టర్ ఆదేశాలపై మున్సిపల్ కమిషనర్ విచారణలో ధృవీకరణ పత్రం నకిలీ అని తేలినా, ఇప్పటివరకు ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోకపోవడం అధికారులపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

### రికార్డుల్లేవు అంటూ తప్పించుకునే ప్రయత్నం..?

సమాచార హక్కు చట్టం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న ప్రభుత్వ ఆశయాలకు అధికారులు నిప్పు పెడుతున్నారు. ఆర్‌టీఐ ప్రశ్నలకు"రికార్డులు లేవు" అని చెప్పడం ద్వారా అసలు నిజాలను అధికారులు దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని శ్రీకాంత్ ఆరోపించారు. ఇది అధికార యంత్రాంగం వైఫల్యమా...? లేక కావాలనే కప్పిపుచ్చడమనే ప్రశ్నలు ప్రజల నుండి వినబడుతున్నాయన్నారు.

### బాధ్యులపై కఠిన చర్యలు అవసరం.

నకిలీ పత్రాలు, రికార్డు మార్పులు, ఆర్థిక మోసంఅన్నీ కలిసి పెద్ద ఎత్తున అక్రమాలుగా మారిన ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత అధికారులు సహా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# గిరివాణిలో ఫిర్యాదుల వెల్లువ

130 గిరివాణి, 52 ప్రజావాణి అర్జీలు.
సమస్యలపై వెంటనే చర్యలు: కలెక్టర్ దివాకర టి.ఎస్.
భూ వివాదాలకు ఎస్‌డిసి కోర్టు వారానికి 4 రోజులు నిర్వహణ






**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన గిరివాణి కార్యక్రమానికి ఫిర్యాదుల వెల్లు వెత్తింది. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి-గిరివాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. స్వయంగా అర్జీలు స్వీకరించారు. గిరివాణిలో 130, ప్రజావాణిలో 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు విద్యుత్, భూమి, గృహాలు, నీటి సౌకర్యాలు, పథకాల అమలు వంటి అంశాలపై అర్జీలు సమర్పించారు. త్వరిత పరిష్కారానికి ఆదేశాలు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, బోర్‌వెల్స్, వ్యవసాయ సదుపాయాలపై అధికంగా అభ్యర్థనలు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి. ఎల్టీఆర్ కేసులు, భూ వివాదాలపై అధిక ఫిర్యాదులు వస్తున్నందున వాటిని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. భూ వివాదాల పరిష్కారం కోసం ఎస్‌డిసి కోర్టును మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తామని వెల్లడించారు. మౌలిక వసతులపై ప్రాధాన్యత. ఉపాధి హామీ నిధులు, ఇతర వనరులను వినియోగించి గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటీడీఏ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఎస్‌డిసి ప్రతాప్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 66 మందికి జరిమానా

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : : ఒకేరోజులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 66 మంది పట్టుబడడంతో వారిని కోర్టులో హాజరు పరచగా వారికి భారీ జరిమాన విధించినట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి దొరికినటువంటి వ్యక్తులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి సరియైన విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం ములుగు కోర్టులోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినటువంటి 66 మందికి మెజిస్ట్రేట్ తగిన మొత్తంలో జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

ములుగు వార్త

## ప్రజాపాలనలో అన్నదాతకు అండగా రైతు భరోసా పండుగ.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచే అన్నదాతలకు రైతు భరోసా నిధులు విడుదల, సంబరాలలో తెలంగాణ రైతులు.



**మంగపేట మార్చి23, ప్రభాతవార్త.** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రైతుల పక్షాన కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య. రైతు భరోసా పథకం కింద నిధులను సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల, రైతుల ముఖంలో వెల్లివిరిసిన ఆనందం . రైతులకు ఎకరానికి సంవత్సరానికి రూపాయలు12,000 చొప్పున రెండు విడతల్లో సాయం. మొదటి విడతలో 70 లక్షల మంది రైతులకు రూపాయలు 3,590 కోట్లు అందజేత. రైతులకు ఒకే సంవత్సరం 21 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, సీఎం రేవంత్ రెడ్డి గారిది. రైతాంగం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అందుతున్న ఈ సాయానికి మేమందరం సంతోషిస్తున్నాము రైతు కళ్లలో ఆనందం చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు గుమ్మడి సోమయ్య.

## గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలి

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:



సోమవారం వెంకటాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జి ఎస్ పి అత్యవసర సమావేశం పూనెం మునేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ. 5వ షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మండలం వాడగూడెం జెడ్ సర్వే నెంబర్ 116 లో గిరిజనేతరుల అక్రమ పట్టని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెవిన్యూ రికార్డు ప్రకారంగా గతంలో ప్రభుత్వ భూమిగా ఉన్నప్పటికీ, ఆ ప్రభుత్వ భూమి బదా గిరిజనేతరునికి 16 ఎకరాలు ప్రభుత్వ భూమి ని ఎలా పట్టా చేశారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వ భూమి పట్టా చేసుకొని ఆ పట్టాన్ని బ్యాంకు రుణం ద్వారా లక్షలలో రుణం తీసుకుని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని, 1/70 చట్టానికి విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత నెల నుండి ప్రతి సోమవారం ప్రజావాణిలో గిరిజనేతరుని అక్రమ పట్టాను రద్దు చేయాలని, ఫిర్యాదు చేసిన జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మరికాల జెడ్ సర్వే నెంబరు 9 లో ఇదే గిరిజనేతరుడు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని బోరు కూడా వేస్తున్నాం ఎందుకు అధికారులు ఎందుకు స్పందించడం లేదని అన్నారు. ఇది ఏజెన్సీ లేక నాన్ ఏజెన్సీ దీనికి సమాధానం అధికారులు చెప్పాలని ఆయన అన్నారు. ఒక బడా గిరిజనేతరుడు ప్రభుత్వ భూమి ద్వారా కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని. ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని పట్టాలు చేసుకుని రైతుబంధు ప్రధానమంత్రి కిషన్ డబ్బులు లక్షల రూపాయలు తీసుకున్నారని వెంటనే ఆ డబ్బులను రికవరీ చేసుకోవాలని జిల్లా ఉన్నత అధికారులని ఈ సందర్భంగా కోరారు. గిరిజనేతరునీ అక్రమ పట్టాను రద్దు చేయకపోతే ఏప్రిల్ మొదటి వారం నుండి వెంకటాపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బచ్చల దశరథం కురుసం సందీప్ ఆలెం రవి తదితరులు పాల్గొన్నారు.

# పసర తేజస్విని నాగులపల్లికి 2026ఉగాది పురస్కార్ అవార్డు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

తేజస్ నవోదయ సైనిక్ అకాడమీ డైరెక్టర్ తేజస్విని నాగులపల్లి కి 2026 మార్చి 22న "ట్రాన్స్ఫర్మేటివ్ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూట్ బిల్డర్ అవార్డు కేటగిరీలో ప్రతిష్టాత్మకమైన ఉగాది 2026 పురస్కార్ అవార్డు లభించింది. పసర గ్రామానికి చెందిన తేజస్విని లెర్నింగ్ స్పెషలిస్ట్ మరియు ఇంటర్నేషనల్ వెదిక్ మ్యాథ్స్ ట్రైనర్‌గా పేరుగాంచి, నవోదయ మరియు సైనిక్ స్కూళ్లలో వరుసగా అత్యధిక సెలక్షన్స్ సాధించడంలో చేసిన విశేష కృషికి ఈ గౌరవం అందుకున్నారు.ఈ అవార్డును ప్రముఖ నటుడు మరియు మాజీ ఎంపీ బాబు మోహన్ అందజేసి, ఆమె నాయకత్వం, కృషి, మరియు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దృక్పథాన్ని ప్రశంసించారు. ఈ అవార్డు ఆమె పట్టుదల, విద్యపై ఉన్న అభిరుచి మరియు భవిష్యత్ తరాలకు బలమైన పునాది నిర్మించాలనే సంకల్పానికి నిదర్శనం కావాలన్నారు. మండలంలోని పసర గ్రామానికి చెందిన నాగులపల్లి తేజస్విని పసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 20052006 సంవత్సరంలో టెన్త్ క్లాస్ వరకు విద్యను అభ్యసించింది. అంచలంచెలుగా ఎదుగుతూ, తేజస్ నవోదయ అండ్ సైనిక్ అకాడమీ డైరెక్ట్ డైరెక్టర్ నాగులపల్లి తేజస్విని



గత వారం రోజుల క్రితం వచ్చిన నవోదయ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 25 మంది ఉత్తీర్ణులయ్యారూ. అలాగే గత మూడు సంవత్స రాలుగా ప్రతి సంవత్సరం సుమారుగా 12 నుంచి 15 మంది విద్యార్థిని విద్యార్థులు తేజస్ నవోదయ సైనిక్ అకాడమీ స్కూల్లో విజేత లుగా నిలిచారని, విద్యార్థులను ఉన్నత చదువులకు ఎదిగేలా కృషి చేయ డమే తన లక్ష్యమని తేజస్విని అన్నారు. మన మండలం మన జిల్లా నుండి కూడా భవిష్యత్తులో విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చేయాలన్నది తన ఆకాంక్షగా పేర్కొన్నారు. అందుకు గ్రామం నుండి మండలం నుండి జిల్లా నుండి సహ ఉమ్మడి వరంగల్ జిల్లాలలో ఉన్న విద్యార్థిని,విద్యార్థులను ఉత్తీర్ణులు చేయడమే నా లక్ష్యమని తేజస్విని అన్నారు.

# మండలంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తాం

ములుగు జిల్లా డి ఈ పులుసం నాగేశ్వరరావు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలో పసర నాగరం ముయ్యాలమ్మ గుడి దగ్గర కొత్తగా ఏర్పరిచిన 63 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారాన్ని ప్రారంభించిన విద్యుత్ ఉద్యోగులు.సోమవారం నాడు 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏ జి ఎల్ 100 కేవీ డిటిఆర్ ఓవర్ లోడ్ ఉన్న సందర్భంలో దానిమీద ఇంకో 63 కెవిఏ డీటీఆర్ వేయడం జరిగింది.ములుగు జిల్లా డి ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ, గోవిందరావుపేట మండలంలో నిరంతరం విద్యుత్ అంతరాయం రాకుండా మండల ప్రజలకు విద్యుత్ ఉద్యోగులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు.ఓవర్లో డి టి ఆర్ ఎక్కడ ఉన్న సర్దుబాటు చేస్తామని అన్నారు.మండలంలో ఎక్కడ ఓవర్లోడ్ తో విద్యుత్ సమస్యలు లేకుండా అంతరాయం రాకుండా చేస్తామని అన్నారు. ఈమధ్య కాలంలో గోవిందరావు పేట మండలంలో ఓవర్ లోడ్ తో ఇబ్బందిగా ఉన్న ట్రాన్స్ఫారాలని గుర్తించి వాటికి అనుగుణంగా కొత్తగా 15 ట్రాన్స్ఫారాలు వేయడం జరిగింది అన్నారు. గోవిందరావుపేట,పసర,లక్ష్మీపురం ఏరియాలలో ఉన్న సబ్ స్టేషన్ల కింద ట్రాన్స్ఫారాలను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఎక్కడైనా ఓవర్లోడు అనిపించిన చోట కొత్త ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.రైతులందరికీ ఎంతో ఆనందంగత ఎన్నో ఏండ్ల నుండి ప్రతి ఏటా ఓవర్ లోడ్ తో ఎన్నో ట్రాన్స్ఫారాలు కాలిపోతూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని పసర గ్రామం మాజీ సర్పంచ్ పాయం నారాయణ అన్నారు.ఎల్లప్పుడూ విద్యుత్ అంతరాయం లేకుండా ఉంటే పంటలకు నీరు అందుతాయని, విద్యుత్ అంతరాయం వల్ల ఎన్నోసార్లు పంటలకు నీరు అందక ఎండిపోయిన రోజులు ఎన్నో ఉన్నాయని అన్నారు. కొత్త ట్రాన్స్ఫారం సోమవారం నాడు ప్రారంభించడం వల్ల ఇకనుండి,నిరంతర విద్యుత్ రావడం వలన ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఉంటే పంటలకు నీరు అందుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యుత్ ఉద్యోగులకు అభినందనలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఏఈ దేవ్ సింగ్, లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచందర్, కాంట్రాక్టర్ పాషా,సోమిరెడ్డి,పాయం నారాయణ,షరీఫ్,నాగేష్ రైతులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

# బాధితులకు అండగా ఉంటాం

బడే నాగ జ్యోతి.



**మంగపేట మార్చి23, ప్రభాతవార్త.** బాధితులకు అండగా ఉంటామని భారత రాష్ట్ర సమితి ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆదేశాల మేరకు మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బోర్ నర్సాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ పార్టీ నాయకులు మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామనీకి చెందిన కుర్సం చిన్నక్క అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి రూపాయలు4 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల, పార్టీ నాయకులు, చిట్టీమల్ల, సమ్మయ్య, ముగల రమేష్, మన్నెం వెంకటేశ్వర్లు, సుంకోజు ప్రశాంత్, బిల్పటి భాస్కర్, సాధనపల్లి సమ్మయ్య, జిమడా ప్రశాంత్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, బోర్ నర్సాపూర్ గ్రామ సోషల్ మీడియా ముగల రాము, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోండి..

వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** గోడవలు వద్దు రాజీలు ముద్దని ఎస్సై చల్ల రాజు అన్నారు వివాదాలు అనేవి పెంచు కోవాల నుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి... ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయని, మీరే తేల్చు క్నోడి వివాదాలు కావాలా...? రాజీలు కావాలా...? అని ఎస్సై అన్నారు. మీ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ 2303 2026నుండి 28032026వ తారీఖు వరకు ములుగు కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" ఉన్నదని మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడునని ఎస్సై చల్ల రాజు తెలిపారు. యాక్సిడెంట్ కేసులు,కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసుల,కు సంబంధించిన కేసులు, .వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగ తనం కేసులు, మరియు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి నేషనల్ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కోరారు.. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని ములుగు కోర్ట్ కు రావాలని ఎస్సై తెలిపారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** రైతును రాజును చేయడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... అన్నదాత మన దేశానికే వెన్నెముక కాగా,వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులురేవంత్ రెడ్డి 70 లక్షల మందికి 3600 కోట్ల రూపాయలను బటన్ నొక్కి రిలీజ్ చేశారని.45 రోజుల్లో మూడు విడతల్లో 9000 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ కానున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ,వరికి కింటాకు 500 రూపాయల బోనసిస్తూ,రైతు కుటుంబాల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నదీని, కాంగ్రెస్ ప్రభుత్వం మిర్చి పంటకు ఎన్నడు లేని విధంగా క్వింటా కు 20 నుండి 25 వేల రూపాయలు మిర్చికి గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతుల పక్షాన నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మొన్న రైతుకులకు ఇవ్వవలసినంత యూరియా ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిమెప్పించి రైతులకు యూరియా కొరత లేకుండా చూసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కావున,అన్నదాతలకు అండగా నిలుస్తూ,బడ్జెట్ ను కేటాయించిన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, ఆర్థికశాఖ మాత్యులు బట్టి విక్రమార్క,మంత్రివర్యులుసీతక్క కు,సహచర మంత్రులందరికీ ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, నాయకులు కట్ల రాజు, సర్పంచ్ పెండేల.అశోక్,మాజీ లీశిబుర.సమ్మయ్య,సర్పంచ్ లు,వార్డు సభ్యులు మరియు సీనియర్ నాయకులు,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలతో రైతన్నల హర్షం

అన్నదాతకు అండగా కాంగ్రెస్

సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన

జిల్లా కార్యదర్శి దేవేందర్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 23:** రైతు భరోసా నిధుల విడుదలతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని, అన్నదాతకు అండగా , రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 70 లక్షల మంది రైతులకు 9000 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసి, కాంగ్రెస్ పాలనలో రైతును రాజును చేయాలని రుజువు చేస్తూ సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామ వేదికగా రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గార్లకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసినారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరికి కింటాకు 500 రూపాయల బోనసిస్తూ, రైతు కుటుంబాల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మిర్చి పంటకు ఎన్నడు లేని విధంగా క్వింటా కు 20 నుండి 25 వేల రూపాయలు మిర్చికి గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతుల పక్షాన నిలబడ్డది కాంగ్రెస్ ప్రభుత్వంఅని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మొన్న రైతుకులకు ఇవ్వవలసినంత యూరియా ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి రైతులకు యూరియా కొరత లేకుండా చూసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు .

# ఎండల పట్ల ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**మార్చి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రస్తుత వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా, క్షేత్రస్థాయిలో పనిచేసే కండక్టర్లు మరియు డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను ఒక ప్రకటనలో సూచించారు. విధి నిర్వహణలో ఎండ దెబ్బ తగలకుండా సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేస్తూ, వారి ఆరోగ్యం పట్ల రీజినల్ మేనేజర్ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించారు. ముఖ్యమైన సూచనలు తల రక్షణ: ఎండ వేడి గాలులు తగలకుండా తలకు తెల్లని కాటన్ వస్త్రాన్ని (తలపాగా) తప్పనిసరిగా ధరించాలి. మంచినీరు డ్యూటీకి వెళ్లేటప్పుడు కనీసం 5 లీటర్ల వాటర్ క్యాన్‌ను వెంట తీసుకెళ్లాలి. రోజుకు 2 నుండి 4 లీటర్ల నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. ఆహార నియమాలు రాగి, జొన్న జావలతో పాటు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి పానీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వేసవిలో మసాలా ఆహారాలను తగ్గించి,



చలవ చేసే పెరుగు అన్నం తీసుకోవాలి. లక్షణాలు తీవ్రమైన దాహం, తల తిరగడం, కళ్ళు తిరగడం, వాంతులు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తమై తగిన చికిత్స తీసుకోవాలి. "సిబ్బంది ఆరోగ్యం బాగుంటేనే సంస్థ బాగుంటుంది" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఈ జాగ్రత్తలు పాటిస్తూ డీహైడ్రేషన్ బారిన పడకుండా తమను తాము కాపాడుకోవాలని కోరారు

## భారత జాతీయోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేని

**మార్చి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత దేశ విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ నూనూగు మీసాల నవ యవ్వన వయస్సులో ఉరికొయ్యలకు వేలాడిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థి ,యువతకు స్ఫూర్తిదాయకమని యం సి పి ఐ యు హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత జాతీయోద్యమ వీరులు షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసారెడ్డి గారు మాట్లాడుతూ.... దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత జాతీయ ఉద్యమ వీరుల ఆకాంక్షలను పూర్తిగా విస్మరిస్తూ దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతూ, దేశ సంపదను స్వదేశీ ,విదేశీ కార్పోరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అంటూ అన్యాయంగా ముద్ర వేసి అక్రమంగా జైల్లో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం 2020 అమలు పేరిట విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడుతున్నదని, పాఠ్యపుస్తకాల్లో నుంచి జాతీయ ఉద్యమ వీరుల పోరాట త్యాగాలను, సమానత్వాన్ని బోధించే సోషలిస్టు భావాలను, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాలను తొలగించి, కుల, మత, మనువాద, అశాస్త్రీయ భావాలను ప్రవేశ పెట్టడంతో విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం ,ప్రశ్నించే తత్వం కొరవడి మత భక్తియే దేశభక్తి అనే భ్రమలను భావి భారత పౌరులకు కల్పిస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్య ,ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా కొనసాగిస్తున్న యుద్ధోన్మాధ దాడులను ఖండించాలని, దేశంలో రోజురోజుకు పెట్రేగిపోతున్న కుల, మతోన్మాద పాసిజాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాదం తిరుపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, మాలోతు రాజేష్ నాయక్, పార్టీ సభ్యులు అన్నబోయిన ప్రేమలత, మట్టెడ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పురపాలకానికి లోతట్టు సమస్యలు

**(పరకాల ప్రభాతవార్త )**

పరకాల కొత్త పురపాలక మండలిలోని కొందరు కౌన్సిలర్ లకు లోతట్టు ప్రాంత సమస్యలు ప్రధాన సమస్య కానున్నాయి. ఆ ప్రాంతంలో గత దశాబ్ద కాలంగా సమస్యలు తీష్ట వేసి జనాలను పీడిస్తున్నాయి. నాటి పురపాలకుల్లా!లోతట్టు ప్రాంతంలో వరదలొచ్చి ముంపుకు గురి అయినప్పుడు సందర్శించి ప్రచారం చేసుకోవడానికి పురపాలకానికి ఒక నిధి. అయినా ప్రజల పరిస్థితి అధోగతి. పరకాల పురపాలక పరిధిలోని శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలు లోతట్టు ప్రాంత దారిద్ర్య పరిధిలోకి వస్తాయి. అసలు విషయానికి వస్తే రెండు దశాబ్దాల కాలంగా ఆ లోతట్టు ప్రాంతాలను మెరుగు పర్చాల్సిన పురపాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేకు చెప్పినా పట్టించుకోని దైన్య స్థితి నాలుగు పర్యాయాలుగా కొనసాగుతోంది. చివరికి కమిషనర్, కౌన్సిలర్ కు చెప్పినా పదవికే ప్రాధాన్యతనివ్వడం తప్ప పనులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం విశేషం. తమ ప్రాంత సమస్యలు తీర్చడానికి స్వయంగా ముఖ్యమంత్రియే రావాల్సిన ఆగత్య ఏర్పడిందని స్థానికులు



వాపోతున్నారు. ఎందుకంటే దోమలు, పాములు విష కీటకాల భయంతో వారి నివాసాలను వీడి అద్దె ఇండ్లలో ఉండడం నిదర్శనం. ఆ ఇండ్లకు కరెంట్ కూడా ఉచితం కాదు. ఆ నివాసాలకు విద్యుత్ బిల్లు మాత్రం ప్రతినెల యధావిధిగా వస్తూనే ఉంటుందని పొరుగింటి వారు చెప్పడం గమనార్హం. ఇల్లంతా వెలుగు నింపే దీపం అడుగులో చీకటి అన్న చందంగా లోతట్టు ప్రాంత వాసులు బతుకు అయోమయంగా మారింది. ప్రస్తుత పాలక వర్గం అయినా పదవులకే పరిమితం కాకుండా ప్రజా అవసరాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి ప్రజా ప్రభుత్వం అన్ని నిరసన చేసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## జనగామ మహాసభకు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఆహ్వానం

**హన్మకొండ, మార్చి 23( ప్రభాతవార్త ):**



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం సోమవారం హన్మకొండకు విచ్చేసిన సందర్భంగా, ఉదయం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కలిసి ఏప్రిల్ 7న జరగనున్న జనగామ జిల్లా మహాసభకు ఆహ్వానించారు.
ఈ ఆహ్వానానికి కడియం శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు..రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ, 1996 చట్టం అమలు మాత్రమే కాకుండా, దానిని పూర్తిస్థాయిలో అమలు చేయించుకోవడం కూడా కార్మికుల బాధ్యత అని తెలిపారు. జనగామ మహాసభకు వేలాది మంది కార్మికులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బస్కే దశరథం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఇమ్మడి రాజు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎం.డి. సాదిక్, జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య, తోట సునీల్, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం:

**బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**

**ఆత్మకూర్, ప్రభాత వార్త మార్చి 23:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎన్. రామచంద్రరావు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపును అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, మహాలక్ష్మి ౖ, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, గృహజ్యోతి వంటి పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, ఇరుసడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, ఉపాధ్యక్షుడు సాంబయ్యలు ఉన్నారు.






## ఉరితాడును ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్

**మార్చి23(ప్రభాతవార్త)**



కాజిపేట్‌మండల్ మడికొండ 64వ మున్సిపల్ డివిజన్ పరిధిలోనిటేకులగూడెంలో సోమవారం నాడు, తెల్లవారుజామున 5:00 కి అంబేద్కర్ సెంటర్ వద్ద కొవ్వొత్తు దీపాలతో కామ్రేడ్ భగత్ సింగ్ వర్ధంతి స్మరించుకుంటూ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి, కామ్రేడ్, తిప్పారు. సునీల్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత పిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుడు భగత్ సింగ్ వర్ధంతి ప్రతి సంవత్సరం మార్చి 23న జరుపుకుంటున్నాం 1931 మార్చి 23న లాహోర్ జైలులో బ్రిటీష్ ప్రభుత్వం భగత్ సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను మార్చి 23న సాయంత్రం 7 గంటలకు ఉరి తీసిన రోజు, భగత్సింగ్. ఈ పేరు వింటేనే రోమాలు, నిక్కబొడుచుకుంటాయ్. యువకుల రక్తం మరిగిపోతుంది. ఆయన స్వాతంత్ర్య పోరాట శైలి నేటి యువతకు ఆదర్శం. ఆయన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి. భారత దేశపు బానిస సంకెళ్లను తెంచేందుకు భగత్ సింగ్ ఆయన చేసిన కృషి. ఉరితాడును ముద్దాడుతూ. చావు, చివరిక్షణంలో కూడా దేశభక్తిని కళ్లలో నిలుపుకున్న ధీరుడు, భగత్సంగ్, రాజ్గురు, సుఖ్ దేవ్లు 23 ఏళ్ల ప్రాయంలో ఉరితాళ్ళను ముద్దాడుతూ, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ప్రాణాలు వదిలారు. కామ్రేడ్ భగత్ సింగ్ భారతదేశానికి కేవలం అధికార మార్పిడి మాత్రమే కోరుకోలేదని ఈ దేశంలో సోషలిజం వచ్చినప్పుడే భారత దేశ విముక్తి జరుగుతుందని అందుకోసం యువతి యువకులు ఈ సమాజ మార్పు కోసం సమాజంలో దోపిడీని అంతం చేసి, సామాజిక మార్పును తీసుకురావడానికి సమిష్టి పోరాటం, అవగాహన అవసరం. దోపిడీ పాలకులకు, వ్యవస్థలకు వ్యతిరేకంగా, పెద్ద ఎత్తున ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పట్టుబడిన వాహనదారులు విడిపించుకునే అవకాశం

**మార్చి23(ప్రభాతవార్త)**

కాజిపేట్ మండల్‌కాజిపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, పట్టుబడిన ఆయా వాహనాదారులకు తెలియ జేయునది ఏమనగా, మీరు గాని లేక మీకు తెలిసిన వారు డ్రంకెన్ డ్రైవ్ లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ కేసు గాని, మైనర్ డ్రైవింగ్ కేస్ లలో మీ యొక్క ఆయావాహనదారులు పట్టుబడి సీజ్ చేయబడితే తేదీ.23032026 సోమవారం నుండి 28032026 శెనివారం రోజు వరకు హన్మకొండ సెకండ్ క్లాస్ కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" ఉంది కావున. మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే, మీరు కోర్టుకు, హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్, చేయబడును. కావలసిన పత్రాలు, 1)డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు, వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్, 2)డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్, మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలి, 3) మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించిన కేసులు ఉన్నవారు, బర్త్ సర్టిఫికెట్, లేక ఎస్.ఎస్.సి మెమో మొదలైనవి తీసుకుని రావాలి. ఈ"లోక్ దాలత్"లో తక్కువ జరిమానాతో క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. పూర్తి సమాచారం కోసం కోర్ట్ కానిస్టేబుల్ బి. దయాకర్, సెల్, నెంబర్, 8712544834 సంప్రదించగలరు. ముఖ్య గమనిక ఏమనగా, 2020 నుండి 2024 మధ్యలో మీ యొక్క ద్విచక్ర వాహనాలు డ్రంకెన్ డ్రైవ్, వితౌట్ డ్రైవింగ్ లైసెన్సు కేసు, పెండింగ్ చలాన్ కేసులో ఇతర ఏదైనా కారణంతో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారికి పట్టుబడి, అట్టి వాహనం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి అధీనంలో ఉన్నచో, అట్టి వాహనంకి సంబంధిచిన సరియగు పత్రాలు తీసుకొని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వచ్చి మీవాహనాన్ని తీసుకొని వెళ్లగలరని కాజిపేట్ ట్రాఫిక్‌ఇన్స్పెక్టర్, పి, వెంకన్న. తెలిపారు

# బడ్జెట్‌పై విమర్శలు చేస్తే ఊరుకోం

### బీఆర్ఎస్ వైఖరిపై కాంగ్రెస్ నేతల ధ్వజం



**వర్ధన్నపేట/మార్చి 23 ప్రభాత వార్తా**

రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని, ప్రజా ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయాలని చూస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. బడ్జెట్‌పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ వర్ధన్నపేట పట్టణ, మండల అధ్యక్షులు మైస సురేష్, ఎద్దు సత్యనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఘాటుగా స్పందించారు. గత పదేళ్ల పాలన అప్పులమయం బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన చరిత్ర బీఆర్ఎస్‌దని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టాక, అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, ప్రజారంజకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కొనియాడారు. మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక నామినేషన్ వేసినప్పుడు ఉన్న ఆస్తులెం? ఇప్పుడున్న ఆస్తులెం? అని ప్రశ్నించారు. అధికారులతో కుమ్మక్కై ప్రజాధనాన్ని లూటీ చేశాడని, నియోజకవర్గ చుట్టుపక్కల సుమారు 2,000 ఎకరాల భూములు కొనుగోలు చేసి, ప్రతి మండలానికి ఒక గెస్ట్ హౌస్ నిర్మించుకున్నారని ఆరోపించారు. పదేళ్ల కాలంలో పేదలకు ఒక్క ఇల్లు కానీ రేషన్ కార్డ్ ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో వర్ధన్నపేట అభివృద్ధి పథం ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు నేతృత్వంలో వర్ధన్నపేట రూపురేఖలు మారుతున్నాయని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో వర్ధన్నపేట పట్టణానికి మున్సిఫ్ కోర్టు, ఆర్‌డీఓ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్ తదితర అభివృద్ధి ప్రాజెక్టుల, మొదటి విడతలో ఇల్లులేని పేద ప్రజలకు 140కి పైగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి గృహ ప్రవేశాలు చెయ్యడమే కాకా నిర్మించుకోలేని వారికి కొరియన్ టెక్నాలజీ తో నిర్మించే విధంగా రూపొందించిన ఘనత ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శిభారాణి రాజేందర్, కౌన్సిలర్స్ పాపారావు,వాణి కుమారస్వామి, సీనియర్ నాయకులు, మన్నే బాబు రావు, అప్సర్, దామోదర్, పోశాల వెంకన్న, సుధీర్, యాదగిరి ,బాలక్రిష్ణ, బాబులాల్, సమ్మయ్య, భీమానాయక్, మరుపట్ల సాయి ,కుమారస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గోటి తలంబ్రాల తయారీ

### ఇల్లంద గ్రామంలో వైభవంగా ఊరేగింపు

**వర్ధన్నపేట/మార్చి 23 ప్రభాత వార్త**

లోకకళ్యాణార్థం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఇల్లంద గ్రామం ముస్తాబవుతోంది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, స్వామివారి కళ్యాణంలో అత్యంత విశిష్టమైన గోటి తలంబ్రాల తయారీ కార్యక్రమాన్ని గ్రామ మహిళలు , ఉత్సవ సమితి సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.

**ఘనంగా వడ్ల ఊరేగింపు**

మంగళవారం సాయంత్రం గ్రామ ప్రజలందరి సమక్షంలో వేడుకలు మొదలయ్యాయి. గ్రామంలోని పంచముఖ హనుమాన్ ఆలయం నుండి పవిత్రమైన వడ్లను బాజాభజంత్రీలు, మేళతాళాల మధ్య ఊరేగింపుగా శ్రీరామ చంద్రస్వామి ఆలయం వరకు తీసుకువచ్చారు. మహిళల మంగళహారతులు, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.

**గోటి తలంబ్రాల విశిష్ట**

యంత్రాలతో కాకుండా, భక్తితో ప్రతి బియ్యాన్ని తన గోటితో ఒలిచి తీయడం ఈ సంప్రదాయం వెనుక ఉన్న ప్రత్యేకత. ఆలయానికి చేరుకున్న అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజ ముగిసిన తర్వాత, గ్రామ మహిళలు సమూహంగా కూర్చుని వడ్లను గోటితో వలవడం ప్రారంభించారు. ఇలా ఎంతో నిష్ఠతో తయారు చేసిన తలంబ్రాలను శ్రీరామనవమి రోజున జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ప్రధానంగా ఉపయోగిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ సమితి సభ్యులు మోడెం కుమారస్వామి, అడుప రాజు, రాయపురం కుమారస్వామి, పెంచాల కుమారస్వామి,చీపురు వెంకటస్వామి, శ్రీకాంత్,జోగుల ఎల్లస్వామి,సట్ల అనిల్,చిన్నపెల్లి శ్రీకాంత్ ,కన్నెబొయిన దుర్గయ్య,బొజ్జ సురేందర్,వేల్పుల కార్తీక్,మంచే విజయ, పోశాల అరుణ,అనుమాస స్వప్న,మురారికర్ సంధ్య,బైరి భాగ్యలక్ష్మి ౣ, రాయపురపు సంధ్య,తక్కలపెల్లి సుజాత,అబర్ల నిర్మల, పోశాల ఉపేంద్ర,కొంగ రజిత,పెంచికల హేమలత,బాలగొని మంజుల,సట్ల రేణుక,ౣ ఎద్దగోని ప్రేమలత,బోయిన శ్రావణి, రజిత, రాధిక, సింధు, కీర్తన,శివాని, విరబోయిన రమ్య,శారదా,ఎడ్ల అరుణ,సట్ల మానస, లింగం స్వప్న, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. తమ చేతులతో వలచిన తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం జరగడం తమ గ్రామానికి శుభసూచకమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## జాతీయ రహదారి 563 పై వెలసిన హెచ్చరిక బోర్డులు

### వార్త కథనం ఎఫెక్ట్

**వర్ధన్నపేట/మార్చి 23 ప్రభాత వార్త**




జాతీయ రహదారి 563 పై ప్రయాణం నరకప్రాయం గా మారిందని, కాంట్రాక్టర్ నిరక్ష ్యంౢ వల్ల వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ఖివార్తఖి పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఇల్లంద నుండి వర్ధన్నపేట వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తవ్విన రోడ్డుపై పరుచుకున్న కంకర, విపరీతమైన దుమ్ము కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని వార్త పత్రికలో సోమవారం సంచికలో సవివరంగా ప్రచురించింది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వెలుతురు లేక, ఎటువంటి సూచికలు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తీరును ఎత్తిచూపడంతో వార్త కథనం ప్రచురితమైన వెంటనే స్పందించిన సంబంధిత అధికారులు , కాంట్రాక్టర్, క్షేత్రస్థాయిలో భద్రతా చర్యలు చేపట్టారు. రోడ్డు మరమ్మత్తులు జరుగుతున్న కీలక ప్రాంతాల్లో ప్రయాణికులను అప్రమత్తం చేసేందుకు సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు.

**పనులు జరుగుచున్నవి జాగ్రత్తగా వెళ్ళండి.**

మరమ్మత్తులు జరుగుతున్న ప్రదేశంలో నెమ్మదిగా వెళ్ళండి వంటి హెచ్చరిక బోర్డులను ప్రదర్శిస్తూ వాహనదారులకు ముందస్తు సమాచారం అందిస్తున్నారు. ఈ చర్యల వల్ల ముఖ్యంగా కొత్తగా ఈ మార్గంలో ప్రయాణించే వారికి ప్రమాద ముప్పు తప్పుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వార్త పత్రికలో వచ్చిన కథనం వల్ల కనీసం ఇప్పుడైనా బోర్డులు ఏర్పాటు చేశారు. కేవలం బోర్డులతో సరిపెట్టకుండా, దుమ్ము లేవకుండా నీళ్లు చల్లాలని, పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణాన్ని సుఖమయం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.







## భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో శాంతి కోసం పోరాడుదాం

### ఎంసిపిఐ (యు)

### యుద్ధం వలన ప్రజలపై భారం సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం

**గీసుగొండ ప్రభాతవార్త**



భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఎం సి పి ఐ ( యు ) గీసుగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్ నివాళులర్పించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ... ప్రస్తుతం ఇరాన్ పై ఇజ్రాయిల్ ,అమెరికా సహాయంతో మతం, ఆధిపత్యం, వనరుల పేరుతో యుద్ధం చేస్తుంది . అందువల్ల లక్షలాదిమంది అమాయక ప్రజలు బలి అవుతున్నారని ఆరోపించారు. అమెరికా సామ్రాజ్యవాదం తన ఆధిపత్య భావజాలాన్ని బలహీన దేశాల పైన చాటుకోవడానికి యుద్ధాన్ని ప్రేరేపించి తన పెత్తనం చలా ఇస్తుంది అని అన్నారు. ఈ యుద్ధం వలన యావత్ ప్రపంచ దేశాలలో నివసిస్తున్న ప్రజల పైన అనేక ఆర్థిక బారాలు పడనున్నయని అన్నారు. భారత ప్రభుత్వం ఈ యుద్ధాన్ని సమర్థించే విధంగా ఉండడం వలన దేశ ప్రజల పైన గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ తదితర నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ప్రజలను ఆర్థిక బారాల వైపు నెట్టే అవకాశం ఉందని దీనిని ఖండించాలని అన్నారు.షహిద్ భగత్ సింగ్ అతి చిన్న వయసులో రాజగురు, సుకుదేవులతో కలిసి కుల, మత, ప్రాంతీయ, ఆర్థిక అసమానతలు లేని భారత సమాజం కోసం పోరాడి ప్రాణాలర్పించారని అన్నారు. వీరు తెల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించి స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలికారని అన్నారు.ఇలాంటి త్యాగదనుల త్యాగంతో స్వాతంత్ర సాధించుకుంటే నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు దేశాన్ని దోచుకొని తింటున్నారని ఆరోపించారు. భగత్ సింగ్ కన్న కలలు నిజం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ గ్రామ కార్యదర్శి పులి చేరు సుధాకర్ ,కుమార్ ,రవి, సంపత్ ,సతీష్ ,మహిళలు యమున, లలిత , కోమల తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాదయాత్ర

**వరంగల్ సిటి మార్చి23 ప్రభాతవార్త**

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్‌దేవ్ ల త్యాగాలను స్మరిస్తూ వరంగల్ లో 'షాహిద్ దివాస్'(అమరవీరుల దినోత్సవం)ఘనంగా నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవీలాల్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.మార్చి 23న అమరవీరులకు మరణశిక్ష అమలు చేసిన రోజును గుర్తు చేస్తూ కళాశాల విద్యార్థులతో కలిసి భారీ పాదయాత్ర నిర్వహించారు.అనంతరం దేశభక్తి పై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.'మేరా యువ భారత్'ఆధ్వర్యంలో 'నా భారత్ నా బాధ్యత' అనే నినాదంతో విద్యార్థులు శ్రమదానం చేపట్టారు.పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మేరా యువ భారత్ ప్రతినిధులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధనలు పాతర..!

**- మున్సిపాలిటీలో అక్రమ నియామకాల కలకలం..!!**
**- లోటస్ హాస్పిటల్‌పై కలెక్టర్‌కు**
**- అక్రమ నియామకాలపై కమిషనర్ అండ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నియామకాలు, అవినీతిపై, హైదరాబాద్‌లోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్‌కు, అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు భార్యాభర్తలు వైద్యవృత్తి నిర్వహిస్తూ ప్రైవేటు ఆస్పత్రి నిర్వహణ విషయంతోపాటు పట్టణంలో రాక్‌వుడ్స్ ప్రైవేటు పాఠశాల ఇంటర్నేషనల్ స్కూల్ గా విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదారి పట్టించడంపట్ల జిల్లా కలెక్టర్‌కు స్థానిక 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం నెలకొంది. సంఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి....

**- మున్సిపాలిటీలో అక్రమ నియామకాల కలకలం..!!**

ఎటువంటి నోటిఫికేషన్ లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో కొత్తసిబ్బందిని నియమించడంతోపాటు మున్సిపాలిటీలో పలు అవినీతి కార్యక్రమాలపై స్థానిక కౌన్సిలర్ పాండు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తూ సస్పెండ్ అయిన సంకినేని సోమేశ్వర్, గౌరె అశోక్ స్థానాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా డబ్బులు వసూలుచసి ఇద్దరు వ్యక్తులను విధుల్లోకి తీసుకున్నారని ఆరోపించారు. కాగా, ప్రస్తుతం వీరు ఇరువురు జవాన్‌లు రాజు, తిరుమల వద్ద విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అరవైఏళ్ల నిండి పదవీ విరమణ చేయాల్సిన వారు తమ స్థానాల్లో ఇతరులతో పనులు చేయిస్తున్నారని, వారివద్దకూడా భారీగా నిధులు వసూలుచేసి అక్రమ నియామకాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా,




మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసినాకూడా అధికారులు పూర్తిస్థాయి విచారణ జరపకుండా పక్కదారి పట్టించారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో పాలకవర్గంలేని అదను చూసుకొని కొంతమంది అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్ పాండు విమర్శించారు. అక్రమంగా నియమితులైన వారిని వెంటనే తొలగించి అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఉన్నతాధికారులను కోరారు.

**- ప్రభుత్వ నిబంధనలు పాతర..!**

జనగామ పట్టణంలోని లోటస్ ఆస్పత్రి యాజమాన్యం తీరుపై స్థానిక కౌన్సిలర్ పాండు తీవ్ర ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసిన సంఘటన సోమవారం నెలకొంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు ఆస్పత్రిని నడుపుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ కౌన్సిలర్ పాండు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని లోటస్ హాస్పటల్‌లో విధులు నిర్వహిస్తున్న భార్యభర్తలు ఇరువురు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని, సర్కారు కొలువులో ఉంటూనే చట్టవిరుద్ధంగా సొంతంగా ప్రైవేటు ఆస్పత్రిని నిర్వహిస్తున్నారని, కాగా, వారి ప్రైవేటు ఆస్పత్రి భవనానికి సంబంధించి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని, కనీసం ఫైర్ డిపార్ట్‌మెంట్ నిబంధనలు కూడా పాటించడంలేదని ఆరోపించారు. అలాగే అత్యవసర సమయాల్లో వినియోగించే ఎగ్జిట్ సదుపాయం కూడా లేదన్నారు. ఐతే ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే గర్భిణీలు, చిన్నపిల్లల కేసులను దళారుల ద్వారా తమ సొంత ఆస్పత్రికి మళ్లించుకుంటున్నారని, అక్కడ నిరుపేద ప్రజలనుంచి భారీగా ఫీజులు వసూలుచేస్తున్నారని కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, సదరు ఇరువురు వైద్యులు అసలు ప్రభుత్వ ఆస్పత్రిలో విధులకు హాజరవుతున్నారా లేదా కేవలం పేర్లకే ఉద్యోగంచేస్తూ తమ ప్రైవేటు హాస్పటల్‌పై దృష్టిపెట్టారా అనే కోణంలో సమగ్ర విచారణ జరుపాలని కౌన్సిలర్ కోరినట్లు తెలిపారు. ఐతే ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే వైద్యులు ఇరువురు ప్రైవేటు ఆస్పత్రి నిర్వహణపట్ల కలెక్టర్ చర్యలు ఏవిధంగా ఉంటాయోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**- తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తున్న "రాక్‌వుడ్స్" పాఠశాలపై ఫిర్యాదు..:**

జనగామ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి తల్లిదండ్రులను తప్పుదారి పట్టించే పేర్లను ఉపయోగిస్తున్న ప్రైవేటు పాఠశాల అయిన రాక్‌వుడ్స్ పాఠశాలపై జనగామ జిల్లా కలెక్టర్‌కు సోమవారం స్థానిక కౌన్సిలర్ మారబోయిన పాండు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలో రాక్‌వుడ్స్ ప్రైవేటు పాఠశాల ఇంటర్నేషనల్ వంటి పేర్లను వాడుతు తల్లిదండ్రులు, విద్యార్థులలో తప్పుడు అభిప్రాయాన్ని కలిగిస్తున్న సదరు పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల విద్యాశాఖ జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం రాక్‌వుడ్స్ పాఠశాల పక్కన "ఇంటర్నేషనల్ " అనే పేర్లను వాడడం అనుమతించబడదని, అలాగే తెలంగాణ పాఠశాల విద్యాశా సంచాలకుని ఆదేశాల ప్రకారం ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలు అటువంటి పేర్లను ఉపయోగించకూడదని, అలాంటి పదాల వాడకంపట్ల సంస్థ ప్రమాణాలు, అనుబంధాలు, ప్రత్యేక హోదా గురించి తల్లిదండ్రులు, విద్యార్థులలో తప్పుడు అభిప్రాయం కలిగించవచ్చునని పేర్కొన్నారు. పై విషయాలు దృష్టిలో ఉంచుకుని రాక్‌వుడ్స్ పాఠశాలపై తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సదరు పాఠశాలపై తగినచర్యలు తీసుకోవాలని కోరారు.




## ప్రజాసమస్యలు అధికారులు సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**



జనగామ టౌన్, మార్చి 23 ప్రభాతవార్త :

ప్రజాసమస్యలను సంబంధిత శాఖ అధికారులు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించి వారికి సమాచారం అంధించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అధికారులు ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యలని త్వరతగతిన పరిష్కరించి వారికి సమాచారం అందించాలన్నారు. కాగా, ఈనాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 207 వినతులు వచ్చాయని తెలిపారు. ప్రజాసమస్యలకు సంబంధించి వారు సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు చెందిన సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, వివిధ శాఖల అధికారులు, సెక్షన్‌ల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## అర్హులైన రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా నగదు బదిలీ

జనగామ టౌన్, మార్చి 23 ప్రభాతవార్త :



జనగామ జిల్లాలో 2025-26 యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుభరోసా పథకంకింద అర్హులైన రైతుల ఖాతాల్లోకి నగదు బదిలీ (డీబీటీ) విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొదటిరోజు మొత్తం 12మండలాల్లోని 176గ్రామాల పరిధిలో గల 1,79,936 మంది రైతులకు లబ్ధి చేకూరినట్లు పేర్కొన్నారు. ఈ విడతలో మొత్తం 91,99,03,173 (తొంభై ఒక్క కోట్ల తొంభై తొమ్మిది లక్షల మూడు వేల నూట డెబ్బై మూడు రూపాయలు) రైతుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా ఈ ప్రక్రియను ముగించామని, రైతులకు ఈ పెట్టుబడి సాయం వారికి బ్యాంక్‌ఖాతాలో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# మున్సిపాలిటీ నిర్లక్ష్యానికి వ్యర్థాలతో నిండుతున్న ఉప్పలమ్మ దేవాలయం..!

**- హిందూ సేవకుల దేవాలయ శుద్ధి, సంప్రోక్షణ**

జనగామ కల్చరల్, మార్చి 23 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో ఉప్పలమ్మ దేవాలయం తన ఉనికిని, వ్యర్థాలతో నిండిపోయి దేవాలయం తన రూపాన్ని, పవిత్రతను కోల్పోతుందని ప్రముఖ ఆధ్యాత్మిక తత్వవేత్త డాక్టర్. మోహనకృష్ణ భార్గవ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ యంత్రాంగ నిర్లక్ష్యం పట్ల, స్థానికుల వైఖరిపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామ బస్టాండ్ కూడలివద్ద గల ఉప్పలమ్మ దేవాలయాన్ని చెత్తకుప్పగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని అర్చకులు పిట్టల రాములు (శివయ్య) వాపోయారు. వారి సమాచారం మేరకు దేవాలయ శుద్ధి కొరకు హిందూ యువత నడుం బిగించారు. డాక్టర్ మోహనకృష్ణ భార్గవ, చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు, పిట్టల రాములు, తెలకలపల్లి సాయికుమార్ తదితరులు దేవాలయాన్ని చేరుకుని శుద్ధి సంప్రోక్షణ చేపట్టారు. కాగా, పలువురు భక్తులు స్వచ్ఛందంగా శుద్ధికార్యంలో చేయికలిపారు. అనంతరం డా. మోహనకృష్ణ



భార్గవ మాట్లాడుతూ కుట్రపూరితంగా దేవాలయాన్ని కనుమరుగు చేసే విధంగా ఇవన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని, దేవాలయమే కనబడకుండా ఫ్లెక్సీలు కట్టడం, అడ్డంగా కర్రలు పెట్టడం, గేటు ముందు బైకులు పార్కింగ్ చేయడం అందుకు నిదర్శనమన్నారు. మున్సిపాలిటీ యంత్రాంగం కనీసం వ్యర్థాలను తీసే ప్రయత్నం చేయట్లేదని, మురికికాలువలు చెత్తతో నిండిపోతున్న పట్టించుకునే నాథుడే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు సైతం దేవాలయాన్ని కాపాడుకోవాలి, మన కనీస ధర్మంగా శుభ్రత పాటించాలనే భక్తి, ధార్మిక ఆలోచన లేకుండా దేవాలయం ముందే మిగులు వ్యర్థాలు పడేయడం, ఫ్లెక్సీలు కర్రలు ఆలయ ప్రాంగణంలోనే పారవేయడం, ఎంగిలి నీటిని, నూనెలు పారబోయడం, ఎంగిలి టీ కప్పులు ప్లేట్లు కవర్లు విసిరేయడం వంటి అసహ్యకరమైన పనులకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే




మున్సిపల్ అధికారులు స్పందించి మురికికాలువపై పైకప్పు ఏర్పాటు చేయాలని, వ్యర్థాలను ప్రతీరోజు శుభ్రం చేయాలని, ఫ్లెక్సీలు ఎవరు కట్టకుండా చర్యలు తీసుకోవాలని, నోపార్కింగ్ గేట్లు ఏర్పాటు చేయాలని కోరారు. దేవాలయాన్ని , పవిత్రతను కాపాడుకోవడం, అభివృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. దేవాలయ నిర్వాహకులు ది జనగామ లారీ అసోసియేషన్ వారు వెంటనే స్పందించి హోటల్ యాజమాన్యాలను హెచ్చరించారు, అంతేకాకుండా దేవాలయంలో ఇటువంటి సమస్యలు రాకుండా ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. మున్సిపాలిటీ నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు, హిందూ సంఘాలు, దేవాలయ నిర్వహకులు, లారీ అసోసియేషన్ సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

## పదో తరగతి పరీక్షల సరళి పరిశీలించిన కలెక్టర్

రఘునాథపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. సోమవారం రఘునాథపల్లి జెడ్పీహెచ్‌ఎస్, సెయింట్ ఆల్ఫోన్సస్ హెచ్‌ఎస్, సెయింట్ మేరీస్ హెచ్‌ఎస్ పాఠశాలలను సందర్శించి పరీక్షల సరళిని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, సదుపాయాలను, వైద్య శిబిరాన్ని పర్యవేక్షించి, వేసవి దృష్ట్యా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షాకేంద్రాల్లోకి మొబైల్ ఫోన్‌తో లోపలికి ఎవ్వరినీ అనుమతించవద్దని స్పష్టంచేశారు. ఎలాంటిలోటు పాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రహారీగోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్షలు నిష్పాక్షికంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్థంతి వేడుకలు

నర్సంపేట,మార్చి 23,ప్రభాతవార్త

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్,రాజగురు,సుఖదేవ్‌ల 95వ వర్ధంతిని సందర్భంగా చిత్రపటానికి నివాళి అర్పించారు. నర్సంపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్,పార్టీ జిల్లా నాయకులు గట్టి కృష్ణలు మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవులు బ్రిటిష్ వలస పాలన పై తిరుగుబాటు జెండా ఎత్తి విప్లవాగ్ని రగిలించి భారత దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం,సో తుషలిజం, సమ సమాజ స్థాపన కొరకు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా ఈ దేశం కొరకు అర్పించారు.1915 మొదటి లాహోర్ కుట్ర కేసులో కర్తార్ సింగ్ శరభతోపాటు 8 మంది గదర్ వీరులను ఉరి తీశారు. ఈ ఘటన భగత్ సింగ్ ను ఎంతగానో విప్లవ భావాల పట్ల ఆకర్షితులను చేసింది.గద్దర్ పార్టీ అనుశీలన సమితి లాంటి సంస్థ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి



వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నాయి. భగత్ సింగ్,రాజుగురు,సుఖదేవుల ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని కోరారు. మార్చి 23 నుండి 30 వరకు సభలు సమావేశాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు,డివిజన్ నాయకులు మహేష్, ప్రణయ్, చరణ్, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా సత్తి యాడి దేవత వేడుకలు



నర్సంపేట,మార్చి 23,ప్రభాతవార్త

సత్తి యాడి దేవత వేడుకను 22 గ్రామాల భక్తులతో కలిసి ఘనంగా ఊరేగింపుగా డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ నిర్వహించారు.సోమవారం లంబాడీ దేవుళ్ళ ఆచారాలు సంస్కృతి,సంప్రదాయాలు కనుమరుగు అవ్వకుండా నర్సంపేట పరిధిలో ఉండే బంజారా బిడ్డలందరం ఘనంగా నిర్వహించడంతోపాటు సత్తి యాడి పరిసర ప్రాంతాలు రోడ్డు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అదేవిధంగా కనీస మౌలిక వసతులు ప్రభుత్వాలు కల్పించలేకపోతున్నాయి ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం గుర్తించి సత్తి యాడి దేవత వేడుకను అధికారికంగా నిర్వహించాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ వేడుకలో ఏబిఎస్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,తెలంగాణ ఎస్టి కమిషన్ మెంబర్ రాంబాబు, ఏఐడిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, వేలాదిగా భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో విలీన గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం

## -మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానందద్

నర్సంపేట,మార్చి 23,ప్రభాతవార్త

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీలో విలీన గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ అన్నారు.సోమవారం నర్సంపేట మున్సిపాలిటీలో విలీన గ్రామమైన మాదన్నపేట 1వ వార్డును మున్సిపల్ యంత్రాంగంతో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా,స్థానిక వార్డు కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజు సందర్శించారు.1వ వార్డు లోని పల్లె



దవాఖాన,అంగన్వాడి స్కూల్ 1,డంపింగ్ యార్డ్,మహిళా సంఘం బిల్డింగ్,నర్సరీ,క్రీడా ప్రాంగణం,పల్లె ప్రకృతి వనం,నీటి సరఫరా వాటర్ ట్యాంక్ మట్టి రోడ్లును,డ్రైనేజ్ వ్యవస్థను వారు పరిశీలించారు.ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తామనివిలీనమైన గ్రామ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు మరియు పౌర సేవలను సమర్థవంతంగా అందించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తామని,పారిశుధ్యం పట్ల ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని,1వ వార్డు అభివృద్ధి కోసం కావాల్సిన నిధులను గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పొన్నాల నరసింహ,1వ వార్డు అధ్యకులు దండు రవి,ఉపాధ్యక్షులు మారుపాక బిక్షపతి,వార్డు నాయకులు దుర్గా రావు,గంగుల మునిందర్,యూత్ నాయకులు ఆకుల ప్రశాంత్,ఎండి అజీమ్,కేశెట్టి పవన్,మున్సిపల్ అధికారులు పోల్లబోయిన శ్రీనివాస్,నల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

నర్సంపేట,మార్చి 23,ప్రభాతవార్త



ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ మాధురిమా సోమవారం నర్సంపేట మండలం,లక్నపల్లి సెక్టార్‌లోని రామవరం అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం చేశారు.ఇందులో సర్పంచ్, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.సిడిపిఓ పిల్లలు ఆరోగ్యం భద్రత మరియు మాల్ న్యూట్రిషన్‌తో ఉన్న పిల్లలు హౌస్ విజిట్ చేయాలని తెలిపారు.ప్రీ స్కూల్ పిల్లలు ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రంకి పంపించాలి అని తెలిపారు.సామ్ బాబు రిత్విక్ ఏ ఆహార పదార్థాలు తినాలి తగు సూచనలు ఇచ్చారు.తల్లులుకి పోషణ పై అవగాహనా కల్పించాలని తెలిపారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

నర్సంపేట,మార్చి 23,ప్రభాతవార్త

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు.సోమవారం భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా,దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులువారన్నారు.జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం,



స్వాతంత్రం కోసం పార్లమెంటుపై పొగబాంబులతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు.తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు.మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు ,ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలో నూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య సృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు.ఈ దేశంలో కుల,మత,పేద,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.బీజేపీ,మోడీ నిజమైన దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించారు అన్ని,భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు,యువత పోరాడాలనీ ఆయన పిలునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతీ విజయ, బిట్ర స్వప్న ఉదయగిరి నాగమణి, లక్క రాజు, హన్మకొండ సంజీవ, విలియం కెరీ, శివ, నర్సింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : శ్రీధర్

నర్సంపేట,మార్చి 23,ప్రభాతవార్త



ఎలాంటి పక్షపాతం లేకుండా 10 వార్డు అభివృద్ధికి తోడ్పాటు చేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు.10 వార్డు సంజయ్ గాంధీ నగర్ కాలనీలో కొత్త సైడ్ డ్రైనేజీ పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా 10 వార్డు అభివృద్ధికి ఎలాంటి పక్షపాతం లేకుండా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం చేస్తున్నారని అన్నారు.సీపీఎం పార్టీ నుండి 10 వార్డులో గెలిచిన పార్టీలకి అతీతంగా వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే గారు తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు.భవిష్యత్‌లో 10 వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో పాటు వార్డు ప్రజలందరినీ వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

నర్సంపేట,మార్చి 23,ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయం నందు స్వయం సహాయక సంఘాలకు మరియు నర్సంపేట పట్టణ పరిధిలోని 25వ వార్డులోని మహిళలకు సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ తెలంగాణలో మహిళా సాధికారత,ఆత్మగౌరవానికి ఇందిరమ్మ చీరల పంపిణీ నిదర్శనమని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. తెలంగాణలో ఆడబిడ్డలకు సారె,చీర పెట్టడం ఒక సంప్రదాయమని,అందుకే ప్రజా ప్రభుత్వం ఈ పంపిణీకి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఇందిరమ్మ చీరలు కేవలం బహుమతి కాదు,మహిళల ఆత్మగౌరవానికి నర్సంపేట పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేస్తామని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ ,మున్సిపల్



అధికారులు,స్వయం సహాయక సంఘ సభ్యులు,25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు యూత్,నాయకులు పార్టీ శ్రేణులు,25వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరి గడువు పెంచాలి

నల్లబెల్లి,మార్చి 23,ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాల మంజూరీ గడువును మరింత పెంచాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా జిల్లా కలెక్టర్ సత్యసారులకు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. జిల్లాలోని 13 మండలాల్లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు అందించుటకు ఈనెల 24వ తేదీ చివరి తేదీ అని కార్పొరేషన్ ఈడీ ప్రకటించడం జరిగిందన్నారు. వరస ప్రభుత్వ సెలవుల నేపథ్యంలో కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు కులము ఆదాయము నివాస ధ్రువీకరణ పత్రాల కోసం



మండల తాసిల్దార్ కార్యాలయం నుండి సర్టిఫికెట్లు రావడం సమయం పడుతుందని దీంతో దరఖాస్తుదారుల గడువును పొడిగించి ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.ఎస్సీ కార్పొరేషన్ ప్రకటించినటువంటి యూనివర్సిటీ పెంపొందించాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.రేపటితో ముగియనున్న దరఖాస్తుల గడువును మరో 15 రోజులు పెంచాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు. వీరి వెంట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం బిక్షపతి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**జిల్లాలో ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాత వార్తా ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:



జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ ల డ్రైవింగ్‌పై పోలీసుల నిరంతరం నిఘా

**డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్**

చిట్యాల, మార్చి 23 ప్రభాతవార్త :



మైనర్ల డ్రైవింగ్ పై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ మేరకు సోమవారం ప్రత్యేక క్యాంపెనింగ్ నిర్వహించి, పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుపడ్డారు. పట్టుబడిన మైనర్ ల తల్లిదండ్రులకు పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ల డ్రైవింగ్ వల్ల చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారని, తోటి ప్రయాణికులకు సైతం ముప్పు జరిగే ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఎస్ఐ పేర్కొన్నారు. వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు వాహనాలు నడపరాదని, వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, ఇతర ధ్రువీకరణ పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలను నడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. ట్రిపుల్ రైడింగ్ నేరమని, ఇలా నడిపితే చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై 2 హేమలత, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ చంద్రమౌళి, రామకృష్ణ, కానిస్టేబుల్స్ రంజిత్ లాల్ సింగ్, వాహనదారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి**

మొగుళ్లపల్లి, మార్చి 23, ప్రభాత వార్త:



మండలంలో ని మొట్లపల్లి గ్రామంలోని 1,2,3 అంగన్వాడి కేంద్రంలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆళ్ల ముత్యం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆరోగ్యలక్ష్మి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో జరిగే సేవలు గురించి మరియు ఆహార పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య సేవలు మరియు గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలకు చిక్కి ప్యాకెట్స్ , ఇమినైజేషన్ ,పూర్వ ప్రాథమిక విద్య ,విషయాల గూర్చి చర్చించుకోవడం జరిగింది. అనంతరం ఆరు నెలల పాపకి అన్నప్రాసన చేసారు. కమిటీకి చైర్మన్ గా సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి, కన్వీనర్ గా అంగన్వాడి టీచర్, మొత్తం 11 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్స్ వాణి, రమాదేవి, రాధిక ,ఆశా వర్కర్ తల్లులు పాల్గొన్నారు.

## బహిరంగా ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**ఎస్ ఐ సంతోష్ హెచ్చరిక**

చిట్యాల, మార్చి 23 ప్రభాతవార్త :



మండల పరిధిలో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి మండలంలోని బౌసింగ్ పల్లి గ్రామ శివారులో తమ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రోడ్డు పక్కన బహిరంగంగా మద్యం సేవిస్తూ గ్రామానికి చెందిన సలుపుల వేణు, సాదం భాస్కర్ లు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడినట్లు చెప్పారు. వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడంతో వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. చట్ట విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం చేయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం మండల ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

**ఆరుగురు అరెస్ట్ ఎస్సై సతీష్**

చిట్యాల, మార్చి 23 ప్రభాతవార్త:

పేకాట స్థావరాలపై పోలీసులు ప్రత్యేకంగా పెట్టారు. నిరంతరం మెరుపు దాడులు కొనసాగిస్తూ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం మండలంలోని నైన్ పాక గ్రామ శివారులో గు ట్టు చప్పుడు కాకుండా ఆడుతున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రేపాల ప్రభాకర్, రత్న తిరుపతి, వావిళ్ళ బాలరాజు, తుపాకుల రాజకుమార్, కంచర్ల రాజయ్య, కొర్రి బిక్షపతి లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోలంపల్లి సతీష్ తెలిపారు. వారి వద్ద నుండి రూ 2100 నగదు ,52 పేక ముక్కలను



స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట, గంజాయి, గుడుంబా, గుట్కా వంటి సామాజిక రుక్మతులపై నిరంతరం నిఘా పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. యువత పెడదారిన వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోరాదని ఎస్ఐ హితోపలికారు..

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అవగాహనతో కుష్టి వ్యాధి నివారణ

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదనా చారి**

రేగొండ మార్చి 23 ప్రభాతవార్త :



అవగాహన పెంచుకోవడం ద్వారా కుష్టి వ్యాధి కొంతవరకు నిర్మూలన చేయవచ్చునని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదనాచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ సెంటర్లో జాతీయ కుష్టి వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన చారి ప్రారంభించారు. సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మధుసూదనాచారి మాట్లాడారు. జాతీయ కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం ఈనెల 23 నుండి ఏప్రిల్ ఆరవ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు కుష్టి వ్యాధి నివారణ పై ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలకు ఎవరికైనా స్పర్శలేని తెల్ల మచ్చలు, రాగి వర్ణం కల మచ్చలు ఉన్న వాళ్ళని గుర్తించి వారికి తగిన చికిత్స అందిస్తాము అని అన్నారు. ఐదు మచ్చల లోపు గలవారికి ఆరు నెలల చికిత్స, ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉన్నవారికి 12 నెలల చికిత్స అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హిమబిందు, పీఎంవో మల్లయ్య, డిపిఎంఓ ఈర్యానాయక్, సూపర్వైజర్, డిపిఓ చిరంజీవి, ఏఎన్ఎం యాదలక్ష్మి ౣ, ఆశా వర్కర్లు సుభద్ర, స్వప్న, హసీనా బేగం, కోమల, పవిత్ర, జరీనా ప్రజలు పాల్గొన్నారు.

## 26న బహిరంగ వేలం

**సర్పంచ్ తౌటం లక్ష్మి**

చిట్యాల, మార్చి 23 ప్రభాతవార్త:



చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ కు సంబంధించి ఈనెల 26న బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ తౌటం లక్ష్మి ౣ తెలిపారు. ప్రతి సోమవారం జరిగే కూరగాయల వ్యాపారస్తుల నుండి చిట్టీలు వసూలు చేయడం కోసం గ్రామపంచాయతీ పరిధిలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని , ఆసక్తి కలిగిన వారు బహిరంగ వేలంలో పాల్గొన వలసిందిగా సర్పంచ్ కోరారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను గ్రామపంచాయతీ బోర్డులో అంటించడం జరిగిందని సర్పంచ్ తౌటం లక్ష్మి ౣ తెలిపారు.

## బేటి బచావో భేటీ పడావో కార్యక్రమంలో మహిళలకు ఉచిత కంప్యూటర్ కోచింగ్ శిక్షణ

భూపాలపల్లి రూరల్, మార్చి 23, ప్రభాతవార్త :

బెటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉచిత కంప్యూటర్ కోచింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి తెలిపారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన యువతులు మరియు మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడుతుంది. శిక్షణ పూర్తయ్యాక ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుందని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో పాటు 9848920828 నంబర్కు సంప్రదించి 26 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ జయశంకర్ భూపాలపల్లి అధికారి మల్లీశ్వరి ప్రకటనలో తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# రైతే దేశానికి వెన్నుముక

**-రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాం**

**-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రైతు దేశానికి వెన్నుముక అని రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు రాములునాయక్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమిషన్ సభ్యులు రాంబాబునాయక్‌లు అన్నారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బి విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వరి పంటనే కాకుండా వాణిజ్య పంటలవైపు రైతులను మళ్లించే విధంగా అవగాహన కల్పించి అధిక లాభాలు కలిగిన ఆయిల్‌ఫామ్, అంతర్‌పంటలు వేయడం ద్వారా రైతులు మరింత ముందుకు సాగుతారన్నారు. మానుకోట జిల్లాలో సారవంతమైన నేలలు ఉన్నాయని, అందుకు తగిన విధంగా పంటలు వేయాలని హార్టికల్చర్, అగ్రికల్చర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గడ్డి మందు నివారణ కోసం మంత్రులను కలసి విజ్ఞప్తులు చేయడం జరిగిందన్నారు. రైతులకు రైతు భరోసా, రైతుభీమా, పెట్టుబడి సాయం, సన్నవడ్లకు 500బోనస్ తదితర అనేక పథకాలు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ బహుజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అధిక మోతాదులో ఎరువులు, ఫర్టిలైజర్స్ వినియోగిస్తే భూమి సారవంతాన్ని కోల్పోవడం జరుగుతుందని, తగిన మోతాదులో మాత్రమే ఎరువులును వాడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటి సభ్యుల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయాలను మంజూరు చేయడం జరుగుతుందని, నిత్యం వారికి అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిఏఓ సరిత, డిహెచ్ఎస్ఓ మరియన్న, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఎంవో జగదీష్, ఏడిఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి23,ప్రభాతవార్త:



భారతదేశ అమరవీరుడు భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం దేశానికి అవసరం అన్నారు. రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రో జురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతున్నారని భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చుంచు శ్రీశైలం, రాచకొండ ఉపేందర్, బిక్షపతి, రామలింగారెడ్డి, విష్ణువర్ధన్, అంజయ్య, బాబురావు, శ్రీనివాస్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, నరేష్, రఫిక్, శ్రీనివాస్, రమేష్, జబర్‌లాల్, విజయరాజ్, మోహన్, ప్రకాష్, సుజాత, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి23,ప్రభాతవార్త:




ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. బిల్లుల విడుదలకై ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కంకరబోడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ విద్యాకమిషన్ సూచించిన 18శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలన్న సిఫారసులను సైతం బుట్టదాఖలు చేయడం శోచనీయం అన్నారు. పిఆర్‌సి ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని, రిటైర్డ్ ఉపాధ్యాయుల పెన్షనరీ ప్రయోజనాలను ఏకమొత్తంలో విడుదల చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి 2003డిఎస్సి ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యారంగంలో కాంట్రాక్ట్ టీచర్ల విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపురం బిక్షపతి, సోమయ్య, రమ, మాధవి, ఫాతిమా, ప్రసాద్, వినీల ప్రియదర్శిని, శకుంతల, తిరుమలయ్య, సునిత, ప్రసాద్, నాగరాజు, నిర్మల, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళులు

గార్ల,మార్చి23,ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా సోమవారం మండలకేంద్రంలో విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకుడు మాలోతు శాంతికుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో వారు ప్రాణత్యాగం చేసి దేశానికి స్వేచ్ఛ సాధించడానికి మార్గం చూపారన్నారు. చిన్నవయసులోనే దేశభక్తి భావంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యార్థులు మంచి విద్యతోపాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. అమరవీరుల ఆశయాలు ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి త్యాగాలు ఎప్పటికి మర్చిపోలేమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రవి, తేజిత్, కుమార్, తిరుమలేష్, సలీం, ఈశ్వర్, రవిచంద్ర, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఖజానా శాఖ హ్యాండ్‌బుక్, డైరీ విడుదల

మహబూబాబాద్ టౌన్,మార్చి23,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో సోమవారం శాఖ హ్యాండ్‌బుక్, డైరీ-2026 ఖజానా శాఖ జిల్లా అధికారి వి.సత్యనారాయణ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాండ్‌బుక్‌లో ట్రెజరీ ఉద్యోగులకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, విధానాలు, అవసరమైన సమాచారం క్రోడీకరించినట్లు తెలిపారు. ఈ పుస్తకం ఉద్యోగుల పనితీరును మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మహ్మద్ రఫీ, కార్యదర్శి కొప్పు ప్రసాద్, వెంకన్న, ట్రెజరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బయ్యారంలో మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్

బయ్యారం,మార్చి23,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం మెగా హెల్త్‌క్యాంపును బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతి ప్రారంభించారు. ఈ స ందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలకు సంబంధించిన పరీక్షలు, అలాగే రక్తపోటు, షుగర్‌పరీక్షలు, క్షయ పరీక్షలు తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమ, ఫార్మసిస్ట్ రామనర్సయ్య, జయరాం, కిషన్‌నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రేణుక, సూర్యనారాయణ, నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

## హుస్సేన్‌నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు

బయ్యారం,మార్చి23,ప్రభాతవార్త:



జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చునాయక్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బయ్యారం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ పరామర్శలో నాయిని ఇంద్రారెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, నాయకులు ఆడెపు జై, నరేష్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి23,ప్రభాతవార్త: అంగన్వాడీ, హెల్పర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో డెబ్బైవేల మంది అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ గత 50ఏళ్లుగా పేద ప్రజలకు సేవలందిస్తున్నారని ఇప్పటి వరకు తమకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించలేదన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. అంగన్వాడి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టామని, తమకు కనీస వేతనం ఇరువైఆరు వేలు ఇవ్వాలని, ప్రీ ప్రైమరి విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని, మే నెలలో సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుమ్మరికుంట్ల నాగన్న, దుర్గారావు, తిరుపతమ్మ, సులోచన, జ్యోతి, లలిత, ఉమ, సంధ్య, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.



# పనికి తగ్గ పారితోషకాలు వద్దు ఉద్యోగ భద్రత కల్పించాలి

**సిఐటియు**

ఇనుగుర్తి, మార్చి 23, ప్రభాతవార్త: ఆశా వర్కర్లకు పనికి తగ్గ పారితోషకాలు కాకుండా, నెలకు రూ. 18 వేల కనీస వేతనం చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల స్వరూప, రాధల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జయరాజు మాట్లాడుతూ.. ప్రజారోగ్య వ్యవస్థకు ఆశా వర్కర్లు వెన్నెముక అని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. వారి సమస్యలను పరిష్కరించడంలో మాత్రం నిరక్ష్యం వహిస్తున్నాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ. 18 వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలోనైనా అందరికీ వేతనాలు వచ్చేవని, ఇప్పుడు కొద్దిమందికి మాత్రమే అకౌంట్లలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎం. రమ, సిహెచ్. శ్రీలత, బి.వి. లక్ష్మి , జి. రమ, జి. లలిత, కె. మంజుల, ఎం. సుజాత, బి. కవిత, ఎ. రజిత, ఎస్. సునీత, ఎస్. బుజ్జి, ఎల్. సునీత, ఎన్. మల్లికా, బి. విజయ, వి. లలిత, వి. సునీత, జె. జ్యోతి, ఎం. జ్యోతి, మహేశ్వరి, బి. శోభా, బి. పద్మ, పి. రజిత, ఎం. ఆశ తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**-తహశీల్దారు నాగరాజు**

బయ్యారం,మార్చి23,ప్రభాతవార్త:




బయ్యారం మండలంలోని వాగులలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దారు నాగరాజు తెలిపారు. సోమవారం మండలంలోని సుద్దరేవు, కోయగూడెం గ్రామ పరిసర ప్రాంతాల్లో పాకాల, మసివాగు కలిసే చోట అక్రమ ఇసుక తోలకాలు జరుగకుండా జెసిబి సహాయంతో ట్రెంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సందీప్, జిపిఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతులకు, ఇటుక వ్యాపారులకు నష్టం

బయ్యారం,మార్చి23,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో రాళ్ల వర్షం కురువడంతో వరి, మామిడి, మొక్కజొన్న పంట నెలవాలి తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. నామాలపాడు, కొత్తపేట పంచాయతీ పరిధిలో చిన్న తరహా ఇటుక బట్టీల కల్లాలలోని ఇటుక తడిసి ముద్దయినట్లు వాపోయారు. ఈ అకాల వర్షంతో ఇటుక వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా వెంకటరామ నరసయ్య ఎంపిక

నర్సింహులపేట మార్చి 23 ప్రభాత వార్త

మండల కేంద్రంలో సోమవారం ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా ఎర్ర వెంకటరామ్ నరసయ్య ఉపాధ్యక్షుడిగా ఆకుతోట నరేష్ కోశాధికారిగా అలవాల నవీన్ ప్రధాన సలహాదారులుగా నరేష్ ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకట్రామ్ నరసయ్య మాట్లాడుతూ తన ఎంపిక కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ సభ్యుల పరిష్కార సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

**టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి విష్ణువర్ధన్ రెడ్డి**

నరసింహులపేట మార్చి 23 ప్రభాత వార్త




ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే నిరసన ప్రదర్శన కార్యక్రమమును జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించి పిఆర్సి ఫిట్మెంట్ వెంటనే ప్రకటించి రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలు విడుదల చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి 23 డిఎస్సి టీచర్లకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు పై డిమాండ్ల పరిష్కార సాధన కోసం తలపెట్టె నిరసన కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు వై క్రాంతి కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ వెంకన్న నరసింహారావు యాకన్న మోహన్ బాలాజీ శేఖర్ రాజు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డల ఆకలిపై గరికపాటి వ్యాఖ్యలు సరికాదు

**సామాజిక కార్యకర్త బిరెడ్డి రమేష్**



బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 23

పేద బిడ్డల ఆకలిపై గరికపాటి నరసింహా రావు అహంకార పూరిత వ్యాఖ్యలు సరికాదని సామాజిక కార్యకర్త బిరెడ్డి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల ఆకలి తీర్చే మధ్యాహ్న భోజనం పథకంపై నరసింహా రావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు.పేద విద్యార్థులు కేవలం అన్నం కోసమే బడికి వస్తున్నారని,ఇది వారిని సోమరులుగా మారుస్తుందన్న అర్థం వచ్చేలా మాట్లాడటం అక్షర అహంకారమేనని మండిపడ్డారు. ప్రవచనాల వేదికల మీద నీతులు చెప్పే గరికపాటికి క్షేత్రస్థాయిలో పేదరికం అంటే ఏంటో తెలుసా అని ప్రశ్నించారు.వేలాది మంది పేద,దళిత, గిరిజన బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం ధర్మం అనిపించుకోదని హితవు పలికారు.మధ్యాహ్న భోజనం అనేది కేవలం అన్నం పెట్టే కార్యక్రమం కాదని,అది విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కల్పిస్తున్న ఒక గొప్ప సామాజిక భరోసా అని స్పష్టం చేశారు. ఈ పథకం వల్లనే ప్రభుత్వ బడుల్లో హాజరు శాతం పెరిగి,అక్షరాస్యత రేటు మెరుగుపడిందని గుర్తు చేశారు. గరికపాటి తన మాటలను వెనక్కి తీసుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు.

## వచన కవిత పోటీల్లో మెరిసిన ఉపాధ్యాయుడు

నరసింహుల పేట మార్చి 23 ప్రభాత వార్త



మండల కేంద్రానికి చెందిన దోమల యాకస్వామి దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో తెలుగు బాషా ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 22న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా తాను రాసిన గొంగళి పురుగు కవితకు గాను ప్రశంసా పత్రం అందుకున్నారు.కవి సంధ్య సాహిత్య సంస్కృతిక సంస్థ యానం హైదరాబాద్ ఆధ్వర్యంలో భాషా సంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ కవితా దినోత్సవంలో భాగంగా కవి సంధ్య సుధామ సంయుక్త నిర్వహణకులు తాను రాసిన గొంగళి పురుగు కవితను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ రచయిత్రి శీలా సుభద్ర దేవి,కవి సంధ్య అధ్యక్షులు శికామణి, సుధామ, ప్రముఖ జర్నలిస్ట్ యార్లగడ్డ రాఘవేంద్ర రావులు సన్మానించి ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తోటి ఉపాధ్యాయుల ఆయనకు అభినందనలు తెలిపారు.

## దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 55 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో అందిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించ నున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని సూచించారు.దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , ఆర్డీఓ హరికృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త**



మండలంలోని వెంగంపేట గ్రామంలో నూతనంగా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గుగులోతు జవహర్, కట్ల విష్ణు మాట్లాడుతూ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక సహకారంతో ఈ సీసీ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో భూపతి పేట సర్పంచ్ భూక్య హేమ, కుందూరు శోభన్ రెడ్డి, బొడ్డు సూర్యనారాయణ, రాఘవరెడ్డి, దుర్గయ్య, ఈర్యా తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**గూడూరు, మార్చి 23, ప్రభాతవా ప్రభాతవార్త.**

ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండలంలోని ఆశ వర్కర్లు సోమవారం గూడూరులో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించి ప్రభుత్వానికి తమ డిమాండ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశ కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరించిన రేవంత్ రెడ్డి

**మార్చి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: సోమవారం హనుమకొండ అశోక జంక్షన్లో డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యాశాఖకు తీవ్ర అన్యాయం చేశారని విద్యాశాఖ బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం నామమాత్రపు కేటాయింపులే కేటాంచడాన్ని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు, కొఠారి కమిషన్ ఆధారంగా రాష్ట్ర బడ్జెట్లో కనీసం 30!! నిధులు కేటాయించాలని కమిషన్ తెలియజేసింది, దాన్ని గాలికి వదిలేసి, డొంక తిరుగుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక నామమాత్రపు నిధులను 26,674కోట్లు అనగా బడ్జెట్ లో 8.22శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ చేతులు దులుపుకుందని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గత పాలకుల వలే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నమే చేస్తున్నదని, ఇప్పటికే రాష్ట్రములో దాదాపు ఎనమిది వేల కోట్ల ఫీజు రీంబుర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు ప్రభుత్వాలు విడుదల చెయ్యకుండా విద్యార్థుల పై చదువులకు ఆటంకం కలిగిస్తూ ప్రస్తుత బడ్జెట్లో విద్యారంగానికి నామమాత్రపు కేటాయింపులే కేటాయించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై కాపట ప్రేమను చూపిస్తుందనీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పునాధుల కోసం బడ్జెట్ ను సవరించి వెంటనే విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని యెడల విద్యారంగ పటిష్టత కోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామనీ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజ్ కుమార్, కమల్, వంశీ, సంపత్, రాజేష్, భానుప్రతాప్, లావణ్య, సృజన, రమ్య, అంజలి, అక్షి త, నాగేశ్వరీ, శివానీ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ రాజ్,, గురు సుక్కు దేవ్ ల వర్ధంతి

**... కేసముద్రం మార్చి 23 ప్రభాతవార్త.....**

కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామంలో ఎం సిపిఐ యు ఏ ఐ సి టి యు ఏఐఎఫ్డి వై ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ష హిద్ భగత్ సింగ్ ఆశయస్ఫూర్తితో యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం ప్రపంచ శాంతి కోసం పోరాడాలని ఆయన యువకులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు వలసవాదుల పాలన అంతం కావాలని,సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తూ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కోసం ఉద్యమించి ఉరితాడును మాలగా స్వీకరించి మా జీవితాలు సిద్ధాంతాల కన్నా గొప్ప కాదు బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టాలని దేశం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు,!సుఖదేవ్ లు మరణించి నేటికి 95 సంవత్సరాలు అని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదులు తమ మార్కెట్ ల విస్తీర్ణం కోసం, తమ ఆధిపత్యం కోసం సహజ వనరులను దోచుకోవడానికితమను ఎదిరించిన వారిని ప్రశ్నించిన దేశాల మీద యుద్ధాలు చేస్తున్నాయని ఇజ్రాయిల్ లు సమిష్టిగా ఇరాన్ దేశం మీద యుద్ధం చేయడం మూలంగా మానవాళి నష్టం జరుగుతుందని ఇటువంటి యుద్ధాలను చప్రపంచ శాంతి కావాలని ఒక దేశ సార్వభౌమాధికారం మీద ఇంకొక దేశం దాడి చేయకూడదు అని యువత పోరాడాలని ఆయన అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యోగ,ఉపాధి, ఉచిత విద్య,ఉచిత వైద్యం కోసం ఉద్యమాలు చేయాలని ఆయన యువతీ,యువకులకు పిలుపునిచ్చారు,ఈ పోరాటాలే భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ లకు నిజమైన నివాళులని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:పలుస సంపత్, బట్టు మురళి, సకినాల నరేష్, ఎండి షబ్బీర్,ఉపేందర్, కంచ కుమారస్వామి, బిజి గే సురేష్, మరుపాల కుమార్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు




## పనికి తగ్గ పారితోషకాలు వద్దు.

**కేసముద్రం మార్చ్ 23 ప్రభాతవార్త....**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షు రాలు కొండేటి విజయ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య వ్యవస్థకు ఆశా వర్కర్లు వెన్నెముక అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుకుంటున్నారు తప్ప వారి సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కు వస్తే ఆశా వర్కర్స్ కు నెలకు కనీస వేతనం రూ. 18 వేల రూపాయలు ఇస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలోనైనా ఇచ్చే వేతనాలు ప్రతి నెల నెల వారి వారి ఖాతాలో జమ అయ్యేవని కానీ ఇప్పుడు కొద్దిమంది ఆశా వర్కర్లుకు మాత్రమే వేతనాలు పడుతున్నాయని అందరికీ వేతనాలు అందడం లేవని అన్నారు. పనికి తగ్గ పాలతోష కాలు కాకుండా ప్రతి ఒక్కరి అకౌంట్లో వేతనాలు జమ చేయాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు ఉద్యోగ భద్రతతో పాటు నెలకు కనీస వేతనం రూ.18000 వేలు ఇవ్వాలని, బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రతి నెల 5వ తారీఖు లోపు ఆశ వర్కర్ల అందరికీ వేతనాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సీనియార్టీ ప్రతిపాదికన ఆశా వర్కర్లను ఏఎన్ఎం పోస్టుల్లో పదోన్నతి కల్పించాలని కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడులను రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించి పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్నాలో కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాగంటి కిషన్, రైతు సంఘం నాయకులు బొబ్బల యాకూబ్ ఆశ వర్కర్స్ ,కే పూలమ్మ కె నాగమణి జి కోమల పి స్పందన పి సువర్ణ ఎం రామ ఎం సరిత ఎ సుజాత బి జ్యోతి కే శిరీష ఎన్ అనిత ఏ దేవేంద్ర ఎ మల్లేశ్వరి కే అలీమా బి శారద పి సునీత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







## ఎహెచ్ ఎస్ బాలుర హాస్టల్ ను సందర్శించిన టిడబ్ల్యూ ఏటిడిఓ భాస్కర్



**గంగారం మర్చి 23,ప్రభాతవార్త**

గంగారం మండలం మడగూడ బాలుర ఆశ్రమ పాఠశాల ను ఏటిడిఓ భాస్కర్ సోమవారం సందర్శించి, పాఠశాల పరిసరాలను వంట గదులును పరిశీలించి వంట వాళ్ళకు పరిశుభ్రత గురించి పలు సూచనలు చేశారు. తదనంతరం స్టాక్ రిజిస్టర్స్ స్టాఫ్, హాజరు రిజిస్టర్ , హెల్త్ రిజిస్టర్ లను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి రాంమూర్తి , డిప్యూటీ వార్డెన్ జెజ్జరి లక్ష్మి మ నర్సు తదితరులు పాల్గొన్నారు .

## అంబులెన్స్ తనిఖీ

**గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో అందుబాటులో ఉంచిన 108 అంబులెన్స్ ను జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడి అంబులెన్స్ ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్ లో ఉన్న మందులు, రికార్డులను పరిశీలించారు. వేసవిలో అంబ ులెన్స్ లో అందుబాటులో ఉంచాల్సిన మందుల గురించిసిబ్బంది హనుమంతు, ప్రశాంత్, లలిత, నాగరాజు, రామ్ కుమార్ లకు పలు సూచనలు చేశారు.

## హుస్సేన్ నాయక్ కు ఎంపీ పరామర్శ

**గూడూరు, మార్చి 23, ప్రభాతవార్త**



పితృవియోగానికి గురైన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ సోదరులను మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చు నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఎంపీ వెంట గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ చంటి స్వామి, మరియు మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**గూడూరు, మార్చి23, ప్రభాతవార్త**

గూడూరు మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు బానోత్ భాస్కర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. మొక్కజొన్న పంట చేతికి వచ్చినప్పటికీ మండలంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంపై రైతులు ఆందోళనలు చెందుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు జాప్యం చేయటంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు, మధ్య దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని, రైతుల ఇబ్బందుల దృష్ట్యా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజావాణి ధరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభావార్త:**



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్ లతో కలసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని శనిగపురం గ్రామానికి చెందిన ఉప్పలయ్య తనకు గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్లలో భూమిని ఆన్‌లైన్ చేసి తనకు కొత్త పట్టా పాస్‌పుస్తకం ఇప్పించాలని కోరారు. మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన వెంకటాద్రి 2023లో ప్రమాదం జరిగి కుడికాలు, చేయి విరిగిందని తనకు సదరం ద్వారా జారీ చేసిన సర్టిఫికేట్ ద్వారా వికలాంగ పెన్షన్ ఇప్పించాలని కోరారు. గార్ల మండలకేంద్రానికి చెందిన సుందర్ తాను పుట్టుకతోనే వికలాంగుడని, కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని తనకు గార్ల మండలకేంద్రంలో సిఎస్‌సి కేంద్రానికి అనుమతి ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 146ధరఖాస్తులు రాగా వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, జెడ్పిసీఈవో పురుషోత్తం, కలెక్టరెట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, ఆయా విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఎక్కడ ? ఆధునీకరణలో ఆలస్యం ఎందుకు?

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ టౌన్ ప్రభాతవార్త :**



వరంగల్ ప్రాంత యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య సోమవారం లోక్‌సభలో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. తెలంగాణలో ఐటీఐలు, ఎన్‌ఎస్‌టీఐల స్థితిగతులు, ఆధునీకరణలో ఉన్న లోపాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా వరంగల్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఆధునిక సాంకేతిక శిక్షణ అందుతున్నదా అనే అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకువచ్చారు. ఆధునిక నైపుణ్యాలపై దృష్టి ఎక్కి? తి, గ్గి శిక్షణపై ప్రశ్నలుయువతకు ఉపాధి అవకాశాలు పెంచాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీ, రిన్యూవబుల్ ఎనర్జీ, 3డీ ప్రింటింగ్ వంటి రంగాల్లో శిక్షణ విస్తరణ అవసరమని ఎంపీ స్పష్టం చేశారు. పరిశ్రమలతో భాగస్వామ్యాలు, ట్రైనర్ల నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లపై కేంద్రం తీసుకున్న చర్యలను వివరించాలని కోరారు. నేటి మార్కెట్ అవసరాలకు సరిపడే కోర్సులు అందుతున్నాయా అనే ప్రశ్నను కూడా ముందుకు తెచ్చారు. సంఖ్యలు ఉన్నా.. కొత్త సంస్థలపై నిశ్శబ్దం ఎందుకు?కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానంలో తెలంగాణలో 301 ఐటీఐలు పనిచేస్తున్నాయని, వరంగల్‌లో 30 ఐటీఐలు ఉన్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మంది శిక్షణ పొందగా, వరంగల్‌లో 11,754 మంది శిక్షణ పొందినట్లు వెల్లడించారు. అయితే కొత్త ఐటీఐలు లేదా ఎన్‌ఎస్‌టీఐల స్థాపనపై ఎలాంటి ప్రతిపాదనలు లేవని చెప్పడం గమనార్హం. కేంద్ర నిరక్ష్యమా? వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కావాలివరంగల్ అభివృద్ధికి కేంద్రం నుంచి తగిన మద్దతు అందడం లేదని ఎంపీ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. పీఎంసేతు పథకం పేరుతో అభివృద్ధి జరుగుతోందని చెప్పినా, కొత్త సంస్థల కేటాయింపులో నిరక్ష ్యం ఎందుకని ప్రశ్నించారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించేందుకు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, వరంగల్‌ను నైపుణ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని కేంద్రాన్ని కోరారు.

## ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**వరంగల్ సిటి మార్చి23 ప్రభాతవార్త**



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను విజయ వంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లోని వరంగల్ తూర్పు,నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 59.47 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు జాబితాలను అందించని రాజకీయ పార్టీల ప్రతినిధులు తక్షణమే అందించాలని ఆదేశించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు ఉమారాణి,సుమా, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ రంజిత్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**వివిధ శాఖల కు గదుల కేటాయింపు**

**ప్రణాళిక సిద్ధం చేయాలి**

**వరంగల్ సిటి మార్చి23 ప్రభాతవార్త**

నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్‌లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్లో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని కలెక్టర్ సందర్శించారు. నిర్మాణం పనులు పూర్తయిన నేపథ్యంలో వివిధ శాఖలకు గదుల కేటాయింపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్ని శాఖలు ఒకేచోట సమన్వయంతో పనిచేసే విధంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేసి కార్యాలయాలను వినియోగానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, రోడ్లు భవనాల శాఖ జిల్లా అధికారి రాజేందర్, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో వినతులు స్వీకరణ

**సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ సిటి మార్చి23 ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజావాణి లో ప్రజలు సమర్పించిన వినతి పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరంసంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కి మొత్తం 127 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కారించాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖకు, అలాగే సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు పరిష్కరించుతూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, ప్రజావాణి కి హాజరైన దరఖాస్తుదారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి ్మ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు**

**బీజేపీ మండల అధ్యక్షులు కొంగర రవి**

**గీసుగొండ ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనను ప్రశ్నిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్. రామచంద్రరావు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపును అడ్డుకోవడంఅప్రజాస్వామికమని గీసుగొండ మండల బీజేపీ అధ్యక్షులు కొంగర రవి అన్నారు . పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఆశచూపిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహాలక్ష్మి ్మ పథకం కింద మహిళలకు నెలకు ..2500 నగదు సాయం, పెళ్లి ఐనా ఆడపిల్లలకు తులం బంగారం, నిరుద్యోగ యువతకి 4000, చేయూత పెన్షన్లు , అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు చేయడం, కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ అరెస్టులు మానుకొని, ప్రజలను వంచించకుండా ఆరు గ్యారంటీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.



# అంకెల గారడి బడ్జెట్ బురిడి కొట్టింది

## - బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్



**దేవరుప్పుల, మార్చి 23 ప్రభాతవార్త :**
2026-27 బడ్జెట్ అంకెల గారిడీఅని, అభయహస్తం కాదు భస్మాసుర హస్తం అయ్యిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ అన్నారు. సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభయహస్తంలో ఆరు గ్యారెంటీలు, 13పథకాలు, ఫోర్ట్వంటి హామీలు ఉన్నాయన్నారు. దీంతో పాటు బీసీ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లు అమలుకాకపోగా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ సగంమందికి కూడా కాలేదన్నారు. మహిళలకు ఫ్రీబస్సు పెట్టి మగవారికి డబల్రేట్లు చేసి దోచుకుంటున్నారన్నారు. వీటన్నింటికీ ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఎదురుచూడగా మొండిచేయి చూపించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాలువల్లో నీళ్లు లేక చేతికి వచ్చిన పంట ఎండిపోయి రైతన్నలు అరిగోసలు పడుతున్నారన్నారు. కాకమ్మ కథలు చెప్పి, దొంగ ఫోర్ట్వంటి హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి ఎవరిని పట్టించుకుంటున్నారన్నారు. మొన్న జరిగిన వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు ఒకకోటి రూపాయలు నిధులు విడుదల చేశారని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఆ జాతరలో కనీస వసతులు ఉన్నాయా లేదా అని కూడా ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైన పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే అమలేయ్యేటట్టు చూడాలని, అభివృద్ధి ఆపిన వాళ్ళు ఓట్లను అడిగే అర్హత కోల్పోతారని హెచ్చరించారు. తప్పుడు విధానాలు ఇలాగే కొనసాగుతే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వమల్లేశం, చింత రవి, కొల్లూరు సోమయ్య, సుడిగెల హనుమంతు, కూతాటి నరసింహులు, మల్లిపెద్ది శ్రీనివాసరెడ్డి, కారు పోతుల బిక్షపతి, తోటకూరి కిష్టయ్య, కారు పోతుల యాదగిరి, జోగు సోమనర్సయ్య, బానోతు నవీన్ పాల్గొన్నారు.

# అమ్మోరు దయతో అంతా సుభిక్షంగా ఉండాలి

## -మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్





**నల్లబెల్లి,మార్చి 23,ప్రభాతవార్త**
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి బంజారా దేవత ఉమా సత్తి యాడి అమ్మోరి దయతో అంతా సుభిక్షంగా ఉండాలని కోరినట్లు మహబూబాద్ ఎంపీ కోరిక బలరాం నాయక్,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. చరిత్ర పుటాలలో నిలువుటద్దంగా కొలువుదీరిన నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో కొలువుతీరిన బంజారాల ఆరాధ్య దేవత ఉమా సత్తిగాడి దేవాలయంలో జరుగుతున్న జాతర సోమవారం అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమానికి మహౌబాద్ ఎంపీ బలరాం నాయక్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నేరుగా హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యే, మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన ఉమా సత్తి ఆడి దేవాలయ జాతర లో ప్రజలు సుభిక్షంగా ఉండి పాడిపంట సమృద్ధిగా ఉండడంతోపాటు శిశువు పశువు ఆరోగ్యంగా ఉండాలని ఆ ఉమాదేవిని కోరినట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలో దేవాలయం వరకు 2007 సంవత్సరంలో జరిగే పూజకు ముందుగానే సిసి రోడ్డునిర్మాణం చేపడతామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి హామీ ఇచ్చారు, ఉమా సత్తియాడి దేవాలయ అభివృద్ధికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని మోబాద్ ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.ముందుగా జాతరకు చేరుకున్న ఎమ్మెల్యే ఎంపీలకు స్థానికులతో పాటు భక్తులు ఘన స్వాగతం పలికారు. వీరి వెంట జెడ్పి సీఈవో రామ్ రెడ్డి. నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలవాయి శ్రీనివాస్. తాసిల్దార్ ముప్పుకృష్ణ. దేవాలయ నిర్వాహకులు స్థానిక భక్తుల తో పాటు పరిసర గ్రామాల భక్తులు. సుమారు 600 మంది పాల్గొన్నారు.

## వెలుగుయూత్ తరపున పాఠశాల గోడకు పెయింటింగ్

**రఘునాథపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి రైల్వేస్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గల గోడకు పెయింట్వేసి, జ్ఞానాన్నిపెంచే విధంగా వాటిపై చిన్నపిల్లలు చూసి నేర్చుకునే లేఖనం చేయవలసిందిగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెలుగుయూత్ వారిని కోరగా అదే స్కూల్లో చదువుకున్న వెలుగుయూత్ సభ్యులు వరదాడి అఖిల్, వరదాడి కళ్యాణ్ స్వయంగా పెయింట్ వేశారు. కాగా, సభ్యుడు పల్లపు మురళి, కోశాధికారి మహమ్మద్ పాషా, గండికోట సాంబ, అధ్యక్షులు గండికోట రవీందర్ అందుకు కావలసిన పెయింట్కు అయిన ఖర్చుని అందచేశారు. చిత్ర లేఖనానికి ఎవరయినా ముందుకువచ్చి ప్రోత్సహించగలరని కోరారు.

## అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

**బచ్చన్నపేట, మార్చి 23 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరుహామీలను అమలు చేయకుండా అబద్దాలతో పాలన కొనసాగిస్తుందని, వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేస్తూ సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులు, ఎన్నిచేసినా ప్రజల తరఫున ఉద్యమాలు ప్రజాపోరాటాలు చేపడుతామన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటన అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## బుగులు వేంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు
## - రూ.4.66లక్షల ఆదాయం



**చిల్పూర్, మార్చి 23 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈసందర్భంగా జనవరి 7వ తేదీనుంచి సోమవారం (75రోజులు) వరకు గాను హుండీ లెక్కింపులో రూ.4.66లక్షల ఆదాయం లభించినట్లు, అలాగే ఇంగ్లాండ్కు చెందిన 10పౌండ్స్ ఒక నోట్ వచినచందని, తెలిపారు. కార్యక్రమంలో కొడ్వటూరు దేవాలయంకు చెందిన ఈవో పర్యవేక్షణ అధికారిగా వంశీ, ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కే. మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు, రంగాచార్యులు, ఆలయ సిబ్బంది, ఇండియన్ బ్యాంక్ మల్కాపూర్ శాఖ అధికారులు, శ్రీరాజరాజేశ్వర సేవసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వీఎస్ఆర్నగర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**బచ్చన్నపేట, మార్చి 23 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా భాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈసందర్భంగా అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ రేణుక అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవోగా మోతే విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయులుగా లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయురాలిగా కలియ సిరి, నాగుల భవ్య, డ్రిల్ మాస్టర్గా యశ్వంత్ బాబు భాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస్యం కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, బాగా చదివి భవిష్యత్లో ప్రయోజకులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక కమలాకర్, ఉపాధ్యాయులు రాజేందర్ కుమార్, అంగన్వాడీ టీచర్ హాజీర, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రుల కళ్యాణానికి ఆహ్వానం



**బచ్చన్నపేట, మార్చి 23 ప్రభాతవార్త :**
శ్రీ సీతారామచంద్రుల కల్యాణానికి అందరిని ఆహ్వాస్తున్నట్లు బచ్చన్నపేట మండలం గంగాపురం గ్రామ సర్పంచ్ జిల్లెల్ల భాస్కర్ రెడ్డి తెలిపారు. గంగాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ జిల్లెల్ల భాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద శ్రీ సీతారామచంద్రుల లగ్నపత్రిక పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జిలుకర కుమారస్వామి, దేవాలయ పూజారి బొల్లాసాయి చరణ్, వార్డు సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ను కలిసిన మేకలగట్టు గ్రామపాలకవర్గం




**రఘునాథపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి నూతన తహసిల్దార్ను సోమవారం మేకలగట్టు గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల రవి, ఉపసర్పంచ్ పండుగ హరీష్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉడుత సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మారబోయిన కనకరాజు, జేరిపోతుల చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు. నూతన ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రఘునాథపల్లి మండల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీఇచ్చారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగస్వాములు కావాలి

**-మూడు నెలల రేషన్ పంపిణీకి సర్వం సిద్ధం...**

**-నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు..**

**-కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు**

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



కాటారం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండలంలోని రేషన్ డీలర్లు, జీపీఓలు, గిర్ధావరి, నాయబ్ తహశీల్దార్‌లతో సమీక్షా సమావేశంను నిర్వహించినట్లు కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు తెలిపారు. ఈసందర్భంగా 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో డీలర్ల పాత్రను వివరించారు. బియ్యం పంపిణీలో లబ్దిదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చేడాలన్నారు. ప్రభుత్వం నిర్ణఇంచిన టైమ్ టేబుల్ ప్రకారం ఖచ్చితంగా దుకాణాలను తెరవాలని సూచించారు. రేషన్ షాపులు కేవలం అనుమతి పొందిన అడ్రస్‌లోనే నిర్వహించాలన్నారు. ప్రతి షాపు ముందు బోర్డులు, పనివేళల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ప్రతిరోజూ స్టాక్ ముగింపు నిల్వలను పక్కాగా నిర్వహించాలన్నారు. రానున్న మూడు నెలల యకోటా పంపిణీపై కూడా ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా డీలర్లందరూ ముందుగానే సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ మార్క రామ్మోహన్, గిర్ధావర్ వెంకన్న, జీపీఓలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## బయ్యారం, ప్రతాపగిరి గ్రామాల్లో గాలికుంటు నివారణ టీకాలు

**-120 గేదేలు, 32 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడి**

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



కాటారం మండలంలోని బయ్యారం, ప్రతాపగిరి గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, పశుపోషకులకు టీకాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, పశువుల తరలణలో సహకరించారు. బయ్యారం సర్పంచ్, ఉపసర్పంచ్ రైతులకు సమాచారం అందించి, పశువులను త్వరగా విడవకుండా ఉండేలా సహకరించారు. అందరూ టీకాలు వేసుకోవాలని రైతులకు సూచించారు. టీకా డోసులను పరీక్షించి, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. రైతులకు పశువైద్యాధికారులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతను రైతులు, పశుపోషకులకు వివరించారు. టీకా వేయకపోతే జరిగే ముఖ్య నష్టాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 120 గేదెలు, 32 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్రలు నజీమా, గోపాలమిత్ర, చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

**-యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్**

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



యువతకు స్ఫూర్తి ప్రధాత, విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల కోసం యువత ముందుకు రావాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ..భగత్ సింగ్ చూపిన మార్గంలో నడుస్తూ, అణచివేతకు వ్యతిరేకంగా, అన్యాయానికి ఎదురు నిలుస్తూ, దేశ యువతను చైతన్యపరిచే ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు సాలినేని రాజమణి, నాయకులు పంచిక మల్లేష్ యాదవ్, బోయిని రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుగుణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాత్‌పల్లి అంగన్వాడీలో చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



కాటారం మండలం గుండ్రాత్ పల్లిలోని అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ తోటపెల్లి సావిత్రి ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోటపెల్లి సావిత్రి మాట్లాడుతూ..చిన్నపిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్ ఏ తల్లి వంటి వారని అన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు. చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడి కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్వాడి కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం నూతన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోటపెల్లి సావిత్రి, ఉపసర్పంచ్ ఎనగంటి స్నేహలత, వార్డు మెంబర్లు రజిత, వివో సంధ్య, సీఏ భవాని, శ్రీనివాస్, సంతోషం దేవేందర్ రెడ్డి, మహేందర్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆయా పోచక్క తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా గడ్డం రజనీకాంత్ ఎన్నిక

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని అంబేద్కర్ సంఘం అడ్‌హక్ కమిటీ మండల అధ్యక్షులు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన సంఘం సభ్యుల సమావేశంలో గ్రామ కమిటీకి సంబంధించిన కీలక బాధ్యతలను యువతకు అప్పగించారు.గ్రామ కమిటీ అధ్యక్షునిగా గడ్డం రజనీకాంత్, గౌరవ అధ్యక్షుడుగా చంటి మల్లేష్, ఉపాధ్యక్షులుగా నూకల మహేష్, బోడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా బోడ రాజు, కోశాధికారిగా కట్ల ఆనంద్, సభ్యులుగా బోడ మల్లేష్, రాజు, రాము, రాజకుమార్, ప్రవీణ్, మహేందర్, మల్లేష్, ప్రసాద్ రాజు, కిరణ్, యశ్వంత్ తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గడ్డం రజనీకాంత్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, గ్రామంలోని దళిత యువతను ఏకం చేస్తూ సంఘం బలోపేతానికి నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, సంఘం పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పలిమెల, మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని పంకెన గ్రామంలో మోతె సమ్మక్క-గట్టయ్య యాదవ్‌ల కుమారుడు దేవేందర్ యాదవ్-హన్వితల వివాహ వేడుకల సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు ఆలం సత్యనారాయణ, బి.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు లంగారి రవి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, బి.ఆర్.ఎస్ నాయకులు పాగే సంతోష్, కమ్మల రంజిత్, అనపర్తి కిష్టస్వామి, కుమ్మరి సారయ్య, బొచ్చు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ లోకి భారీ చేరికలు

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త

కాటారం మండలంలో ధర్మ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి చిట్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, భూక్యా సుమన్ నాయక్, అజ్మీరా రాజేష్ నాయక్, కనకం రఘు, యువకులకు కండువా కప్పి, సభ్యత్వం ఇచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. భూక్యా సుమన్ నాయక్, అజ్మీరా రాజేష్ నాయక్, కనకం రఘులు డా.విశారదన్ మహరాజ్ నాయకత్వం చూసి, భవిష్యత్‌లో బహుజన రాజ్యం విశారదన్ నాయకత్వంలో వస్తుందని మరియు పార్టీ సిద్ధాంతాలను నచ్చి పార్టీలోకి వస్తున్నట్లు , పార్టీనీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్, కాటారం మండల అధ్యక్షులు కోరాళ్ల శ్యామ్, మండల సీనియర్ నాయకులు మంతెన రవీందర్, మండల కోశాధికారి చిర్ర శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు పంగ మహేష్, చిర్ర రాజేందర్,చిట్యాల ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా యూనిఫామ్స్ పంపిణీ

కాటారం, మార్చి 23, ప్రభాతవార్త



కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు పాఠశాల యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గుండెపు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ స్కూలు పిల్లలకు కొత్త దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..చిన్నారుల విద్య, ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, విద్యార్థులు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పోషకాహారంతో పాటు ప్రాథమిక విద్యను అభ్యసించాలని కోరారు. తమ పిల్లలకు యూనిఫామ్స్ అందజేయడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండెపు రమేష్‌తో పాటు ఉపసర్పంచ్ పాడి రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్ స్వరూప పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ హెల్పర్ ఉషోదయ, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కల నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు

**-కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

మహదేవపూర్, మార్చి 23, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా కాళేశ్వరంలో ఇండ్ల నిర్మాణ పనులకు శుభారంభం జరిగింది. గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో శాస్త్రోక్తంగా ముగ్గు పోసి, నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని ప్రతి పేదవాడికి సొంతింటి భాగ్యం కల్పిస్తోందని కొనియాడారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకే వస్తున్నాయని తెలిపారు. గతంలో నిలిచిపోయిన గృహ నిర్మాణ కల నేడు ఇందిరమ్మ రాజ్యంతో సాకారం అవుతోందని హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ స్వయంగా ముగ్గు పోసి పనులు ప్రారంభించడంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ నైతిక విలువలు పెంపొందించుకోవాలి

-విద్యార్థి దశలోనే సేవ భావాన్ని అలవర్చుకోవాలి

-అపరిశుభ్రత ప్లాస్టిక్ వాడకంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

-కాళేశ్వరం ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్

**మహదేవపూర్, మార్చి 23, ప్రభాతవార్త**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవపూర్ ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకంలో భాగంగా కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో ఏడు రోజుల క్యాంపు కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇ మాధవి ఆధ్వర్యంలో కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాళేశ్వరం ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశనుండే సామాజిక స్పృహ అలవర్చుకోవాలని, క్రమశిక్షణ నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అపరిశుభ్రత వలన కలిగే నష్టాలను ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రజలందరినీ చైతన్య పరచాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఏర్పాటు చేసినందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌కు అభినందనలు తెలిపారు. వాలంటీర్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ కార్యక్రమ అనంతరం ఉప సర్పంచ్ సుధీర్ కుమార్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో రైతులకు అధిక లాభాలు

-ఉద్యానవన శాఖ అధికారిణీ వై.మణి

**మల్హర్‌రావు, మార్చి 23, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బగట్టు శివారులో సోమవారం ఉద్యానవన ఆధ్వర్యంలో రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి వై. మణి మాట్లాడుతూ..పంట మార్పిడితో రైతులు అధిక దిగుబడి, లాభాలు పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పంటల సాగులో రైతులు అనుసరించాల్సి న మెలకువలు పంటల యాజ మాన్య పద్ధతుల గురించి వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం పొందే అవ కాశం ఉందని తెలిపారు. కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటల సాగు ద్వారా మార్కెట్లో మంచి ధర లభించి రైతుల ఆదాయం పెరు గుతుందన్నారు. డ్రిప్ సాగు విధానాన్ని అనుసరించడం ద్వారా నీటి పొదుపు జరిగి పంటల ఉత్పత్తి పెరుగుతుం దని వివరించారు. రైతులకు డ్రిప్ వ్యవస్థ వినియోగంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, నిర్వహణ పద్ధతులు నీటి పొదుపు ద్వారా పంటల ఉత్పత్తి పెంపు గురించి వివరించారు. అనంతరం తెలంగాణ ఉద్యాన మిషన్ పథకం కింద రైతులకు కూరగాయల మినీ కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రామ్‌దాస్, ఆయిల్ పామ్ కంపెనీ మరియు డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సన్న ధాన్యానికి బోనస్ ఇప్పించండి

-జిల్లా కలెక్టర్‌కు తాడిచర్ల రైతుల వినతి

**మల్హర్‌రావు, మార్చి 23, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన రైతులు తాము పండించిన సన్నరకం దాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులను ఇప్పించాలంటూ సోమవారం జిల్లా కేంద్రమైన భూపాలపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు సన్న రకంధాన్యానికి బోనస్ రాక తాము పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ కు వివరించారు. సన్న రకం ధాన్యాన్ని సాగు చేసే క్రమంలో అధిక చీడపీడలను అరికట్టేందుకు అధిక పెట్టుబడి పెట్టడం జరిగిందని కావున తమకు బోనస్ అందే విధంగా చేయాలని వేడుకున్నారు. ఇట్టి సమస్యపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సాధ్యమైనంత తొందరలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎండి రజాక్, బండి దేవేందర్, చీటి కిరణ్, యాషాడపు సతీష్, గుంటుకు సమ్మయ్య, ఎర్రం శెట్టి రామచంద్రం, అంగజాల ఓదెలు, లింగం రాజమల్లు, చెన్నూరి బాపు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థి ఆర్.అజయ్ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కోకో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరి విశ్వవిద్యాలయంలో ఈనెల 25నుండి 29 వరకు నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో పోటీలలో ఆర్.అజయ్ పాల్గొననున్నారని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.ఎ.టి.బి.టి. ప్రసాద్ పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# భారతీయ ఋషి పరంపర గొప్పది

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి భారతీయ ఋషి పరంపర గొప్పదని ే ఎ ం ొ్ ్క న్నా ్ర ు . విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా ధన్వంతరి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఉదయం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఫార్మసీ కళాశాల స్వర్ణోత్సవ సంబరాల కమిటీ ఆధ్వర్యంలో లెక్చర్లు, స్మారక ఉపన్యాసాలు, గోల్డ్ మెడల్స్ ప్రధానం, ల్యాబ్‌ల ఆధునీకరణ వంటి కార్యక్రమాలను కమిటీ రూపకల్పనలో చేపట్టారు. ఈ క్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, హనుమకొండలోని ఆరోగ్య ఫార్మసీ యజమాని అందే కిరణ్ కుమార్ ఆర్థిక సహకారంతో, ప్రిన్సిపాల్ ఆచార్య జే.కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన "ధన్వంతరి విగ్రహ ప్రతిష్ట" కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జ్ఞాన వ్యవస్థ కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా వైద్యం (ఆయుర్వేదం), గణితం, ఖగోళ శాస్త్రం వంటి అనేక రంగాలను ఆవరించి ఉందన్నారు. ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ గొప్పదని, ఋషులు కేవలం ప్రేరణనిచ్చేవారు మాత్రమే కాకుండా జ్ఞాన ప్రదాతలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్. ప్రసాద్, ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య స్వరూప రాణి, డాక్టర్ షాహేదా, డాక్టర్ నాగరాజు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య వి.కిషన్, ఆచార్య వీరేశం, ఆచార్య అచ్చయ్య, ఆచార్య రవికుమార్, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ కుమార్, విద్యార్థులు, పరిశోధకులు, బోధనా బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :**




కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో వారం రోజుల (ఈనెల 23 నుంచి 31) క్యాంపస్‌లోని వివిధ ప్రదేశాలలో నిర్వహించ బడుతుందని జాతీయ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కుమార్ తెలిపారు. మొదటి రోజు సోమవారం విశ్వవిద్యాలయ క్యాంపస్ మొదటి గేటు నుండి సేవా కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రోఫ్.కె ప్రతాప్ రెడ్డి ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మనము ఎల్లపుడు సేవా దృకృథంతో ఉండి ఈ దేశాన్ని ముందుకు నడపాలి అన్నారు, జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ యువత తప్పుడు మార్గం లో నడవకుండా చూడాలని, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కుమార్‌తోపాటు వాలంటీర్స్ 25మహిళా వాలంటీర్స్ 25పురుష వలంటీర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేయూలో పీడీఎస్‌యు కాగడాలతో మేల్కొలుపు స్ఫూర్తి ర్యాలీ

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :**




కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో సోమవారం భారత జాతీయోద్యమ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించి తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు కేయూ మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు కాగడాలతో "మేల్కొలుపు స్ఫూర్తి ర్యాలీ" నిర్వహించారు. భారతదేశ విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ నూనూగు మీసాల నవ యవ్వన వయస్సులో ఉరికొయ్యలకు వేలాడిన షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థి, యువతకు స్ఫూర్తిదాయకమని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ హన్మకొండ జిల్లాఅధ్యక్షులు బోయినపల్లి అజయ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ వి.కావ్య, రాష్ట్ర నాయకులు డి.వినయ్ లు అన్నారు. పి.డి.ఎస్. యు. జిల్లా ఉపాధ్యక్షులు గణేష్, జిల్లా నాయకులు హర్షిత, యూనివర్సిటీ నాయకులు లోకేష్, అనిల్, నాగరాజు, మల్లేష్, ప్రశాంత్, మోనిక, అరుణ్, వినయ్, శ్రీకాంత్, దామోదర్, అక్షర, కార్తీక్ పాల్గొన్నారు.

# కారల్ మార్క్స్ కాలనీలో దొంగల బీభత్సం

నగదు, బంగారం అపహరణ

**భూపాలపల్లి రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:**

భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో దొంగలు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళితే.. మెండు రవికుమార్ కుటుంబ సభ్యులు నర్సంపేట లోని బంధువుల ఇంట ఫంక్షన్కు వెళ్లిన వేళ... ఆదివారం అర్ధరాత్రి దుండగులు ఇంటి తాళం పగుల గొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో భద్రపరచిన సుమారు 8 తులాల బంగారం. రూ. 80 వేల నగదును ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు తలుపులు ధ్వంసమైన దృశ్యాన్ని చూసి షాక్కు గురయ్యారు. సమాచారం అందుకున్న సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి వెల్లడించారు.



## 28న జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### కేసుల పరిష్కారానికి రాజీయే రాజమార్గం

### వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

గీసుగొండ ప్రభాతవార్త




కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృధా చేసుకోకుండా పరస్పరం సమన్వయంతో రాజీ కుదుర్చుకొని కేసులు పెట్టుకున్న వ్యక్తులు ఈనెల 28న జరిగే మెగా లోక్ అదాలత్ లో ఉపసంహరించుకోవాలని వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. అది ఇరుపక్షాల వ్యక్తులకు మంచిదని అన్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## తాటిచెట్టు పై నుండి పడి వ్యక్తికి గాయాలు

మొగుళ్లపల్లి, మార్చి23, ప్రభాత వార్త



:తాటిచెట్టుపై నుండి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం పర్లపల్లి గ్రామానికి చెందిన ఎర్ర తిరుపతిగౌడ్ కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకుజారీ కింద పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన గ్రామస్థులు చిట్యాల సివిల్ ఖిఆస్పత్రికి తరలించారు..

## చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి అరెస్ట్..

భూపాలపల్లి రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:



చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా అసెంబ్లీ ఆవరణంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్ రెడ్డి నీ పోలీసులు అరెస్ట్ చేశారు.. భారీగా తరలివచ్చిన బిజెపి కార్యకర్తలతో అసెంబ్లీ వైపు దూసుకెళ్తున్న సమయంలో పోలీసులు అడ్డుకొని ఆయనను అదుపులోకి తీసుకున్నారు.. వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ ఇలాంటి చర్యలతో భయపడమని నాయకులు స్పష్టం చేశారు ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది కార్యకర్తలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.. అరెస్ట్ అయిన వారిలో భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, మైలారం సర్పంచ్ తిరుపతి,నాయకులు రామకృష్ణ, సుమన్, సోషల్ మీడియా కన్వీనర్ ఏరా రాకేష్ రెడ్డి జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

మొగుళ్లపల్లి, మార్చి23, ప్రభాత వార్త:



మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష వ్రాసిన విద్యార్థులకు మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప, ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి, రికార్డు ఆసిస్టెంట్ రవి ప్రసాద్, సిట్టింగ్ స్కాడ్ నేతాజీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గుట్కా, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి ( తండ్రి) బక్కయ్య వయస్సు 35 సం: పొగాకు ఉత్పత్తులు,ప్రభుత్వ నిషేధిత గుట్కాలను నియమనిబంధనలను ఉల్లంఘించి విద్యా సంస్థలకు దగ్గరలో విక్రయిస్తున్నారని సమాచారం మేరకు పై నేరస్తుని యొక్క కిరాణం, షాపు తనికి చేయగా షాప్ నందు పొగాకు ఉత్పత్తులు, ప్రభుత్వ నిషేధిత గుట్కా లబ్నిచడం తో అట్టి 12190/ రూపాయల విలువ గల పొగాకు ఉత్పత్తులు, గుట్కాలను సీజ్ చేసి నిందితుని పై కేసు నమోదు చేయడం జరిగిందని గీసుకొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

## లోక్ అదాలత్తో సత్వర న్యాయం

మొగుళ్లపల్లి, మార్చి23, ప్రభాత వార్త:



ఈనెల 23 నుండి 28 వరకు జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే లోక్ అదాలత్ కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సురేష్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రణం కంటే రాజీ మార్గమే మంచిదని, సివిల్, క్రిమినల్ కేసులు, ఎక్సైజ్, కుటుంబ కేసులు, బ్యాంకు రికవరీ, చెకౌబౌన్స్, యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాలయాపన కాకుండా సత్వర న్యాయం అందుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ పడేవారు పూర్తి వివరాల కోసం స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

## నోరు జారిన సీనియర్ కాంగ్రెస్ నేత 2029లోనూ కేసీఆరే సీఎం అంటూ వ్యాఖ్యలు

వర్ధన్నపేట/మార్చి 23 ప్రభాత వార్తా

రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం కానీ, ఒక్కోసారి నాయకులు ఉత్సాహంలో చేసే వ్యాఖ్యలు సొంత పార్టీకే ఇబ్బందిగా మారుతుంటాయి. సరిగ్గా ఇలాంటి ఘటనే వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో చోటుచేసుకుంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఒక కాంగ్రెస్ జిల్లా నాయకుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**అసలేం జరిగిందంటే?**

ప్రభుత్వ బడ్జెట్‌పై ప్రతిపక్ష బి.ఆర్.ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉందని, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రసంగిస్తున్న తరుణంలో జిల్లా కాంగ్రెస్ నేత మన్నే బాబూరావు ఉత్సాహంగా మాట్లాడుతూ ఒక్కసారిగా 2029లో కూడా ముఖ్యమంత్రి కేసీఆరే అవుతారు అని అనడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు.



## నవోదయకు ఎంపికైన ఎంపీపీఎస్ కల్వకోట విద్యార్థి

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోనికల్వకోట ఎంపీపీఎస్ పాఠశాల నుండి నవోదయకు గోడ లక్ష దీపక్ ఎంపికైనారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ రమేష్ మాట్లాడుతూ మన పాఠశాల నుంచి నవోదయ కు ఎంపిక కావడం గర్వకారణమని, పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తుమన్నారు. న్యూక్లస్ కాంప్లెక్స్ హెచ్ఎం త్రిలోచన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకం సురేందర్ లు మాట్లాడుతూ లక్ష దీపక్ నవోదయ సీటు సాధించడం అభినందనీయమని, పిల్లలు లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగాలని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అదే రవితేజ, ఉపాధ్యాయులు సునీల్ కుమార్, సుజాత , సుధాకర్, ఉస్మాన్ , సుమలత,ఎల్ల రాజేష్, లింగంపల్లి భరత్, కటకం భూమేష్, అదే రమేష్, సతీష్ కుమార్ లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ మైనార్టీలకు మోసం చేసింది

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో నమ్మించి వంచించిందని. ఖిముస్లిం డిక్లరేషన్ఖి హామీలను ఈ బడ్జెట్‌లో తుంగలో తొక్కారని కోరుట్ల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 300 కోట్లు ఉంటే, ఈ బడ్జెట్‌లో దాన్ని రూ.100 కోట్లకు తగ్గించారు. రూ. 200 కోట్లు (66!!) కోత విధించి ముస్లిం విద్యార్థుల చదువులను ఆపాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ కింద ఖి1 తులం బంగారంఖి ఇస్తామన్న హామీకి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఇది పేద ముస్లిం ఆడబిడ్డలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, 15వ వార్డు కౌన్సిలర్ బాబా, 19వ వార్డు కౌన్సిలర్ ఎండి. మోసిన్, 32వ వార్డు కౌన్సిలర్ వసీం, నాయకులు ఎండి. సనావోద్దీన్, అస్లాం ఖురేషి, వసిక్ రెహ్మాన్, ఆబిద్ ఖాన్, ఇమ్రాన్, అజ్మత్, తైసీర్, నద్దు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సురభి నవీన్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వగృహంలో బిజెపి, బిజేవైఎం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సురభి నవీన్ కుమార్ నివాసంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి గాంధీ రోడ్ లో గల శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మల్లాపూర్ మండలం సాతారం వద్ద గల నివేదిత వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజేవైఎం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్, రాజుగురు, సుఖ్ దేవ్ పోరాట స్ఫూర్తితో సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

మార్చి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:సోమవారం హనుమకొండ అదాలత్ సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కామ్రేడ్స్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ పెట్టుబడి సామ్రాజవాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ ల ఉద్యమ స్ఫూర్తితో యావత్ విద్యార్థి లోకం ఉద్యమించాలని, ఈ దేశ స్వాతంత్రం కోసం నునుగు మీసాల వయసులోనే ప్రాణాలర్పించినటువంటి ముగ్గురు యువకిశోరు ల ఆశయాలను కొనసాగించాలని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు కోరుకున్నటువంటి అంతరాలు లేని సమసమాజ స్థాపనకు సోషలిస్ట్




రాజ్యానికి తోడుపడాలని కోరారు. అంతేకాకుండా దేశంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి మతోన్మాద విద్యా విధానాన్ని నూతన యుజిసి గైడ్లైన్స్ కు, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 కి యూనివర్సిటీలలో భూత సిద్ధాంతం ధర్మ సిద్ధాంతం వంటివి మూఢనమ్మకాలను మతపాచార కొత్త కోర్సులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే సామాజిక వేదిక కెటల ప్రసాద్, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ నాయకులు మోహన్, రాంబాబు, ప్రణయ్, సుబ్బు, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

..పరకాల మార్చి 23 (ప్రభాత వార్త )



బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీజేపీ నాయకులు తరలి వెళ్లకుండా పోలీసులతో ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి మేఘనాథ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం పరకాల పట్టణంలోని బీజేపీ నాయకులను ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అరాచక కమీషన్ల పాలనను ప్రజలకు తెలియచేసేందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చారు. అయితే.. ఈ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమం విజయవంతం అవుతుందనే భయంతో అధికార పార్టీ అర్ధరాత్రి బీజేపీ నాయకుల ఇంటి వద్ద పోలీసులు కూర్చుని అక్రమ అరెస్టులు పాల్పడితే భారతీయ జనతా పార్టీ భయపడదే లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కులేదని అన్నారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ఉంటే ఈ రోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని బీజేపీ చేపట్టేది కాదు కదా.. రాబోవు రోజులో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు. బీజేపీ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకాచం గురుప్రసాద్, 9వ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకుడు బాసాని సోమరాజుల ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు

## సేవే లక్ష్యం

శాయంపేట, మార్చి 23, (ప్రభాతవార్త):

శాయంపేట మండల కేంద్రంలోని ఎస్వీకేకే ఫంక్షన్ హాల్లో వంగాల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైనల రాజేందర్ (రాజు), ఉప సర్పంచ్ సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో మండలంలోని పలు గ్రామాల యువత పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని నిర్వాహకులు తెలిపారు. బర్త్‌డేను సేవా కార్యక్రమంగా మార్చడం అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సర్పంచ్ మామిడి అశోక్, గడిపే విజయ్, బగ్గీ రమేష్, గౌస్, దైనంపల్లి సుమన్, పోతు రమణారెడ్డి వివన్ఆర్ వీరాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూరులో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

– ఆత్మకూరు, ప్రభాత వార్త



మార్చి 23 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24 మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే. స్పందన తెలిపారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు సేవలు అందించనున్నారు. మహిళల కోసం గైనకాలజిస్ట్ డాక్టర్ స్నేహ, పిల్లల కోసం పీడియాట్రిక్ డాక్టర్ ఖ్యాతి, కంటి సమస్యల కోసం ఆప్తమాలజిస్ట్ డాక్టర్ సాయి దివ్య, పంటి సమస్యల కోసం డెంటిస్ట్ డాక్టర్ రాధిక, సాధారణ వ్యాధుల కోసం జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వి. రాజేష్ తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి: మార్చి 23 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి స్టేజి వద్ద ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు పై ఆగిన ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి టిప్పర్ లారీ వేగంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై ఉన్న కదిరే కిరణ్ (28) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు అంబాల రాజుకు (29) తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. మంగళపల్లి స్టేజి వద్ద అంబాల రాజు ద్విచక్ర వాహనంపై కదిరే కిరణ్ లిఫ్ట్ అడిగి ఎక్కుతుండగా టిప్పర్ లారీ డికొట్టిన ప్రమాద దృశ్యం అక్కడే ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. టిప్పర్ డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని కోరుతూ కిరణ్ మృతదేహంతో బాధిత కుటుంబ సభ్యులు రహదారి పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో హనుమకొండ హుస్నాబాద్ ప్రధాన రహదారి పై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న వంగర ఎస్సై దివ్య ,ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు.

## రాజీ మార్గమే రాజమార్గం

భీమదేవరపల్లి: మార్చి 23 (ప్రభాతవార్త)



కోర్టుల్లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా ఎ ఈ నెల 28వ తేదీ శనివారం నిర్వహించనున్న .."జాతీయ మెగా లోక్ అదాలత్"..ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవ ాలని వంగర ఎస్సై దివ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు సివిల్, ఆస్తి తగాదాలు కుటుంబ, వైవాహిక వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం కేసులు రాజీ పద్ధతి లో పరిష్కరించుకోవాలని కోరారు. చిన్న చిన్న కారణాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు తక్షణ శాశ్వత పరిష్కారం లభిస్తుంది తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు ఇప్పటికే రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీ పడటం వల్ల కక్షలు దూరమై, సత్సంబంధాలు మెరుగుపడతాయన్నారు. జుడిషియల్ డిపార్ట్‌మెంట్ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని కాక్షి దారులు ఉపయోగించుకోవాలన్నారు. తమ కేసులను రాజీ చేసుకోవాలనుకునే వారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో , కోర్టు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను సంప్రదించవలసిందిగా కోరారు.

## భగీరథ నీళ్లకు నోచుకోని పలు కాలనీలు

ఆత్మకూరు, ప్రభాత వార్త మార్చి 23

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో మస్జిద్-ఆబిదా-యూసఫ్ కాలనీ వాసులకు గత ఐదు సంవత్సరాలుగా మిషన్ భగీరథ సురక్షి త తాగునీరు అందకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికీ ఆ కాలనీకి పైపులైన్ వేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ తగిన మినరల్స్‌తో కూడిన శుద్ధమైన తాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిరక్ష్యం వల్ల ఆ లక్ష్యం నెరవేరడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ మిషన్ భగీరథ పైపులైన్ లేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.

## ఆత్మీయ నేతకు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు

పరకాల మార్చి 23 (ప్రభాత వార్త )



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ ఎస్సీ జాతీయ కోఆర్డినేటర్ నాగరి గారి ప్రీతం కు టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్, అంబేద్కర్ అవార్డు గ్రహీత డాక్టర్ మడికొండ శీను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నేతలతో కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగరి గారి ప్రీతమ్ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ల అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకుంటూ ఉన్నత పదవులు చేపట్టి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర చైర్మన్, దళితరత్న దబ్బేట రమేష్ , టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్లు, దళితరత్న నత్తి కొర్నీల్, దళితరత్న అర్షం అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొజ్జం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉగాది పురస్కార గ్రహీత గుండేటి సతీష్

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: మార్చి 23(ప్రభాతవార్త)



పద్మశాలి పురస్కారాలలో భాగంగా ఉగాది పండుగ సందర్భంగా పద్మశాలి సమాజానికి చేసిన చేవలకు గుండేటి సతీష్ కు సేవా పురస్కారం లభించింది. ఆదివారం హైదరాబాద్ లోని ఓ కన్వెన్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమం లో మాజీ మంత్రి బాబూమోహన్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, డాక్టర్ మార్త రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం,

మార్చి 23, ప్రభాతవార్త, సుబేదారి

:అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం హనుమకొండ కలెక్టరేట్ ను అంగన్వాడీలు ముట్టడించారు, ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి వందలాది మంది అంగన్వాడీలు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్నారు.. 30 నిమిషాలకు పైగా రెండు గేట్ల ముందు బైఠాయించి నినాదాలు చేసిన అంగన్వాడీలు కలెక్టర్ బయటికి రావాలని నినదీస్తూ గేట్లను దోచుకుంటూ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు.. ఈ సందర్భంగా సుబేదారి సీఐ రంజిత్ కుమార్ అంగన్వాడి నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రత్యేక పోలీసు బలగాలతో ముట్టడి చేస్తున్న అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ను బలవంతంగా అరెస్ట్ చేసి పోలీసు వ్యాన్ ఎక్కించడంతో అంగన్వాడీలు ఒకసారిగా పోలీసు వ్యాను ను చుట్టుముట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. రోడ్డుపై బైఠాయించి అంగన్వాడీల ఐక్యత వర్ధిల్లాలి, నిర్బంధాలను ఆపాలి, అక్రమ అరెస్టులను ఖండించండి, సిఐటియు జిందాబాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మిగతా అంగన్వాడి నాయకులను కూడా అరెస్టు చేయడంతో వందలాది మంది సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే మార్చి 16వ తేదీ నుండి అంగన్వాడి సెంటర్లకు ఒంటిపూట బడులు నిర్వహించాలని, వేసవి సెలవులు అంగన్వాడి టీచర్, హెల్పర్ కు ఒకేసారి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం పేరిట ప్రీ ప్రైమరీ శ్రీవిద్య కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పోటీగా తీసుకువచ్చిందని ఆ కేంద్రాలను అంగన్వాడీల నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు.. ఈ ముట్టడి కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవి, అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే రమాదేవి, కలకోట్ల జోష్న నాయకులు కె.జమున, శ్రీలేఖ, దుర్గం రజిత, అనిత, ప్రేమలత, సమ్మక్క, రమాదేవి, స్వప్న, హైమావతి, ఉమాదేవి, కిరీట, శిల్ప, మాధవి, కోమల, లతోపాటు అంగన్వాడీలు పెద్ద

## మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలములోని ఓబుళాపూర్ గ్రామంలో బొల్గం కాశవ్వ అనారోగ్యంతో మరణించగా గ్రామ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మా రెడ్డి సోమవారం కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల నగదు అందించారు.అదే విధంగా మండల కేంద్రంలోఅనారోగ్యం తో మరణించిన చల్లూరి బాలవ్వ కుటుంబ సభ్యులకు బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి సోమవారం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారి మరణం బాధాకరమన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు మనోధైర్యం చేకూరాలని వేడుకుంటున్నామన్నారు.

## భాజప నాయకుల ముందస్తు అరెస్టు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

భాజాపా పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న మండల కేంద్రానికి చెందిన భాజపా నాయకులను ముస్తాబాద్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను క్షేత్ర స్థాయిలో ఆమలు చేయకపోవడం పట్ల భాజపా నాయకులు ఆగ్రహంగా వున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో బీజేపీ సీనియర్ నేతలు చిటినేని శ్రీనివాస్ రావు,కోల కృష్ణ రాజు,తదితరులు పాల్గొన్నారు.

### డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ భైతి దుర్గమ్మ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

తెర్లుమద్ది గ్రామములో బాధవేని నారాయణ ఇంటి వద్ద గత10 సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో కాలనీ వసూలు చాల ఇబ్బంది పడుతున్నారు.కొన్ని సందర్భాల్లో డ్రైనేజీ వద్ద ట్రాక్టర్ లు బోల్తా పడిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి.సర్పంచ్ చొరవతో డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేసి అదే ప్రాంతములో కాలనీ వాసుల సమక్షంలో టెంకాయలు కొట్టారు

## టీపీఎస్ ఏర్పాటుకు పరిశీలించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటుకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో స్కూల్, జూనియర్ కళాశాల కొనసాగుతుండగా, పరిశీలించి,విద్యార్థుల సంఖ్య, ఎన్ని గదులు, ఎంత విస్తీర్ణంలో ఉందో ఆరా తీశారు. గ్రౌండ్, కంప్యూటర్ ల్యాబ్ కూడా పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలు నెరవేర్చాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దేశం కోసం అసువులు బాసిన మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్ సూచించారు.సోమవారం మండల కేంద్రములోభగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ బలిదానాన్ని పురస్కరించుకొని షాహిద్ దివాస్ ను నిర్వహించారు.వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిచారు.ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మేకల మల్లేశం,బత్తిని స్వామి, మండల నాయకులు గుంటి మహేష్,లంకోజు చంద్రం,పర్శరాములు, పినికాశి అనిల్, బోయిని రంజిత్,సాన నరేందర్,పిల్లి గోపాల్ పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించండి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు పడుతున్న సమస్యల పట్ల ఫీల్డ్ అసిస్టెంట్ ల రాష్ట్ర ఉపాధ్యక్షులు మందారాజు ఆధ్వర్యములో పంచాయతీ రాజ్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లాకవత్ మున్నా నాయక్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఉదయం,మధ్యాహ్నం సమయములో ఫోటో లు తీసేటప్పుడు సర్వర్ ప్రాబ్లం వలన చాలా సేపు సమయం వృథా అవుతుంది.ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ కు ఒక ప్రత్యేకమైన మొబైల్ ఫోన్ ను అందించాలని,జీతాలు కూడా సమయానికి వేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు లఖవత్ మున్నా,కార్యదర్శి పసుల శేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవిడ్,పరుశురాం లు పాల్గొన్నారు.

## కోర్టుకు బాంబు బెదిరింపు ఘటనపై కేస్ నమోదు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కోర్టుకు సోమవారం ఇమెయిల్ ద్వారా బెదిరింపు సందేశాలు వచ్చాయని పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కోర్టు అధికారులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారని వెంటనే ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి,కోర్టు భవనాల్లో ఉన్న న్యాయమూర్తులు,సిబ్బంది న్యాయవాదులు,కక్షి దారులను సురక్షి తంగా బయటకు తరలించినట్లు అయన చెప్పారు. అనంతరం పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిసి కోర్టు ప్రాంగణంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈతనిఖీలలో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించక పోగ ఈబెదిరింపు సందేశాలు ఫేక్‌గా నిర్ధారించారు.ఇదే విషయంలో కోర్ట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.



## సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పెద్దలింగాపూర్ గ్రామంలో సర్పంచ్ గన్నేరం వసంత సోమవారం నుండి వార్డుల సందర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలోభాగంగా వార్డు సభ్యులతో కలిసి ఒకటవ,రెండవ వార్డులను సందర్శించి ప్రజల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి తక్షణమే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్,పంచాయతీ కార్యదర్శి తిరుపతి,వార్డు సభ్యులు ఎద్దు విజయ, మరియ,రాణి,కరికే నవీన్,శ్రీనివాస్ ,లింగంపల్లి అనిల్ ,ఆశ కార్యకర్తలు మల్లవ్వ,భాగ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది బాబు,యాదగిరి ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సై నీ సన్మానించిన సర్పంచులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

స్థానిక రక్షకబట నిలయంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చిగురు నరేష్ ఆధ్వర్యములో సర్పంచుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అన్ని గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ వేసవి కాలంలో దొంగల ముఠా నుండి,గ్రామాల్లో జరిగే నేరాలను,అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు సీసీ కెమెరాల ప్రాధాన్యత ఎంతో దోహద పడుతుందనీ,ప్రతి గ్రామములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విన్నవించారు.అనంతరం ఎస్సై గణేష్ నీ అన్ని గ్రామాల సర్పంచులు శాలువాతో సన్మానించారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

పెద్దవూర మార్చి 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని తుంగతుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఆదేశాల మేరకు పదిలక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మెండే ముత్యాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్కల నాగమ్మ మట్టారెడ్డి, వార్డు సభ్యులు, సైదిరెడ్డి, గంగయ్య, నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, సాంబయ్య, శ్రీనివాసరెడ్డి, రవి, సతీష్, కొటేష్, కిరణ్,మహేష్, వెంకట్, లింగయ్య, మధు,బొబ్బిలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

పెద్దవూర మార్చి 23 ప్రభాతవా ర్త

గ్రామ ప్రజల నీటి సమస్యను తీర్చడానికి శాశ్వత పరిష్కారం దిశగా మార్కెట్ యార్డులో బోర్లు వేసి ట్యాంక్ ద్వారా ఇంటింటికి నీరు అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ అయితే గోని వెంకటయ్య గౌడ్ బోర్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వూరే వెంకన్న ,వార్డు మెంబర్లు కర్నాటి కృష్ణారెడ్డి, నడ్డి లక్ష్మయ్య, ,పాకాల అంజయ్య, ,బొడ్డు వెంకట్, పున్ రెడ్డి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఐతగోని సతీష్,బాల గౌడ్ కోట వెంకటయ్య, కూరాకుల శివ తదితరులు పాల్గొన్నారు.

## .3గ్రామాల సమగ్రా భివృద్ధికి కృషి చేయండి

త్రిపురారం, మార్చి 23. ప్రభాతవార్త:.

ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని పదవీగా కాకుండా సేవా దృక్పథంతో ప్రజా భాగస్వామ్యంతో బాధ్యతగా పనిచేసి రాజకీయాలకతీతంగా గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 23 నుండి28 వరకు నిర్వహిస్తున్న మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో మండలములోని 16 గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొని పరిచయ కార్యక్రమం, శిక్షణ సామాగ్రి పంపిణీ అనంతరం నూతన పంచాయతీ రాజ్ చట్టం 2018 లో వార్డు సభ్యులు శిక్షణలో తెలుసుకున్న పలు అంశాలు చట్టాలపై అవగాహన కల్పించుకొని తమ విధులు, బాధ్యతలతో ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని తమను ఎన్నుకున్న ప్రజలకు సేవ చేయాలన్నారు. శిక్షకులు నరసింహా స్వామి, నరసింహా చారి లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సమావేశాలు, గ్రామ సభలలో వార్డు సభ్యుల బాధ్యత ఎజెండా అంశాలపై అవగాహన, హాజరు, కోరం, తీర్మానాలు, నిధుల మంజూరు వాటి వినియోగంలో పాలకమండలి బాధ్యత తదితర పలు అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఇన్చార్జి ఎంపీఓ వల్లాల శివ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు కోడిరె క్క రాజేందర్, రాధిక, గంటె పొంగు అవినాష్, ఆదాసి శ్రీనివాస్, మాతంగి నవీన్, మందడి సతీష్ రెడ్డి, అద్దంకి పరంధాములు, నూనె నిరంజన్ తదితరులున్నారు

## భారతీయ జనతా పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరుగణేష్ తంగరాజు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 23

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ



నాయకులను ముందస్తు అరెస్టు చేసిన విజయపురి టౌన్ స్టేషన్ కు తరలించిన పోలీసులు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కమిషన్ల పాలనను కొనసాగిస్తుండటాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన నందికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నాయకులు గణేష్ తంగరాజు, కొమ్ము రాందాస్, ఎర్రబోయిన రాజు తదితరులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికొదలి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తమ కమిషన్ల కోసం అవినీతి పాలన చేస్తున్నారని వీరికి ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.

## భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మార్చి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడంతోపాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి అన్నారు. సోమవారం భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని 2వ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. అనంతర మండల కమిటీ సభ్యులు మంద మల్లేశం అధ్యక్షతన జరిగిందిఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... భగత్ సింగ్ 23 ఏండ్ల వయస్సులోనే దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ధీరుడని చెప్పారు. ప్రజా భద్రత చట్టం, పారిశ్రామిక వ్యవహారాల చట్టాలు రెండూ ఆనాడు ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి వచ్చాయని, వాటికి నిరసనగా భగత్ సింగ్ పార్లమెంటులో పొగబాంబు విసిరాడని గుర్తు చేశారు. పార్లమెంటులో భారత ప్రజానీకానికి ఎవరికీ ప్రాణ నష్టం జరగకూడదన్న ఉద్దేశంతోనే పొగ బాంబు వేశారన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ముగ్గురూ గొప్ప స్వాతంత్ర్య ఉద్యమ వీరులని కొనియాదారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. ప్రపంచంలో అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ మీద పెద్దఎత్తున యుద్ధం చేస్తూ మారణ హోమం సృష్టిస్తున్నాయని అన్నారు. యుద్ధం విషయంలో మన దేశ ప్రధానమంత్రి మోడీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. అమెరికాఇజ్రాయిల్ కలిసి ఇరాన్లోని పాఠశాలల పై బాంబులు విసరడంతో దాదాపు 1,000 మందికి పైగా విద్యార్థులు మృతిచెందడంపై ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశ విదేశాంగ విధానంలో అమెరికా తలదూర్చడటం ఏంటని ప్రశ్నించారు. దేశానికి గతంలో ఇరాన్ నుంచి పెట్రోలు, డీజిల్, గ్యాస్ సరఫరా అయ్యేదని, ప్రస్తుతం అమెరికా ఏది చెప్తే అదే అన్నట్టు ట్రంప్ కనుసన్నల్లోనే ప్రధాని మోడీ నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు భగత్ సింగ్ కూడా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారని, భగత్ సింగ్ ఆశయాల కనుగుణంగా పోరాడాలని ప్రజానీకానికి పిలుపుని చ్చారు. అందుకోసం ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా ఉద్యమాలను మరింతగా బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్, పార్టీ నాయకులు ఒంటేల పాపయ్య, జనగాం యమన, మండల అనిత, పానుగంటి కమల, నామోజు లక్ష్మి ్మ, భోగి సప్న, మల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## వ్యాలిడేషన్ ఆక్ట్" కు వ్యతిరేకంగా జరిపే నిరసనను జయప్రదం తెలియజేయండి

**మార్చి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఈ నెల 25న కలెక్టర్ కార్యాలయాల ముందు జరుప తలపెట్టిన నిరసన ప్రదర్శన ను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు పిలుపునిచ్చింది. ఈ మేరకు పెన్షనర్స్ జె.ఏ.సి.ఆధ్వర్యంలో ఈనెల 25న జరుప తలపెట్టిన దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలో భాగంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయముల ముందు అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (యస్.జి.పి.ఎ.టి) హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇ. నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. యస్.జి.పి.ఎ.టి. హన్మకొండ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం తేదీ 2332026 నాడు జిల్లా అధ్యక్షులు ఇ.నరసింహారెడ్డి అధ్యక్షతన ఎస్.జి.పి.ఎ.టి. కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంను ఉద్దేశించి నరసింహారెడ్డి మాట్లాడుతూ " పెన్షనర్స్ ను 01012026 కంటే ముందు రిటైర్డ్ అయినవారు, తరువాత రిటైర్డ్ అయినవారుగా కేంద్ర ప్రభుత్వం విభజించి వారికి రావలసిన పి.ఆర్.సి., డి.ఆర్. విషయంలో వివక్షత చూపే ఉద్దేశంతో వాలిడేషన్ యాక్ట్" గత సంవత్సరం మార్చి 25 నాడు కేంద్రప్రభుత్వం దొంగచాటుగా పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకున్నదని, ఈ యాక్ట్ రద్దు చేసే వరకు పెన్షనర్లు సంఘటితంగా ఉద్యమించవలసిన అవసరమున్నదని " తెలిపారు. వెలిడేషన్ ఆక్టివ్ వ్యతిరేకంగా మార్చి 25



నాడు దేశవ్యాప్తంగా పెన్షనర్లు అందరూ నిరసన ప్రదర్శనలు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టాలని జాతీయ పెన్షనర్స్ జేఏసీ పిలుపుమేరకు నిరసన ప్రదర్శనలు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 25వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి 12:30 వరకు నిరసన ప్రదర్శన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన ప్రదేశంలో జిల్లాలోని పెన్షనర్లు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కె.సమ్మారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎల్. ప్రకాష్ , ఆర్థిక కార్యదర్శి సూర్య ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు యం. సింగారెడ్డి, జి.సత్యనారాయణ, రత్నాకర్, జ్యోతి రమణి, శ్యాంసుందర్ రెడ్డి, సుక్కారెడ్డి, హనుమకొండ ఎస్.టి.ఓ. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్. ప్రభాకర్ రెడ్డి, కందుకూరి దేవదాసు, చింతగట్టు క్యాంపు అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆగయ్య, బిల్లా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ జీవిత భీమ పథకం పేదలకు భరోసా

**పరకాల మార్చి 23 (ప్రభాతవార్త )**



పేదల సంక్షేమం..అభివృద్ధికి ప్రజాపాలన ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న భరోసా నమ్మకమేనని పరకాల మున్సిపల్ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు. బడ్జెట్ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రవేశపెడుతున్నామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రకటించిన నేపథ్యంలో ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబంలో కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండే కుటుంబ సభ్యుడుదురదృష్టవశాత్తు ఆకస్మికంగా దూరమైతే, కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పేరుతో రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ పథకం ప్రతి కుటుంబంలో ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. 2026 జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమల్లోకి వస్తుందని తెలిపారు. పరకాల పట్టణంలో ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం వర్తింప చేసేలా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గా తన వంతు కృషి చేస్తానన్నారు.

## భద్రకాళి అమ్మవారికి లక్ష కరవీర గులాబీ రంగు గన్నేరు పూలతో అర్చన

**మార్చి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలలో (దివి 23032026 సోమవారం) భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జనహనామార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష కరవీర (గులాబిరంగు గన్నేరు) పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. సోమవారం కార్యక్రమాలకు ఉభయదాతలుగా కుందూరు అనిల్ రెడ్డి అనిత దంపతులు వ్యవహరించారు. దేవస్థానమును సందర్శించు భక్తుల దాహార్తి తీర్చుటకు వరంగల్ మార్వాడీ మిత్ర మండలి సభ్యులు శ్రీయుతులు అర్జున్, ఉత్తమ్, ముఖేష్, రమేష్, దినేష్, హితేష్, భరత్, వినయ్ కేతారాం, క్రైలేష్, సురేష్లు 50 కూల్ వాటర్ క్యాన్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీతకు ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరి రామేశ్వర్రావు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, శ్రీధర్రావుల సమక్షమున అందజేశారు.సోమవారం దేవాలయ హుండీ లెకింపు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ హుండీ పర్యవేక్షణ ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్ శ్రీ ఎం. వీరస్వామి ఆధ్వర్యవమున నిర్వహించబడింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, శ్రీముగా శ్రీనివాసరావు, శ్రీధర్రావు, ఎక్స్ అఫీషియో మెంబర్ శ్రీ పార్నంది నర్సింహమూర్తి మరియు లక్ష్మి ్మవెంకటేశ్వర, లక్ష్మి ్మ శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## నేడు ప్రభుత్వ కళాశాలలో జాబ్ మేళా

**పరకాల మార్చి 23 (ప్రభాతవార్త )**



పరకాల ప్రభుత్వ కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు హెటిరో ఫార్మా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, సత్యం స్కిల్ డెవలప్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ది ఎంపైర్ గ్రూప్ (ఏ డివిజన్ ఆఫ్ ఇంపల్స్), ప్రతాప్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఎక్సెరేట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, పేటీఎం కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగానికి ఎంపిక చేస్తారని తెలిపారు.ఈ జాబ్ మేళాకు ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఏదైనా ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, బి.టెక్ విద్యార్హతలు కలిగి తమ బయోడేటా, ఆధార్, , 2 పాస్ ఫోటోలు, విద్యార్హతలు గల పత్రాలతో ఈనెల 24న ఉదయం 11 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ అభ్యర్థులను కోరారు. వివరాలకు8184809687,9849767362,9948915486 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## తల్లిని కోల్పోయిన విద్యార్థులకు ఉపాధ్యాయుల పరామర్శ..

**ేపరకాల మార్చి 23 (ప్రభాతవార్త**

)తల్లిని కోల్పోయిన విద్యార్థుల కుటుంబాన్ని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేశారు. పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న యాట రాజేందర్, 7వ తరగతి చదువుతున్న రమ్యశ్రీ అనే విద్యార్థుల తల్లి యాట నాగమణి ఇటీవల అకాల మరణం చెందారు . తల్లిని కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న ఆ చిన్నారుల కుటుంబాన్ని చూసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలువేరు సురేందర్, ఉపాధ్యాయ బృందం,బోధనేతర సిబ్బంది తీవ్రంగా చలించిపోయారు.ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో పాఠశాల సిబ్బంద కలిసి మానవతా దృక్పథంతో 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను విద్యార్థుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చిలువేరు సురేందర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న విద్యార్థులకు అండగా నిలవడం తమ బాధ్యతని, భవిష్యత్తులో కూడా వారికి ఏ అవసరం వచ్చినా పాఠశాల తరపున తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ఉపాధ్యాయులను,బోధనేతర సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.శిరీలి 04

## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ాపరకాల మార్చి 23 (ప్రభాతవార్త )**

విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనిఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి ని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం 23 ఏళ్ల వయస్సులోనే భగత్ సింగ్ తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టారని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భగత్ సింగ్ ఇచ్చిన నినాదం ఇప్పటికీ వేల గొంతుల స్వరంగా మారు మోగుతోందని వారన్నారు.బ్రిటిష్ బానిస సంకెళ్లు తెంచి , భారతదేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర స్వేచ్ఛ సమానత్వం కాంక్షి ంచిన వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు.దేశ యువతకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఆలోచించాలని డిమాండ్ చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన మోదీ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల విషయాన్ని మర్చిపోయారని వి మరించారు.అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణ లక్ష్యం

### గర్భిణీ స్త్రీలకు అమ్మఒడి వరం



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మాత శిశు సంరక్షణలే ధ్యేయంగ "102 అమ్మబడి " ఉంది వాహనాలు గర్భశి స్త్రీలకి వరంగా పనిచేస్తునాయి." ములుగు జిల్లాలో మొత్తము ఙీ ఎనిమిది 102 వాహనాలు గర్భణి స్త్రీలకి విస్తృతంగా : సేవలు అరిస్తున్నాయి. ప్రతి వాహనమునకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఉప ఆరోగ్య కేంద్రాలకి (ప్రణళికా ప్రకారం గర్భం దాల్చిన దగ్గర నుండి ప్రసవించిన తర్వాత సురక్షితంగా ఇంటికి చ్చే వరకు నిరంతరాయంగావారిని తరలించడమే లక్ష్యం 3వ నెల నుండి డెక్టర్లు సూచించిన (ప్రకారం ఆయా చెకప్ కోరకు వివిధ మారుమాల గ్రామాల నుండి ప్రతిరోజు ప్రణాధక ప్రకారం ఆయా ప్రాథమిక వైద్య శాలలకి మరియు ఏరియా ఆసుపత్రి జిల్లా అసుపత్రులకి చేర్చడం జరుగుతుంది. ప్రసవించిన తర్వాత తల్లీబిడ్డ ఇద్దరీని మళ్లీ సురక్షితంగా ఇంటికి చేర వేస్తారూ. అలాగే శిశువు జన్మించిన దగ్గర నుండి ఒక సంవత్సరం నిండేవరు. వారికి టీకాలు వేయించడం కోసం కూడా 102 వాహనాన్ని ఉచితంగా వినియోగించు కోవచ్చు జిల్లాలో ఆయా నుండలాలకి సంబంధి రాచిన వివిధ ప్రాథమిక వైపు కాలలకి ఎలాంటి రవాణా సౌక్యంలేని మారుమాల గ్రామాలు, గూడెల నుండి ఎంతోమంది గర్భిణి స్త్రీలకి వరంగా 102 వాహనాలు నిరంత రాయంగా నేనలు అందింస్తున్నాయి . ఈ కార్యక్రమంలో పైలెట్ శ్యామ్, తేజ కుమార్, గోవర్ధన్, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం అందుకున్న శివవిష్ణువర్ధనశర్మకు ఘనసన్మానం

### మేళ్ళచెరువు మార్చి 23 ప్రభాతవార్త:



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణములో సోమవారం రాష్ట్ర దేవాదాయశాఖ నుంచి రాష్ట్రస్థాయి ఉత్తమ అర్చక ఉగాది పురస్కారం అందుకున్న ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమములో సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి, కార్యనిర్వహణాధికారి నాగెళ్ళ శంభిరెడ్డి, వెండ్లి లచ్చయ్య, బారెడ్డి వెంకటరెడ్డి, బుస్సా రామారావు, బేతా రవీంద్రరెడ్డి, కాకునూరు భాస్కరెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, గజ్జెల శంకరరెడ్డి, కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, ధనుంజయశర్మ, సాయిమహేశ్శర్మ, భానుకిరన్శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులుతోపాటు అనేకమంది గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ చేయూత

### నేరేడుచర్ల మార్చ్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి క్లబ్ వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో పత్తేపురం గ్రామానికి చెందిన పిల్లుట్ల ప్రభాకర్ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగ సోమవారం ఆర్థిక సహకారం అందజేశారు. సభ్యుల నుండి సేకరించిన 6500 రూపాయల ను ప్రభాకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి ప్రధాన కార్యదర్శి చెరుకు రాము, మాజీ జిల్లా ఇన్చార్జ్ లు రాచకొండ శ్రీనివాసరావు. కందిబండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్. ఉప్పల పుల్లయ్య. నీల శ్రీనివాస్ .తాళ్లూరు శ్రీనివాస్. రాచకొండరవి. పాలువాయి గోపాలకృష్ణ. వీరమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టు లను ఖండిస్తున్నాం

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మార్క సతీష్

### గోవిందరావుపేట ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం 6 గ్యారంటీల మరియు ఉప హామీలు అమలుపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు, గోవిందరావుపేట మండలం నుండి చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్నారని, సమాచారం



మేరకు ముందస్తుగా అర్ధరాత్రి మూడు గంటల ప్రాంతంలో స్థానిక పోలీసులు అరెస్టు చేయడం గోవిందరావుపేట మండల అధ్యక్షులు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సతీష్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అంటే ప్రశ్నించే వాళ్లను అరెస్టు చేయడమేనా? హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తూ పబ్బం గడుపుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునివ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా వంచనకు గురై తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిస్తున్నామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మార్క సతీష్, తక్కళ్ళపల్లి దేవెందర్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి .కొత్త సుధాకర్రెడ్డి . సత్యనారాయణ .పసుల బాబురావు .మద్దిలేని తేజ రాజు .వలపదాస్ రవిశంకర్ .బొల్లంపల్లిమురళి .తదితరులు పాల్గొన్నారు

## సామాజిక, ఆర్థిక, సర్వే ను పర్యవేక్షణ చేసిన ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్

### ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 23:



మండలంలోని శంకరాజు పల్లి గ్రామంలో సోమవారం సోషియో ఎకనామిక్ సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం ప్రకాష్ మాట్లాడుతూ సర్వే అనేది కుటుంబాల ఆదాయం, విద్య, వృత్తి, నివాస స్థితి మరియు జీవన పరిస్థితులపై సమాచారం సేకరించడానికి నిర్వహించే సర్వే అని ఇది ప్రభుత్వాలకు సంక్షేమ పథకాలు మరియు విధానాలను రూపొందించడానికి సహాయ పడుతుందన్నారు. సర్వేను అధికారులు పర్యవేక్షణ చేసి పారదర్శికంగా నిర్వహించాలని అదేశించిన్నారు. ఈ కార్యక్రమం లో భూక్య. లాల్ నాయక్, రమేష్ బాబు, గణాంక అధికారులు, లక్ష్మీనారాయణ, డి వై ఎస్ ఓ మరియు ఎంపీఎస్ఓ లు వంశీ, నాగరాజు, తిరుపతి, మరియు శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

### మల్లంపల్లి ఏఈ వెంకటేష్.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మల్లంపల్లి గ్రామంలోని మోడల్ కాలనీలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ ఆధ్వర్యంలో పరిష్క రించారు. కాలనీలో విద్యుత్ ఒత్తిడి తగ్గిపోవడంతో ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన అధికారులు, ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు అదనపు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. ఈ చర్యలతో కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపడి, నివాసితులకు ఉపశమనం లభించింది. సమస్య పరిష్కారంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామ్. రావు, ఉప సర్పంచ్ అంకం సురేష్, వార్డు సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన మల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

### మల్లంపల్లి, ప్రభాతవార్త:



ములుగు పోలీస్ స్టేషన్కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఉపేందర్ రావును మల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలేపు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాలేపు శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగు, మల్లంపల్లి ప్రాంతంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖతో ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మేర్గు సంతోష్, శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, ఎండీ గౌస్పల్లి సర్పంచ్ పసుల కార్తీక్, శ్రీనగర్ ఉపసర్పంచ్ ఈరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల దాహార్తిని తీర్చిన మంత్రి

### సొంత ఖర్చులతో బోర్ వేయించిన వైనం

### ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే మంత్రి సీతక్క లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్



**ప్రభాతవార్త ఏటూరునాగారం మార్చి 23:** మండలంలోని ఎక్కేల గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడితో గ్రామస్తులు ఎన్నో ఏండ్లుగా పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తన సొంత ఖర్చులతో సోమవారం బోర్ వేయించి ప్రజల తాగునీటి కష్టాలను తొలగించడంతో వారి ఆనందాలకు అవధులు లేవు. ఈ సందర్భంగా స్థానిక సీఐ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు . అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ తాగునీటి కష్టాన్ని గుర్తించి మంత్రి బోర్ వేయించడం చాలా సంతోషంగా ఉందని, మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు . అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే మంత్రి సీతక్క లక్ష్యం అని అన్నారు. ప్రజా సంక్షేమ మే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామప్ప హుండి ఆదాయం 7.92 లక్షలు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మండలంలోని పాలంపేట గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప ) హుండీ ఆదాయం 7.92 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ తెలిపారు. సోమవారం రోజున ఆలయ మండపంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె. వెంకటయ్య సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు 6,89,041, నాణెములు1,03, 127 మొత్తం 7,92, 168:00ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అర్చకులు కె. హరీష్ శర్మ,, ఉమశంకర్, పాలంపేట గ్రామ సర్పంచ్ చల్లగొండ రాజు, పంచాయతీ కార్యదర్శి రేవతి, ఆర్, ఐ. రమేష్, జూనియర్ అసిస్టెంట్ అవినాష్, దేవాధాయ శాఖ సిబ్బంది మార్క సంతోష్, దామోదర్, రత్న కుమారి, టూరిస్ట్ పోలీస్ లు అరుణ్, దశరథ్, టూరిజం గైడ్స్, పోలీస్ సిబ్బంది, శ్రీ వల్లి సేవ సమితి సభ్యులు, తథితరులు, పాల్గొన్నారు.

